Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 06 Issue No : 06 | ఆదివారం Sunday | ఏప్రిల్ 5, 2026 5 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది

▸ మమతా బెనర్జీ

కోల్‌కతా : ఎన్నికల సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోందని ఆరాష్ట్ర సిఎం మమతాబెనర్జీ వ్యాఖ్యానించారు. నేడు ఆమె మల్దాలోని మణిక్‌చక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిజెపి చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోవద్దని ప్రజలను కోరారు. బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది.

- మిగతా 2లో..




## తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలి

కేరళ సిఎం పినరయ్ విజయన్

తిరువనంతపురం : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఎల్‌డిఎఫ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలని, సత్యాన్ని ప్రచారం చేయాలని శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ మద్దతుదారులను కోరారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లతో మమేకమవ్వడం తనకు పరిమితులు న్నాయని విజయన్ అన్నారు. కేరళ అభివృద్ధిలో ఓ పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుందని ఆయన అన్నారు.

- మిగతా 2లో..




## ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం

▸ ఎనిమిది మంది మృతి

కాబూల్: ఆఫ్ఘనిస్తాన్‌లోని హిందూ కుష్ ప్రాంతంలో సంభవించిన భారీ భూకంపంలో ఎనిమిది మంది మరణించారు. శుక్రవారం సంభవించిన ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రతగా నమోదైంది. ఈ భూకంపం భూమికి 177 కిలోమీటర్ల లోతులో సంభవించిందని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జిఎఫ్జీ ) నివేదించింది. కాబూల్‌లో ఒక ఇల్లు కూలిపోవడంతో మరణాలు సంభవించాయని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. ఈ ప్రమాదంలో ఒక చిన్నారి గాయపడిందని తెలిపారు.

⏭ వివరాలు 2లో..



# సమాజమా సిగ్గుపడు..

(రామమోహన్ రెడ్డి)

ఆడది అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం' అన్న మహాత్మా గాంధీ మాట మహిళా భద్రతకు, స్వతంత్రతకు ప్రతీక. నేటి సమాజంలో స్త్రీలు ఏ సమయంలోనైనా భయం లేకుండా తిరగగలగడం ఆశించినప్పటికి అర్ధరాత్రి కాదు పట్టపగలు కూడా అబద్రతా భావానికి లోనైన సంఘటనలు అనేకం చోటు చేసుకోవడం నేటి సమాజంలో పరిపాటిగా మారుతున్న తీరు కనిపిస్తూనే ఉంది.

### వీరు పేరుకే ప్రజా ప్రతినిధులు..

- ప్రజా సేవంటే అర్థం పరమార్థం తెలియక పోయినా..
- పైసల కోసం..పలుకుబడి కోసం
- అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తుంటే
- పరువు పోదా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకు
- ఓ అబల అన్యాయం జరిగిందని అంటుంటే
- అనేక మార్లు అఘాయిత్యాలు చేసారని అంటున్నా..
- అనేక నెలలు గడుస్తున్నా కానీ..
- చట్టం చేతులు కట్టుకుని ఉంటోందా..
- ధర్మం దారి తప్పి పోయిందా..పోతుందా..
- న్యాయం అంగడిలో సరుకయిందా..
- హార్సవీణ కథలో అసలు నిజాలేమిటీ
- అరవ శ్రీధర్ పై అనేక ఆరోపణలు చేస్తున్నా
- అధికార పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతుందా
- అవన్నీ వాస్తవాలు అనుకోవాలా...అవాస్తవమని అనాలా
- జనసేనానికి ఇది మాయని మచ్చ కాదా
- ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కీచక పర్వానికి తెర పడేదెన్నడూ
- హార్సవీణ ఆవేదన చల్లారదే న్నడు

2 లో

"కామా తురాణం న భయం న లజ్జ"తీవ్రమైన కామంతో ఉన్నవారికి భయం మరియు సిగ్గు ఉండవనేది అర్థం.ఆశ, కోరిక, లేదా కామం కళ్ళకు కట్టినప్పుడు, మనిషి తన పరువు, ప్రతిష్ట, మరియు పరిణామాల గురించి అస్సలు ఆలోచించడన్నది దీని అర్థం పరమార్థం. ఇలాంటి వ్యక్తులు సమ సమాజ నిర్మాణానికి సంబంధించిన చట్టాల రూపకల్పనలో భాగస్వామ్యం చేయాలనుకునే పరిస్థితి తీసుక వస్తున్న నేటి రాజకీయ పార్టీల తీరు చూస్తుంటే సమాజం సిగ్గుపడలా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల క్షేమం కోసం పాటు పడాల్సిన ప్రజా ప్రతినిధులు

## ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం



ప్రజాభూమి ప్రతినిధి, ఒంటిమిట్ట :

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు.ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

- మిగతా 2లో..

## మీరు కడుతున్నది బిల్డింగ్‌లు కాదు...

### అది రాజదాని నిర్మాణం..



- లక్ష్యాల మేరకు రాజధాని పనులు పూర్తి చేయాలి
- వేగం మరింత పెరగాలి... ఐకానిక్ ముద్ర కనిపించాలి
- రాజధాని పనులకు గ్రీన్ ఛానెల్ ద్వారా ఇసుక, గ్రావెల్
- ప్రభుత్వ శాఖలు, అధికారులు సమన్వయంతో జాప్యం లేకుండా చూడాలి
- అమరావతి రాజధాని పనులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాజధానిలో అగ్నిప్రమాదాలపై సీఎం అసంతృప్తి...నిర్మాణ సంస్థలదే బాధ్యతని స్పష్టం

2 లో

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని.. ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టగా భావించవద్దని... చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టుగా భావించాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి



## ఐదు కేజీల గ్యాస్ సిలిండర్‌లకు అడ్రస్ ప్రూఫ్ అక్కర్లేదు

▸ కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా దేశంలో గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శనివారం కీలక ప్రకటన చేసింది. 5 కిలోల ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్‌ని అడ్రస్ ప్రూఫ్ అవసరం లేకుండా కేవలం ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని స్పష్టం చేసింది.

- మిగతా 2లో..

## బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలి

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


- బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలన్న ముఖ్యమంత్రి
- భవిష్యత్తు అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండాలన్న సీఎం
- ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించాలని సూచన



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ నెల 6వ తేదీన రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

2 పేజీలో..

## 28 జిల్లాలతో ఎపి కొత్త మ్యాప్..!



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28 కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఎపి విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమ రావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం.ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివఅద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివఅద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది.

⏭ వివరాలు 2లో..

## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

### మంత్రి కొల్లు రవీంద్ర హామీ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అమరావతి, వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి తీరుతామని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ నేతలు ఏం చేసినా సరే ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ మోహన్ రెడ్డి వరకూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. నాడు తీరప్రాంత భూములను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల్పులు జరిపి మరీ బలవంతంగా లాక్కుంటే.. జీవో 217తో జగన్ మత్స్యకారుల పొట్టకొట్టాడని మంత్రి కొల్లు ఆరోపించారు. తాజాగా పెట్టుబడుల్ని అడ్డుకుంటూ మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు.

2 పేజీలో..



# మీరు కడుతున్నది బిల్డింగ్‌లు కాదు...

చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలవైన పనులు ఉండగా... వాటిల్లో రూ. 50, 943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదుపాయలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు.
ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది...లక్ష్యాన్ని ఎంత మేరకు చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం చర్చించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరు పట్ల సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిర్మాణ పనులకు అవసరమైన మ్యాన్ పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కాంట్రాక్టర్లు సీఎం దృష్టికి తెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా చాలా మంది కార్మికులు వెళ్లారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. రాజధాని పనుల్లో ఎంత మెషినరీని వినియోగిస్తున్నారనే అంశం పైనా సీఎం ఆరా తీశారు. రాజధాని పనుల్లో 5,580 మెషినరీ అవసరముండగా... ప్రస్తుతం 3767 మెషనరీ ఉందని అధికారులు వివరించారు. ఇవి కాకుండా హాట్ మిక్స్ 16, వెట్ మిక్స్ మెషిన్లు 36, ఆర్ఎంసీ మిషన్లు 34 ఉన్నాయని తెలిపారు. వారం, నెల వారీగా టార్గెట్‌లు పెట్టుకుని రాజధాని పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను... నిర్దేశించుకున్న టార్గెట్లను విశ్లేషిస్తే... వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి కావాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే వర్షా కాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది కాబట్టి... ఆలోగానే చేపట్టాల్సిన పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కువ ప్రాజెక్టులను చేపడుతున్న నిర్మాణ సంస్థలు మరింతగా దృష్టిని కేంద్రీకరించి పనులు చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాజధాని



నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు... ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు. కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలి. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే.. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉంది... ప్రతీ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నిర్మాణ సామాగ్రికి రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యమెందుకు...?**

సమీక్ష సందర్భంగా ఇటీవల రాజధాని ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదాల ఘటన ప్రస్తావనకు వచ్చింది. నిర్మాణ సామాగ్రికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయన్నారు. ఘటన జరిగిన తర్వాత కాంట్రాక్టు సంస్థలు కానీ... అధికారులు కానీ తగిన రీతిలో స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ అంశాన్ని వక్రీకరించేలా కొందరు రాజకీయం చేస్తున్నారని... ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలెర్ట్ చేయాలని ఆదేశించారు. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా... ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు.. బురద జల్లేందుకు, కుట్రలు పన్నేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆయా నిర్మాణ సంస్థలు కూడా ప్రాజెక్టు మేనేజర్లుగా సమర్థులను నియమించుకోవాలని సూచించారు. సరైన వాళ్లని నియమించుకోకుంటే... ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను అనుమతించనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లకు ఆదేశాలు**

రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలో ఫారెస్ట్ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని.. జిల్లా కలెక్టర్ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నా... ఫారెస్ట్ అధికారులతోనే అసలు సమస్య వస్తోందనే విషయం సమావేశంలో సీఎం దృష్టికి వచ్చింది. దీనిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని.. ఎవరి ఒత్తిళ్లకూ గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు.
అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశు ద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది.
పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి.
ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.

## తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలి



పరిపాలనా పరిమితులు, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనకు బదులు తన మద్దతుదారులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నందుకు వారిని ఆయన ప్రశంసించారు. శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ధర్మదాం నియోజకవర్గంలోని కన్నూర్ పొదువాచేరిలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేరళ అభివృద్ధిలో పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుంది. ప్రతి రాష్ట్రం సాధారణ అభివృద్ధితోపాటు ముందుకు సాగగలగాలి. అభ్యర్థిగా నాకు కొన్ని పరిమితులు ఎదురయ్యాయి. నేను ఎక్కువమంది ఓటర్లతో సంభాషించలేకపోయాను. నేను ఇతర నియోజకవర్గాలకు కూడా వెళ్లి ఉండాల్సింది. కానీ ప్రచారంలో పాల్గొనలేకపోయాను. ఆ విషయాన్ని మీరు అర్థం చేసుకున్నారు. దానిని మీరు ఒక పరిమితిగా భావించకుండా ఆ బాధ్యతను స్వీకరించి ప్రచారం చేశారు. ఈ సమయంలో తప్పుడు ప్రచారం వ్యాప్తి చెందుతుంది. ప్రజలకు అసలు నిజాలు తెలియజేయడంపైనే దృష్టి పెట్టాలి అని విజయన్ కోరారు.

## ఐదు కేజీల గ్యాస్ సిలిండర్‌లకు అడ్రస్ ప్రూఫ్ అక్కర్లేదు

ఈ సిలిండర్ సమీపంలో ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. అలాగే దేశంలో పెట్రోల్, డీజిల్ లేదా ఎల్‌పిజికి ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. గ్యాస్ కొరత ఉందనే ఆందోళనతో ప్రజలు అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా వలస కార్మికులను దృష్టిలో లో ఉంచుకుని 5 కేజీల సిలిండర్ నిబంధనను సరళతరం చేసినట్లు అధికారులు వెల్లడించారు.
కాగా, మార్చి 23 నుంచి ఇప్పటివరకు 5.7 లక్షల సిలిండర్లను అడ్రస్ ప్రూఫ్ నిబంధన లేకుండా విక్రయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దేశీయ ఎల్పిజి ఉత్పత్తిని పెంచామని, రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని తెలిపింది. మరోవైపు అక్రమ




నిల్వలు, నల్లబజారును అరికట్టేందుకు నిఘా పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. 3,700కు పైగా దాడులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది.

## 28 జిల్లాలతో ఎపి కొత్త మ్యాప్ ..!

గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఎపి, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28 కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం చూడలేమన్నట్లు ఆ పార్టీ నేతల తీరు ఉందని మంత్రి ఆగ్రహించారు. పొరుగు రాష్ట్రాల బోట్లను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు కృషి చేస్తుంటే.. కుట్రపూరితంగా మత్స్యకారులను రెచ్చగొట్టే పనిలో ఆ పార్టీ ఉందని నిప్పులు చెరిగారు. ఏపీలోని మత్స్యకారుల కోసం ఎలాంటి సాయం చేసేందుకైనా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కొల్లు హామీ ఇచ్చారు.

## బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలి

ఈ నేపథ్యంలో, ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. అధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించేలా చూడాలని పేర్కొన్నారు. ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు.







## బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది

మాల్దాలోని మోతాబరిలో చేసినట్లుగానే ప్రజలను టార్గెట్ చేసుకోవడానికి కేంద్ర సంస్థల్ని ఉపయోగిస్తోంది అని మమతా అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఇవిఎంలు, వీవీప్యాట్ యంత్రాలను కాపాడుకోవాలని ఆమె మహిళలను కోరారు. ఇక మాల్దా ఘెరావ్ ఘనటపైనా ఆమె మాట్లాడారు. 'రెండు మతతత్వ పార్టీలు న్యాయమూర్తులను ఘెరావ్ చేసి పారిపోయాయి. ఇప్పుడు ఎన్ఐఎ స్థానిక యువతను వేధిస్తోంది' అని మమతా అన్నారు. ఈ సందర్భంగా మాల్దాలో సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన ప్రజలతో మాట్లాడాలని అమిత్‌షాకు ఆమె సవాల్ విసిరారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం

### ఎనిమిది మంది మృతి



ప్రకంపనలు పలు దేశాలలో సంభవించినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌తో పాటు, పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్ మరియు భారతదేశంలోని న్యూఢిల్లీలో కూడా ప్రకంపనలు సంభవించాయి. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దాని భౌగోళిక లక్షణాల కారణంగా ఇది ప్రకృతి వైపరీత్యాలకు ఎక్కువగా గురయ్యే ప్రాంతం. గణాంకాల ప్రకారం, ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రతి సంవత్సరం భూకంపాల వల్ల సగటున 560 మంది మరణిస్తున్నారు.

# సమాజమా సిగ్గుపడు...

మొదటి పేజీ తరువాయి

వారి కామం కోసం పువ్వుల సేవ, పవళింలు సేవలో మునిగి తేలుతూ ఉంటున్న ఉదంతాలు బైటికి రావడమే కాకుండా అది పురాణ కథ లాగా తయారవుతున్న తరుణంలో ఇక వీరు ప్రజా సేవకు ఎలాంటి అర్హత కలిగి ఉన్నారో ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ పై విశ్వసనీయత ఉన్న పెద్దలే పునరాలోచించాలి మరి.
ఎన్నో నెలలు గడుస్తున్నా కూటమి లో కీలక భాగస్వామ్య పక్షమైన జనసేన రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీదర్ అతని అనేక రకాల ఆరోపణలు గుప్పిస్తూ అటు ప్రధాన మీడియా తో పాటు సామాజిక మద్యమాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న బాధిత మహిళ హార్సవీణ ఉదంతం యావత్ ప్రజానీకానికి అచ్చర్యం కలిగుంచే విధంగా తయారు అయ్యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక స్త్రీ అనేక రకాల వీడియోలు, ఆడియోలు అంతకు మించిన వారివురి మధ్య జరిగిన అనేక రకాల ఆంతరంగిక విషయాలు వెల్లడి చేస్తుందంటే నిజంగా అందులో యాదార్థం లేక పోతే ఇంత బహిరంగంగా ఓ మహిళ బజారుకెక్కుతుందా అన్న విషయాలూ కూడా చర్చకు దారీ తీస్తున్నాయి. మరి ఇలాంటి పరిస్థితుల్లో చట్టం, ధర్మం, న్యాయం అన్నవి కేవలం చెప్పుకోవాడానికి,చదువుకోవడానికే పరిమితము అయ్యాయా అన్నది కూడా ఇక్కడ ప్రదానంగా వినిపిస్తోంది.
నిన్న మొన్నరైల్వే కోడూరులో పోలీసులు సాక్షిగా జరిగిన సంఘటన చూస్తుంటే పోలీసు వ్యవస్థ ఎంత నిస్సహాయత, అచేతనంగా ఉండి పోయిందో అట్లే అర్థం చేసుకోవచ్చు. నడి రోడ్డుపై మహిళ పై దాడి చేసిన తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉన్నా అధికార పార్టీ నేత ముందు చట్టం,ధర్మం, న్యాయం మోకారిల్లాయా అన్న అనుమానాలు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరి ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు జీవించి రావడం అనేది అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించాల్సి వస్తోంది.ఒక సామాన్యుడు చిన్న తప్పు చేస్తే విరుచుకు పడుతున్న ఖాకీలు కళ్ళ ముందు జరుగుతున్న అరాచకాన్ని ఎందుకు నియంత్రించ లేక పోయారన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇదేనా మన పోలీసు వ్యవస్థ అన్న ఆరోపణలు ఉన్నాయి.
ఇక్కడ ముఖ్యంగా ఆలోచన చేయాల్సి వస్తున్న విషయం ఏమిటంటే మహిళా సాధికారత కోసం పెద్ద పీట వేసి జనసేన వీర మహిళలు గా ఈ సమాజంలో ముందు వరుసలో ఉంచిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘ పోరాటం తరవాత నవ్యాంధ్రప్రదేశ్ లో కూటమి ప్రబుత్వం ఏర్పాటుకు కీలక భాగస్వామ్యం వహించిన నేపథ్యంలో ఆయన పేరుతో జనంలో ఏనాడూ పెద్దగా కనిపించని వారిని చట్ట సభల్లో కి తీసుకుని వస్తుంటే వీరు సందు గొందుల్లో తిరుగుతూ శాసన సభ్యులు అన్న పదానికే చెండాలం తగిలించే పనులు చేస్తున్న ఈ దౌర్భాగ్యపు వ్యక్తుల పేర్లు ఎన్నటికీ వినపడని విదంగా కట్టడి చేయలేని స్థితిలో నేటి సమాజం ఉండటం ఈ ప్రజానీకం చేసుకున్న దౌర్భాగ్యమా అన్న భావన కలుగుతుంది.
మహిళా సంక్షేమం కోసమే అనేక రకాల భద్రతా పరమైనా చర్యలు తీసుకుంటున్నామని పదే పదే నొక్కి ఒక్కాణిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ మహిళ చేస్తున్న ఆరోపణలలో నిజా నిజాలు నిగ్గు తేల్చే విధంగా ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారో అర్థం కావడం లేదు. ఆ ఆరోపణలలో నిజా నిజాలు నిగ్గు తేల్చి దోషులేంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోక పోతే కూటమి ప్రభుత్వం చెడ్డ పేరు మూట గట్టుకోక తప్పదన్న అపవాదు తలెత్తుతున్నాయి. మరి ఇప్పటికయిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్,హార్సవీణ ఎపిసోడ్ కు ఒక ముగింపు పలుకుతారో లేదో వేచి చూడాలి.

# విద్యాభివృద్ధికి 'కామినేని' చేయూత.. రూ. 2 కోట్లతో హైస్కూల్ ఆధునీకరణ





**శంకుస్థాపన చేసిన కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**

పమిడిముక్కల, (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో): విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని, కపిలేశ్వరపురం జెడ్పీ ఉన్నతపాఠ శాల అభివృద్ధికి కామినేని హాస్పిటల్స్ అందిస్తున్న రూ. 2 కోట్ల ఆర్థిక సాయం ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. శనివారం పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురంలో పలు అభి వృద్ధి పనులకు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

వార్డులోని ముఖ్యాంశాలు:అభివృద్ధి పనులు: రూ. 2 కోట్ల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం, నూతన భవనం, ఆట స్థలం మెరక పనులు ప్రారంభం. ఆక్రమణల తొలగింపు: పాఠశాల ఆట స్థలంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి, విద్యార్థులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పి-4 విధానం: ప్రజల భాగస్వామ్యంతో (P-4) ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని, నిధులు సద్వినియోగం కావడంలో 'మాతృభూమి శ్రేయోభి సంఘం' కృషి గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు.100% ఫలితాలే లక్ష్యం: పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, పరీక్షల్లో విజయం సాధించేందుకు మెలకువలు నేర్పాలని సూచించారు.కలెక్టర్ ఒక ఋషిలా పనిచేస్తున్నారు: ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తోందన్నారు. జిల్లా కలెక్టర్ గారు ఒక ఋషిలా కష్టపడుతూ కృష్ణా జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని కొనియాడారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను మాతృభూమి శ్రేయోభి సంఘం దత్తత తీసుకుని తీర్చిదిద్దాలని ఆయన కోరారు. పాల్గొన్న ప్రతినిధులు:ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ ప్రతినిధి గొంది శివరామ కృష్ణ ప్రసాద్, మాతృభూమి శ్రేయోభి సంఘం అధ్యక్షుడు తాతినేని శేషగిరిరావు, గ్రామ పెద్ద తాతినేని రమేష్, డిప్యూటీ పద్మారాణి, ఎంఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ నవీన్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెడనలో హనుమాన్ జయంతి వేడుకలు

**భక్తులతో పోటెత్తిన అన్నసంతర్పణ!**

**పాల్గొన్న ఏపీ రాష్ట్ర బీసీ కాంగ్రెస్ చైర్మన్ శౌరి నాగరాజు**

**గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.. భక్తులకు స్వయంగా ప్రసాద వితరణ**



పెడన ( ప్రజాభూమి ప్రతినిధి ): హిందువుల ఆరాధ్య దేవుడు శ్రీ ఆంజనేయస్వామి జయంతి వేడుక లు పెడన పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంద ర్భంగా పెడన బస్టాండ్ ఎదురుగా ఉన్న పురాతన ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో సేవలో పాల్గొన్న శౌరి నాగరాజుఈ పుణ్య కార్యక్రమంలో పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కాంగ్రెస్ చైర్మన్ శౌరి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ, వారితో కాసేపు ముచ్చటించారు. రాజకీయాలకు అతీతంగా సామాన్యులతో కలిసి ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.సేవాభావమే భారతీయ సంస్కృతి నాగరాజుఈ సందర్భంగా శౌరి నాగరాజు మాట్లాడుతూ.. "హనుమాన్ జయంతి వంటి పవిత్ర పర్వదినాల్లో తోటి వారికి సేవ చేయడం మన సంస్కృతిలో ఒక భాగం. ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. సమా జ హితం కోసే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.విజయవంతమైన కార్యక్రమంగౌడ్ సంఘం అధ్య క్షులు మరియు రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి రాజేమేకల సతీష్, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు పడమట సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు సమన్వ యంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశా రు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరిం చారు. భక్తి గీతాల ఆలాప నలు, జై హనుమాన్ నినాదాలతో పెడన బస్టాండ్ పరిసర ప్రాంతాలు ఆధ్యా త్మిక శోభను సంతరించుకున్నాయి.

# అక్రమ కట్టడాల తొలగింపు కోర్టు ఆదేశాల మేరకే

**మంత్రి కొల్లు రవీంద్ర**

**పేర్ని నాని ఒక 'బాఫూన్'.. అధికారులపై దుర్భాషలాడటం సిగ్గుచేటు**

**కూటమిలో సమన్వయ లోపం లేదు.. మా సమస్యలు మేమే సర్దుబాటు చేసుకుంటాం**



మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో): మచిలీపట్నం కొబ్బరి తోటలో జరిగిన అక్రమ కట్టడాల కూల్చివేత పూర్తిగా చట్టబద్ధంగా, గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకే జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు కిట్టు ప్రవర్తనను యావత్ ప్రజానీకం అసహ్యించుకుంటోందని మండిపడ్డారు.అధికారులపై దౌర్జన్యం సబబేనా?"కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్న మున్సిపల్ అధికారులు, పోలీసులను ఇష్టానుసారంగా దూషించడం పేర్ని నానికి అలవాటుగా మారింది. ఆయన ఒక 'బాఫూన్'లా వ్యవహరిస్తున్నారు. గతంలో చిలకలపూడి వద్ద ఎటువంటి అవసరం లేకపోయినా 130 అడుగుల రోడ్డు పేరుతో పేదల ఇళ్లను కూల్చివేసింది నాని కాదా?" అని మంత్రి నిలదీశారు.మీడియా సమావేశంలో మంత్రి ప్రస్తావించిన ముఖ్య అంశాలుమాట తప్పిన అక్రమార్కులు అక్రమ కట్టడాలకు సంబంధించిన వారు గతంలో తనను కలిసి, ఆ ప్రదేశంలో ఎటువంటి నిర్మాణాలు చేయబోమని ప్రమాణం చేశారని, కానీ దొంగ సర్వే నంబర్లతో ప్లాట్లు వేసి ప్రజలను మోసం చేశారని మంత్రి వెల్లడించారు.

అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు వైసీపీ హయాంలో ఒక్క G+3 ఇల్లు కూడా ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది కాలంలోనే 2006 ఇళ్లను లబ్ధిదారులకు అందించామని గుర్తు చేశారు. "ఆర్డీవోపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న నానికి సిగ్గుండాలి. కాపుల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. నాడు వంగవీటి రంగ హత్యకు కారకులైన వారితో అంటకాగిన వ్యక్తివి నువ్వు" అని ధ్వజమెత్తారు.నాని డ్రామాలను ప్రజలు నమ్మరు బండి రామకృష్ణఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ పేర్ని నాని తీరుపై నిప్పులు చెరిగారు. బందరు అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు పని చేస్తున్నారని విమర్శించారు.వరం మాల్ అడ్డుకున్నది మీరు కాదా?: స్వార్థ రాజకీయాల కోసం వరం మాల్‌ను ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. కూటమి ఐక్యత కూటమి నాయకుల మధ్య ఎటువంటి విభేదాలు లేవని, అత్యంత సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు. "మా కుటుంబ సమస్యలను మేమే సమీక్షించుకుని సర్దుబాటు చేసుకుంటాం.. మధ్యలో పేర్ని నాని పెత్తనం ఏంటి?" అని రామకృష్ణ ఎద్దేవా చేశారు. బందరు ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మాయమాటలకు కాలం చెల్లిందని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని, బందరు రూరల్ నాయకులు కాగితే వెంకటేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి బాలాజీ, జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజుతో పాటు ఇతర టీడీపీ, జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అత్యంత నాణ్యంగా మధ్యాహ్న భోజనం

**- ప్రతి విద్యార్థికి సరైన పోషకాహారం అందించేలా ఏర్పాట్లు**

**- సన్నబియ్యం, ఆకుకూరలతో ప్రత్యేక భోజనం**

**- 155 కేంద్రాల్లో సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా నాణ్యమైన ఆహారం**



**- పెనమలూరు జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి: ప్రభుత్వ స్కూళ్లలో చదివే ప్రతి పిల్లవానికి నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు పెనమలూరు నియోజకవర్గం పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తో కలిసి మంత్రి పరిశీలించారు. స్కూల్ స్టోర్ రూం పరిశీలించి సరుకుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతను దగ్గరుండి పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్కూల్లో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను పరిశీలించారు.



గత ఐదేళ్లు మధ్యాహ్న భోజనం అంటేనే విద్యార్థులు భయపడే పరిస్థితి దాపురించింది. రేషన్ బియ్యంతో అన్నం వండడంతో ముద్దలుగా మారి తినడానికి ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్నబియ్యంతో కూడిన ప్రత్యేక మెనూ ప్రకటించాం. ప్రతి విద్యార్థికి అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. 155 కేంద్రాల్లో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి ప్రతి స్కూల్కు ఆహారం పంపిస్తున్నాం. ఇందుకోసం ప్రతి ఏటా రూ.2161 కోట్ల బడ్జెట్ కేటాయించడం హర్షణీయం. ప్రైవేటు స్కూళ్లతో సమానంగా ప్రభుత్వ స్కూళ్లలో సదుపాయాలు కల్పిస్తున్నాం. తాగునీటి కాలుష్యానికి చోటు లేకుండా ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం. కాలం చెల్లిన గుడ్లు అందే అవకావం లేకుండా ఒక్కో వారం ఒక్కో రంగుతో గుడ్లు అందిస్తున్నాం.రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. అధికారంలోకి రాగానే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. చాగంటి కోటేశ్వర రావు గారిని ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకు విలువలు నేర్పిస్తున్నాం. 16 సంవత్సరాల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపైనా ప్రత్యేక చర్యలు తీసుకునేలా చొరవ చూపిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

**క్యాంప్ బెల్ పేట పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కృష్ణా జిల్లా డిఇఓ ఉద్బోధించారు. శనివారం క్యాంపు బెల్ పేట గ్రామంలో పదవ తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థుల ఇళ్లకు డిఇఓ సుబ్బారావు వెళ్లి తల్లిదండ్రులకు వారి విద్య పై సలహాలు సూచనలు అందించారు. పదవ తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థుల శ్రవణ, పఠన ,లేఖన, భాషణ, నైపుణ్యాలను పరిశీలించారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్యాంపు బెల్ పేట ను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. అంతేకాక జిల్లా విద్యాశాఖాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల పరిధిలో 9వ తరగతి నుండి పదవ తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఆయా విద్యార్థుల విద్యపై తల్లిదండ్రులతో ముచ్చటించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పదవ తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థుల విద్య పట్ల ఈ సంవత్సరం ప్రారంభం నుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం వి ఎస్ డి ప్రసాద్ , వైఎస్ఆర్ కే గురుప్రసాద్ ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఇంటింటి సందర్శనకు వెళ్లారు.ఈ సందర్భంగా విద్యార్థుల చదువుపై ఆసక్తి, అభ్యసన స్థాయి, 10 వ తరగతి పాఠ్యాంశాలపై అవగాహన వంటి అంశాలపై చర్చిస్తూ, వారికి ప్రోత్సాహాన్ని అందించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ వేసవి సెలవులలో "బ్రిడ్జ్ కోర్స్" అమలు విధానాన్ని సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులు సమగ్రంగా నేర్చుకోవాలని సూచించారు. నేర్చుకునే విషయంలో లోటుపాట్లను పూరించేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు.అలాగే పాఠశాలలో అమలవుతున్న జి ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామ్ పై సంబంధిత వాలంటీర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి, కార్యక్రమం అమలు తీరు, విద్యార్థుల పురోగతి, బోధన పద్ధతులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు మరింత పెంపొందించేందుకు ఆధునిక బోధన విధానాలు అవలంబించాలని ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలని సూచించారు.

# పలు వేడుకలలో పాల్గొన్న సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శనివారం పలు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. జనసేన సీనియర్ నేత మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్ర హ్మం జన్మదిన సందర్భంగా సామినేని ఉదయ భాను వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు జి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో సముద్రాల వెంకటరావు కుమారుని వివాహం సందర్భంగా నూతన వధూవరులను సామినేని ఉదయభాను ఆశీర్వదించారు. అలానే పెనుగంచిప్రోలు వసంత విహార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో వత్సవాయి గ్రామానికి చెందిన చిరుమామిళ్ల ప్రభాకర్ రావు కుమారుని వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమాలలో పాల్గొన్న సామినేని ఉదయభాను నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీసీ సంఘం నేత చేపల వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వెంకటే శ్వర్లు చేత కేకును కట్ చేయించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు రు ప్రముఖులు నేతలు పాల్గొన్నారు. పట్టణం లోని జనసేన పార్టీ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ అంబారుపేట కు చెందిన జనసేన నేత ఎర్రబడి సురేష్ జన్మదిన సందర్భంగా సామినేని ఉదయభాను సురేష్ చేత కేకు ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# గ్రామాల్లో అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**తహసీల్దార్ బి.విజయ ప్రసాద్**

అవనిగడ్డ / ఘంటసాల ప్రజాభూమి ప్రతినిధి

గ్రామాల్లో అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఘంటసాల మండల తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ అన్నారు. ఘంటసాల మండలం చిలకలపూడి గ్రామంలో అనుమ తుల్లేకుండా ఓ రైతు పొలంలో నుంచి మెరక తరలిస్తున్న ట్రాక్టర్ను రెవెన్యూ అధికారులు గురు వారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ ప్రసాద్ మా ట్లాడుతూ ఘంట సాల మండలంలో మట్టి తరలించేందుకు ఎవరికి అనుమతుల్లేవన్నారు. రైతులు తమ పొలా ల్లో మెరక తీసుకోవడానికి, ఇతర ప్రాంతాల్లో మట్టిని తరలించడానికి ఎవరికి అనుమతుల్లేవన్నారు. చిలకలపూడికి చెందిన రైతు కె.వెంకటేశ్వరరావు అనుమతుల్లేకుండా పొలంలో మెరక తొలగించి ట్రాక్టర్తో తరలిస్తుండగా వీఆర్వో గిరి అదుపులోకి తీసుకుని తహసీల్దార్ కార్యాలయంకు తరలిం చారు. ట్రాక్టర్కు రూ.4వేలు జరిమాన విధించి, అనుమతుల్లేకుండా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ విజయ ప్రసాద్ హెచ్చరించారు. ఈ విషయంలో రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర కె.శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ పదవికి బిఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**





## వెంకటేశ్వర స్వామి ఆలయంలో తన్నీరు నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

టీటీడీ చైర్మన్ పదవికి బి ఆర్ నాయుడు తక్షణం రాజీనామా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నేతలు కార్యకర్తలతో కలిసి తన్నీరు నాగేశ్వరరావు ప్రత్యేక పూ జల ను నిర్వహించారు. ఈ సంద ర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూతిరుమల పవిత్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ద్రోహం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి పవిత్రమైన క్షేత్రం పాలక మండలి చైర్మన్ గా ఉండి పరాయి మహిళతో అసభ్యంగా




ప్రవర్తించిన బీఆర్ నాయుడును చంద్రబాబు కాపాడటం హేయం అన్నారు.ఎన్ని విమర్శలు వచ్చినా, ఆరోపణలు వచ్చినా కళంకితుడైన బీఆర్ నాయుడును చంద్ర బాబు వెనకేసుకురావడం అంత్యంత దారుణం మైన విషయమని తన్నీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల జోలికొస్తే అదే చివరి రోజు అంటూ ప్రగల్భాలు పలికే చంద్రబాబుకు బీఆర్ నాయుడు వేరే మహిళతో తప్పుగా వ్యవహరిస్తూ దొరికిన వీడియోలు కనపడలేదా? అని ప్రశ్నిం చారు. బీఆర్ నాయుడు వీడియోలు వైరల్ అయినా, ఇన్ని రోజులు గడిచినా ఆయనపై చర్య తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. పైగా తిరుమలలో యథేచ్ఛగా దైవిక కార్యక్రమాల్లో పాల్గొం టూ అపచారాలకు పాల్పడుతున్నారు అన్నారు.అనైతిక కార్యకలాపాలకు పాల్గొన్న బిఆర్ నాయు డు ను వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుంచి రాజీనామా చేయాలని వైఎస్ఆర్సిపి తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవికుమార్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజారు సాయి, జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి శీలం మంగా రావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి బుల్లయ్య, నియోజకవర్గ, మండల, గ్రామ, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం వై జె ఆర్ డి ఎం ఎస్ కళాశాలలో అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్నా భారత్ క్లీన్ వ్యవస్థాపకులు డాక్టర్ గర్నెపూడి రాజేంద్ర**

మచిలీపట్నం, (ప్రజాభూమి రూరల్)

స్థానిక YJR DMS ఇంజినీరింగ్ కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్య నివారణే ధ్యేయంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. "ప్లాస్టిక్ కాలుష్య సమస్య - నియంత్రణ" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో అప్నా భారత్ క్లీన్ వ్యవస్థాపకులు డాక్టర్ గర్నెపూడి రాజేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.పర్యావరణానికి పొంచి ఉన్నఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ఆయన ఈ క్రింది విధంగా వివరించారు:జీవ వైవిధ్యం ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మూగ జీవాలు, జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి.మానవ ఆరోగ్యం ప్లాస్టిక్ కణాలు ఆహార గొలుసులోకి ప్రవేశించి మానవ ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతు న్నాయి.ప్రత్యామ్నాయాలు ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత వస్తువులను వాడాలని, ప్లాస్టిక్ నియంత్రణ చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.క్యాంపస్ శుభ్రత - ప్రతిజ్ఞసదస్సు అనం తరం విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి కళాశాల ప్రాంగణంలో 'క్యాంపస్ శుభ్రీకరణ' కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రాంగణాన్ని ప్లాస్టిక్ రహిత ప్రదేశంగా మార్చడంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.



## ఏలూరులో గుడ్ ఫ్రైడే సందర్భంగా
# ఘనంగా "రన్ ఫర్ జీసెస్" నిర్వహణ




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరులో "రన్ ఫర్ జీసెస్" కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. క్రీస్తు ప్రభువు త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ సంఘాలు, దైవ సేవకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీని ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు, ఎమ్మెల్యే బడేటి చంటి, బిషప్ డా. జాన్ ఎస్.డి. రాజు, బిషప్ డా. ఎం ఏలీషా రాజు, ఆర్టీసీ విజయవాడ జోన్–2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కలిసి ప్రారంభించారు. ర్యాలీ ఇండోర్ స్టేడియం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా బిషప్ జయరావు మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు తన ప్రాణత్యాగం ద్వారా మానవాళికి సేవా మార్గాన్ని చూపారని తెలిపారు. ప్రేమ, త్యాగం, క్షమ గుణాలు మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సమాజంలో ఈర్ష్య, ద్వేషం వంటి దుర్గుణాలను తొలగించి ప్రేమ, కరుణతో జీవించాలనే సందేశాన్ని క్రీస్తు అందించారని చెప్పారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు.రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ యేసుక్రీస్తు చివరి క్షణాల్లో కూడా క్షమాభావాన్ని ప్రదర్శించారని, ఆయన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బురదగుంట క్రాంతి రవికిరణ్‌తో పాటు పలు సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు,ఫాదర్లు,విశ్వాసులు పాల్గొన్నారు.

## బి ఆర్ నాయుడు ని వెంటనే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

స్థానిక పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బి ఆర్ నాయుడు ని వెంటనే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ యడ్ల తాతాజీ , మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు , ఎస్సీ కమిషన్ నెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్ , జడ్పీటీసీ నడపన గోవింద రాజు , యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్, కర్ర జయ సరిత , మద్దచంద్రకళ , జోగడ ఉమామహేశ్వర రావు , బండి రమేష్ , జోగి వెంకటేశ్వరరావు , మామిడిశెట్టి చిట్టిబాబు, విన్సన్ బాబు ,మోర్త గిరీష్ , గవర బుజ్జి , పిచ్చేటి కోటేశ్వరరావు , లోపింటి చిరంజీవి, మామిడి బాబు గల నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ రాజీనామా కోరుతూ
# ఏలూరులో వైఎస్సార్‌సీపీ శాంతియుత నిరసన





ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై .ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు తక్షణ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు శాంతియుత నిరసన చేపట్టారు.టీటీడీ చైర్మన్ అనైతిక కార్యకలాపాల వల్ల తిరుమల క్షేత్రానికి అపకీర్తి కలుగుతోందని ఆరోపిస్తూ, వెంటనే ఆయనను పదవి నుండి తప్పించాలని లేదా ప్రభుత్వం తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఆర్. ఆర్ .పేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఏలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ (జేపీ) నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఎలాంటి చర్యలు జరగకూడదన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,స్థానిక నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

## సమనస గ్రామ ప్రత్యేక అధికారిగా శాస్త్రి నియామకం

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



అమలాపురం మండలం సమనస గ్రామ ప్రత్యేక అధికారిగా అమలాపురం మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో టి.డి.ఎ.శాస్త్రి శనివారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ప్రత్యేక అధికారి శాస్త్రి కి పంచాయతీ కార్యదర్శి మణికంఠ, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సర్పంచ్ గదిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.అనంతరం మాజీ ఎంపీపీ యెరుబండి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నడింపల్లి ఉదయబాబు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు భూపతిరాజు లవవర్మ, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కరెళ్ల సూర్య భాస్కరరావు, మాజీ వార్డు సభ్యుడు చంటిరాజు గ్రామ ప్రత్యేక అధికారి శాస్త్రిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

# ఉన్నత విద్య ప్రక్షాళన పేరుతో పారదర్శకతకు తూట్లు పొడిస్తే సహించం

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రెడ్డి సుబ్రమణ్యం నివేదికను బహిర్గతం చేయాలి
- ఏఐఎస్ఎఫ్, నాయకులు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఉన్నత విద్య ప్రక్షాళన పేరుతో పారదర్శకతకు తూట్లు పొడిస్తే సహించబోమని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ హెచ్చరించారు. శనివారం నాడు ఏలూరు ఆర్ ఆర్ పేట లో ఉన్న స్ఫూర్తి భవన్ " సిపిఐ " కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య – ఏఐఎస్ఎఫ్ ,ఆధ్వర్యంలో ఏలూరు టౌన్ ముఖ్య నాయకుల సమావేశంలో , ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ పాల్గొనీ మాట్లాడుతూ, ఉన్నత విద్యా మండలి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఎలాంటి చర్చలు లేకుండా, విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోకుండా చీకటి జీవోల ద్వారా ఉన్నత విద్య వ్యవస్థలో మార్పులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దాదాపు 40 సంవత్సరాలుగా పారదర్శకంగా కొనసాగుతున్న వ్యవస్థను అకస్మాత్తుగా నిర్వీర్యం చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తీసుకొచ్చిన తాజా జీవో ద్వారా ఉన్నత విద్యా కమిషనర్‌కు అన్ని అధికారాలు కేంద్రీకరించడం వల్ల పారదర్శకత కోల్పోతుందని శివ కుమార్ పేర్కొన్నారు.




ప్రైవేట్ కాలేజీల అనుమతులు, కోర్సుల ప్రారంభం, అడ్మిషన్ కౌన్సెలింగ్, ఫీజుల నిర్వహణ వంటి కీలక అంశాలను ఒకే అధికారికి అప్పగించడం వల్ల విద్యావేత్తల పాత్ర తగ్గిపోతుందని, విద్యారంగం వ్యాపారంగా మారే ప్రమాదం ఉందన్నారు. పరీక్షలు మరియు ప్రవేశాల ప్రక్రియలను వేరు చేయడం చట్టవిరుద్ధమని, విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.ఉన్నత విద్యారంగం ప్రక్షాళన అంశంపై రిటైర్డ్ అధికారి రెడ్డి సుబ్రహ్మణ్యం తదితర ఏడుగురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికను వెంటనే బహిర్గతం చేసి, మంత్రివర్గంలో సమగ్రంగా చర్చించాలని శివ కుమార్ డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఏఐఎస్ఎఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిద్ధు,ఏలూరు టౌన్ నాయకులు హార్దిక్, మణికంఠ,కొయ్యలగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులు దుర్గ రావు,వెంకటరమణ పాల్గొన్నారు.

# నాడు నరకప్రాయం - నేడు సుఖవంతమైన ప్రయాణం

- కూటమి ప్రభుత్వంలో రోడ్ల విప్లవం తెచ్చామన్న మంత్రి కందుల దుర్గేష్
- ఉండ్రాజవరంలో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్లకు పునర్వైభవం తెచ్చామని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలంలో పర్యటించారు. ఉండ్రాజవరం గ్రామంలో రూ. 4 కోట్ల ఆర్ అండ్ బి నిధులతో నూతనంగా నిర్మించిన 1.2 కిలోమీటర్ల ప్రధాన సీసీ రహదారిని ఆయన స్వయంగా పరిశీలించారు. రోడ్డు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన అనంతరం మంత్రి దుర్గేష్ స్వయంగా ఆ రోడ్డుపై నడుస్తూ గ్రామస్థులతో



ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ నుండి స్థానికంగా కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వరకు బైక్‌పై ప్రయాణించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రజల ఆశీస్సులతో మంత్రిని అయ్యాయని, వారి సహకారంతో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణా



నికి, విస్తరణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల (2019–24) పాలనలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉండేదని, కనీసం గుంతలు పూడ్చే నాధుడు లేక ప్రయాణికులు నరకం చూశారని ఫైర్ అయ్యారు... కానీ నేడు నిడదవోలు నియోజకవర్గంలో అద్భుతమైన రోడ్ల నిర్మాణం జరుగుతోందని ప్రజలే సాక్ష్యం చెబుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పదే పదే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, సీఎం, డిప్యూటీ సీఎంల ప్రత్యేక చొరవతో నిధులు రాబట్టి నిడదవోలును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఉండ్రాజవరం నుండి కొండాలమ్మ దేవాలయం వరకు నిర్మించిన ఈ 1200 మీటర్ల సీసీ రోడ్డు వల్ల స్థానిక వ్యాపారులకు, ప్రజలకు ప్రయాణ కష్టాలు తొలిగాయన్నారు.

**అమరావతికి చట్టబద్ధత – కేక్ కట్ చేసి సంబరాలు**

ఇదే సందర్భంలో, పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఉండ్రాజవరంలో కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. "జై అమరావతి.. జై మోదీ.. జై చంద్రబాబు.. జై పవన్ కళ్యాణ్" అంటూ నినాదాలు చేశారు. అనంతరం మంత్రి దుర్గేష్ స్వయంగా బైక్ పై ప్రయాణించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సింహాద్రి సత్యనారాయణ, తహసిల్దార్ ప్రసాద్, అధికారులు మరియు భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు

## టీటీడీ చైర్మన్ తీరుపై కొట్టాంలో వైయస్సార్‌సీపీ ధ్వజం...

ప్రజా భూమి ప్రతినిధి–తుని

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ప్రతిష్టను మసకబారుస్తూ, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న టీటీడీ బోర్డు ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తీరును నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి మరియు కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా సూచనలతో తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కొట్టాం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, పవిత్రమైన తిరుమల క్షేత్రంపై అశ్లీల ఆరోపణలు చేస్తూ భక్తుల నమ్మకాలతో ఆడుకోవడం తగదని హెచ్చరించారు. బి.ఆర్. నాయుడు తక్షణమే తన వైఖరిని



మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు జగన్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

మండలంలోని జీలకర్రగూడెం గ్రామంలో శనివారం కనకదుర్గమ్మ ఆలయం వద్ద సొసైటీ మాజీ అధ్యక్షులు ఎస్ఆర్ఆర్ రామకృష్ణంరాజు (చినబాబు) ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుట కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా శని, ఆదివారం సమయంలో ద్వారకాతిరుమల పాదయాత్ర చేస్తున్న భక్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చుకోవాలన్నారు.

# జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సమగ్రంగా ప్రస్తావించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఆయన, ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి




లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలవరం నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరం తరం కృషి చేస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఏపీ ఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తడికలపూడి ఎస్సైగా వల్లి పద్మ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

తడికలపూడి ఎస్సైగా వల్లి పద్మ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఆమె ఏలూరు సైబర్ సెల్ విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆమె తడికలపూడి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

# కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి

- ఓటు అభివృద్ధి వైపు ఉండాలే గాని విధ్వంసం వైపు కాదు– మంత్రి నిమ్మల
- 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 264 ఉచిత సైకిళ్లు అందజేత.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరుగులు పెడుతున్నాయని, ఇటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లో బి ఆర్ ఎం వి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సాయంత్రం మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో సీసీఎల్ ప్రొడక్ట్స్ ( ఇండియా) లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధులతో పట్టణంలో బి ఆర్ ఎం వి , సుభాష్ చంద్రబోస్, ఎస్ కే పి టి వి ఆర్, ఏవీఎస్, హెబ్రోన్, పి ఎల్ కే ఉన్నత పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు 264 సైకిళ్ల ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీసీఎల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఆయనకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులతో మంత్రి నిమ్మల మమేకమవుతూ సరదాగా గడిపారు. స్వయంగా సైకిల్ తొక్కి అందర్నీ ఉత్సాహపరిచారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఆపదలో, కష్టాల్లో, ఇబ్బందుల్లో, సమస్యల్లో ఉన్న ప్రజలకు మేలు జరిగేలా సాయం అందించడంలోనే నిజమైన సంతృప్తి కలుగుతుంది. ధర్మారావు ఫౌండేషన్ తో పాటు మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు మేలు జరిగే పనులకే అధిక ప్రాధాన్యతనిస్తూ పని చేస్తున్నానని, నా వ్యక్తిగత లబ్ధి కోసం ఏనాడు పనిచేయలేదన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంతోపాటు మంత్రిగా అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా రోజుకు 18 గంటల పాటు శ్రమిస్తున్నానని, అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాలు చేసాడన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో ముఖ్యమైన పనులతో పాటు ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలకు వివిధ కంపెనీలు, ఏజెన్సీలు ద్వారా సి ఎస్ ఆర్ నిధులను తీసుకువచ్చేలా కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే సీసీఎల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా 526 సైకిళ్లకు సిఎస్ఆర్




నిధులు 25 లక్షలను సేవ భావం కలిగిన చల్లా రాజేంద్రప్రసాద్ మానవత్వంతో స్పందించి ఇచ్చారన్నారు. విద్యావంతుల కుటుంబానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికారు. పరిపాలన దక్షత గల చంద్రబాబు, ఆయనకు తోడు పవన్ కళ్యాణ్, వీరికి అండగా మోడీల కలయికతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలన రాక్షసతత్వంగా, వేధింపులు కక్షలు, అత్యాచారాలు హత్యలతో సాగిందని, అటువంటి పరిస్థితి భవిష్యత్తులో మన పిల్లలకు ఎదురు కాకూడదంటే మంచి కూటమి ప్రభుత్వంను మరో పదిహేనేళ్లు కొనసాగేలా ఆశీర్వదించాలని కోరారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామన్నారు.ఐదేళ్లలో 20 లక్షల ఉద్యో గాలు కల్పన దిశగా మా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా శాసనసభ పార్లమెంట్లో, ఆమోదం పొందిన అమరావతి రాజధానికి జగన్ వ్యతిరేకన్నారు.ప్రజల ఓటు అభివృద్ధి వైపు ఉండాలే గాని విధ్వంసం వైపు కాదన్నారు.జగన్ మాయ మాటలు నమ్మి ప్రజలు మళ్ళీ మోసపోకండ న్నారు.చంద్రబాబు పిలుపును అందుకొని యూనియన్ బ్యాంక్, నూజివీడు సీసీఎల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ చేస్తున్న సేవలను కొనియాడుతూ రాజేంద్రప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.ముందుగా మంత్రి రామానాయుడుకు పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ది, కర్నేన రోజారమణి,తులా రామలింగేశ్వరరావు, వల్లభు శ్రీనివాస్, ధనాన్ని సూర్యప్రకాష్ మీసాల రాము,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మామిడి శెట్టి పెద్దిరాజు పాముల రజిని మండేల రాంప్రసాద్ పీతల శ్రీనివాసతదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేసవిలో తాగు, సాగు నీటికి యద్దడి లేకుండా ప్రణాళికాయుత చర్యలు

- 100రోజుల యాక్షన్ ప్లాన్ జిల్లాలో సక్రమంగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలి..
- జిల్లాలో భూగర్భ జలాల పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలి..
- సాగు నీటి సంఘాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించేలాలి..
- వేసవి తాగు, సాగు నీటి సరఫరాపై నిర్వహించిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేసిన - జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్..

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగు, సాగు నీటికి ఎటువంటి యద్దడి లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వేసవి కాలానికి అవసరమైన తాగు, సాగు నీరు సరఫరా, వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు వంటి అంశాలపై శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జలాలు, ఎన్ఐహెచ్, పశుసంవర్ధక, ఉద్యాన, కాకినాడ నగరపాలక సంస్థ ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత తాగు, సాగు నీటి వనరుల లభ్యత, భవిష్యత్తు అవసరాలను జిల్లా కలెక్టర్.. అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తూర్పు డెల్టా, గోదావరి డెల్టా, ఏలేశ్వరం ఆయకట్టు కింద పంటల సాగు వివరాలు, అవసరమయ్యే సాగునీరు, ప్రస్తుత నిల్వల వివరాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకీ పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని...రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో తాగు, సాగు నీటికి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళికా ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 20 సీపీడబ్ల్యూ స్కీములు ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు



అవసరాన్ని ముందే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట మరమ్మత్తులు, ఇతర పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రధానంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నేటి భద్రతా చర్యలు చర్యల్లో భాగంగా భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు గ్రామ, మండల స్థాయిలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత రబీ సీజనులో సాగు పంటలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటివనరులను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు సాగునీటి సంఘాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాగు, సాగు నీటి వినియోగంపై జిల్లా స్థాయి అధికారులు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేసి నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలని...వేసవి దృష్ట్యా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, సాగునీటి చెరువులను నీటితో నింపాలన్నారు. రబీ సాగుకు సంబంధించి ప్రధానంగా శివారు మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి వేసవిలో పశువులకు అవసరమైన నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పే నాయక్, జిల్లా అటవి అధికారి రామచంద్రరావు, ఇరిగేషన్ ఈఈ జి.శేషగిరిరావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతీన్; జిల్లా మత్స్య శాఖ అధికారి కృష్ణారావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, కాకినాడ ఎన్ఐహెచ్ వై.శివప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సెరిల్, ఏపీఎంఐపీ పీడీ, కాకినాడ నగరపాలక సంస్థ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రబీ 2025-26 ధాన్యం కనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ.. కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ ముఖ్య అతిథులుగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో రబీ సీజన్ ధాన్యం సేకరణకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యం కనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు



చేపట్టామని జిల్లాలో ధాన్యం సేకరణకు 227 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో పనిచేసేందుకు అవసరమైన సిబ్బందిని, యంత్ర పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ధాన్యం కనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్విని చేసుకోవాలని జేసీ కోరారు.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యం అమ్మకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార అంతరంగాన్ని అప్రమత్తం చేసిందని, రబీ సీజనులో 09 ధాన్యం కనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలోనే తమ బ్యాంకు ఖాతాలోకి రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్. విజయ్ కుమార్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ వై.మాలకొండయ్య, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం దేవుల నాయక్, పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, డీసీవో బి.శ్రీనివాస్ రెడ్డి, జగ్గంపేట ఎడిఎ జీ.శ్రీనివాసు; జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, గండేపల్లి మండలం తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.సత్య హరి కృష్ణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని జె.లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి కాళ్ళ బలరామకృష్ణ , గ్రామ సర్పంచ్ ముత్యాల దుర్గారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు జాన్ క్రిస్టోఫర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా రీ సర్వే నిర్వహించాలి



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

రీ సర్వే కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించాలని కొవ్వూరు ఆర్డీఓ కాకర ఆనందరావు పేర్కొన్నారు. ఆయన తాళ్లపూడి మండలంలోని మలకపల్లి గ్రామం లో జరుగుతున్న రీ సర్వే పనులను ఆయన పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడారు. సర్వే జరుగుతున్న తీరు ఆయన పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. మలకపల్లి రెవెన్యూ పరిధిలో 2160 ఎకరాలు ఉండగా, ఇప్పటికే 1680 ఎకరాలు సర్వే పూర్తయిందని తాళ్ళపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. భూములు కొలతలు పూర్తయ్యాక, ప్రతీ రైతుకు భూమి యొక్క వివరాలు అందిస్తామని, ఆ తరువాత తేడాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తహశీల్దార్ పేర్కొన్నారు. మండల సర్వేయర్ సత్యనారాయణ, మలకపల్లి సర్వే టీమ్, విఆర్వో ప్రకాశ్, ప్రవీన్ తదితరులున్నారు.

# సేవా పథంలో జక్కంపూడి గణేష్ జన్మదిన వేడుకలు

రక్తదానంతో చాటుకున్న మానవత్వం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు జక్కంపూడి గణేష్ పుట్టినరోజు వేడుకలు అమలాపు రంలో సేవా స్ఫూర్తితో ఘనంగా జరిగాయి. కొలగాని నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతను చాటి చెప్పింది. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సహస్ర బ్లడ్ బ్యాంక్, బుద్దాల బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యువత సేవా మార్గం అనే నినాదంతో అనేక మంది యువకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్తదానం చేశారు.అలానే వైద్య శిబిరం ఏర్పాటు చేసారు



అమలాపురం గడియారస్తంభం సెంటర్లో చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఒక రాజకీయ వేడుకను ఇలాంటి సామాజిక హిత కార్యక్రమంగా మార్చడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయ లక్ష్మి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినే టర్ పినిపే శ్రీకాంత్, అమలాపురం అసెంబ్లీ పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను,అమలాపురం నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు దూడల ఫణి, చీకట్ల కిషోర్,గొవ్వాల రాజేష్,సుంకర సుధ, ఏలూరిఅయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జక్కంపూడి విజయ లక్ష్మి మాట్లాడుతూ తన బిడ్డపై కార్యకర్తలు, నాయకులు చూపిస్తున్న ఆదరాభిమానాలను చూసి పులకించి పోయారు."తన తండ్రి ఆశయాలకు అనుగు ణంగా గణేష్ ప్రజల మనిషిగా ఎదుగు తున్నాడనీ,భవిష్య త్తులో కూడా మీ అందరి సహకారం,ఆశీస్సులు తనపై ఉండాలని,ప్రజల కోసం పనిచేసే శక్తిని దేవుడు అతనికి ప్రసాదించాలని" ఆమె కోరారు.

# ప్రత్యేక అధికారిగా తహశీల్దార్ ఠాగూర్ బాధ్యతలు

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, కాజులూరు మండల తహసీల్దార్ జి ఆర్ ఠాగూర్ కాజులూరు మండల పరిధిలో కోలంక, పల్లిపాలెం, బందనపూడి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కోలంక గ్రామ పంచాయతీలో కోలంక పంచాయితీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తాహశీల్ధార్ జీ.ఆర్. ఠాగూర్కి ఈ ప్రత్యేక అదికారి పరిపాలనలో కోలంక గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి పథంలో నడవాలి ఆకాంక్షిస్తూ కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కోలంక పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ,గుబ్బల నాగరాజు, బొండా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సంవత్సరాలు పాటు కాజులూరు మండలంలో గ్రామ సర్పంచులుగా పదవి బాధ్యతలు నెరవేర్చిన వారి పదవీకాలం గురువారంతో ముగియడంతో తహశీల్దార్ ఆయా



గ్రామాల్లో శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఠాగూర్కి ఆయా గ్రామాల అధికారులతో పాటు కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లొల్లలాకుల పునరుద్ధరణతో ఐదు నియోజకవర్గాల రైతులకు వరం : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచే లొల్లలాకుల పునరుద్ధరణకు 74.20 కోట్ల నిధులు మంజూరు కావడం శుభపరిణామమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. "కోనసీమ భగీరథుడు బండారు" అంటూ నినాదాలతో రావులపాలెం ప్రాంతం మొత్తం మార్మోగింది. కార్యకర్తలు ఎమ్మెల్యేను భుజాలపై మోసుకుని సత్కరించారు.

**మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు**

ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్యేను కలసి అభినందించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, లొల్లలాకుల ప్రాజెక్ట్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో ఎమ్మెల్యే బండారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో గత 20 నెలలుగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.

**రైతులకు భారీ ప్రయోజనం**

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ద్వారా ఐదు నియోజకవర్గాల రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అలాగే అమలాపురం --బొబ్బర్లంక హైవేకి కూడా ఇది ఉపయోగపడుతుందని వివరించారు. ఈ నిధుల మంజూరులో సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,



ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి వాసంశెట్టి సుభాష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**గతంలో చేసిన వినతులు ఫలితం**

గతంలో ముఖ్యమంత్రి రావులపాలెం పర్యటన సందర్భంగా లొల్లలాకుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో కూడా ఈ సమస్యను ప్రస్తావించినట్లు తెలిపారు.

**నాయకుల ప్రశంసలు**

జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బండారు ప్రజల మధ్యే ఉంటూ నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన అంకితభావం అభినందనీయం అన్నారు.

**అభిమానులు భారీ ర్యాలీ, సంబరాలు**

అనంతరం భారీ ర్యాలీగా నాయకులు రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్కు చేరుకుని కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి నాయకులు బాణసంచా కాలుస్తూ "ఎన్డీఏ కూటమి వర్ధిల్లాలి" అంటూ సంబరాలు జరుపుకున్నారు.

## గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ - అభివృద్ధిపై దృష్టి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను స్వీకరించారు. గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు నిర్ణయించారు. ఆగిరిపల్లి, ఈదర, కలటూరు గ్రామాలకు తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, పోతవరపాడు, అడవినెక్కలం, చిన్న ఆగిరిపల్లి గ్రామాలకు ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం, సగ్గూరు కృష్ణవరం గ్రామానికి జి. పవన్ కుమార్, చొప్పరి మెట్ల, వట్టిగుడిపాడు, గొండపల్లి, ఈదుల గూడెం గ్రామాలకు ఆనంద్ బాబు, నరసింగపాలెం, తోటపల్లి గ్రామాలకు పి. దుర్గారావు, కొమ్మూరు, సురవరం గ్రామాలకు ఎంఈవో శిలారపు హేబేలు, కొత్త ఈదర, సీతారామపురం గ్రామాలకు ఆనందకుమార్, అమ్మవారి గూడెం, బొద్దనపల్లి గ్రామాలకు జి. రాజు, నెక్కలం, గొల్లగూడెం, కనసనపల్లి, ఎస్.ఏ.పేట గ్రామాలకు పిఆర్ఏఈ వాసుదేవరావు, పిన్నమరెడ్డిపల్లి, వడ్లమాను గ్రామాలకు వ్యవసాయ శాఖ అధికారిణి జె భవాని ప్రత్యేక అధికారులుగా నియమితులై బాధ్యతలు స్వీకరించారు.అడవినెక్కలం గ్రామానికి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి పైప్లైన్ పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. అనం తరం ఎంపీపీ పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, పారిశుధ్యం, తాగునీటి సరఫ రా, మౌళిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## భీమా మహేష్‌ను సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



ఏపీ బీజేఏ ( ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పరమట భీమమహేష్ ను జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నె చింతలపూడి/ సమనస పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్ట భీమమహేష్ కీలకపాత్ర వహిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బడుగు సత్యనారాయణ, విఘ్నేశ్వరుడు, ఎమ్. శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు,

## సర్పంచులకు ఆత్మీయ సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

అమలాపురం నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల గౌరవ మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా, మాజీ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ నివాసం వద్ద అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.గ్రామ వికాసంలో సర్పంచుల పాత్ర కీలకమని, పదవీకాలం ముగిసినా ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన గౌరవ సర్పంచ్లు,అమలాపురం పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య జడ్పీటీసీలు పందిరి శ్రీహరి గెడ్డం సంపదరావు,కొనుకు గౌతమి ,మండల అధ్యక్షులు బద్రి బాబ్జీ,గుత్తుల చిరంజీవి ,మరియు అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషారావు, ఉప్పలగుప్తం వైస్ ఎంపీపీ సాధే శ్రీనివాసరావు ,ఇళ్ల గోపి ,చొల్లంగి సుబ్బరాం, జిన్నూరి వెంకటేశ్వరరావు ,వంగ గిరిజ నియోజకవర్గ ఎస్సిసెల్ అధ్యక్షులు గెడ్డం కిరణ్, మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

## భాద్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు





ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి పంచాయతీ ప్రత్యేకధికారిగా తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి భాద్యతలు స్వీకరించారు. సర్పంచులు పాలన ముగియటంతో ప్రతి గ్రామ పంచాయతీలకు ప్రత్యేకధికారులను నియమించిన విషయం తెలిసిందే. కాగా మలకపల్లి పంచాయతీ లో డిప్యూటీ ఎండివో కె.వీరన్న భాద్యతలు స్వీకరించి పంచాయతీ ని సందర్శించారు.

## క్రైస్తవులు ఈస్టర్ వేడుకలకు సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి



క్రైస్తవులు జరుపుకునే సమాధుల పండుగ నిమిత్తం పలు గ్రామాల్లో వారి పెద్దల సమాధుల వద్ద శుభ్రపరిచి రంగులు వేసే కార్యక్రమాలను చేపడితున్న దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గోధావరి నదితీరం లో గల సమాదులు కు బల్లిపాడు ఆర్ అండ్ బి రోడ్ ప్రక్క, మలకపల్లి లో ఆర్ అండ్ బి రోడ్ ప్రక్క పండుగ కోసం రంగులు తో సిద్ధం చేస్తున్నారు.

## తెరుసుకున్న ఇసుక ర్యాంపులు



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని బోట్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంపుల వివాధాలకు ఎట్టకేలకు తెరపడింది. వేగేశ్వరపురంలో పుట్టిన వైరం మిగతా ర్యాంపులకు పాకింది. చివరకు కొవ్వూరు లో పార్టీ పెద్దలు వివాదాలకు తెరపడేలా చర్యలు తీసుకోవటంతో కధ సుఖాంతం అయ్యింది. ప్రక్కిలంక, తాళ్లపూడి లో రెండు ర్యాంపులు తిరిగి ప్రారంభమయ్యాయి.

## యుద్దాలను వెంటనే ఆపాలి - శాంతిని నెలకొల్పాలి -ఘనంగా రన్ ఫర్ జీసస్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని హిందూపురంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చ్, మిషన్ కాంపౌండ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ ఘనంగా జరిగింది. స్థానిక చర్చి మైదానం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తి గీతాలు ఆలాపిస్తూ గుడ్ ఫ్రైడే సందేశాన్ని భక్తులకు వివరించారు. ప్రేమామయుడిగా అవతరించిన ఏసుక్రీస్తు ప్రభువు సమస్త మానవాళి రక్షణ కోసం శిలువలో చేసిన ప్రాణ త్యాగాన్ని గుడ్ ఫ్రైడే తెలియచేస్తుందని మత పెద్దలు తెలిపారు. ఆ సందర్భంగా ఏసుప్రభు శిలువలో పలికిన ఏడు మాటలు ప్రపంచాన్నే మార్చి వేసిందని, నిన్ను వలె నీ పొరుగు వాడిని ప్రేమించమని, ఒక ప్రేమ సూత్రాన్ని ఆధారం చేసుకుని ప్రేమ రాజ్యాన్ని స్థాపించారని తెలియజేస్తుందని, అదే విధంగా మరణించిన మూడవరోజు మృత్యుంజయుడై మరణాన్ని సైతం జయించి పునరుతానుడైనాడని తెలిపారు. తద్వారా తన దైవత్వాన్ని ఈస్టర్ పండుగ తెలియచేస్తుందని ప్రకటించారు. ఇలాంటి ఆధ్యాత్మిక అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి, ప్రపంచ శాంతి నెలకొల్పడానికి, ప్రత్యేకించి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్దాలు ప్రభువుకు ఆమోదయోగ్యం కాదని, జరుగుతున్న మారణ హోమాన్ని వెంటనే ఆపి బాధితులను ఆదుకోవాలని కోరారు. అనంతరం మిషన్ కాంపౌండ్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టూటౌన్ సిఐ అబ్దుల్ కరీం పాల్గొని క్రైస్తవుల ఉద్దేశించి మాట్లాడి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్, కార్యదర్శి డాక్టర్ ఏ.నాగేంద్ర కుమార్, పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ఎన్.డేవిడ్, కార్యదర్శి రెవరెండ్ బి జయరాజు, యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ లీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ ఎస్. సూర్యప్రకాష్, కార్యదర్శి రెవరెండ్ జాన్సన్, పాస్టర్లు రెవరెండ్ ఇశ్రాయెల్ రాజు, రెవరెండ్ దేవరాజ్, సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ మిషన్ కాంపౌండ్ పాస్టర్ రెవరెండ్ కె.రవికిరణ్, సంయుక్త కార్యదర్శిఅరుణ్ కుమార్, కోశాధికారి సాల్మన్ రాజ్, సంయుక్త కోశాధికారి దేవరాజు, బోర్డు సభ్యులు ఆంజనేయులు, రూబేన్ పాల్, జార్జి బాబు, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, డేనియల్ శ్రీరాములు, శ్యాంబాబు, సంఘ సభ్యులు, సంఘ యూత్ కమిటీ సభ్యులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రైల్వే స్టేషన్ లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

### -గుంతకల్లు వరకు రైలును పొడిగించడానికి చర్యలు -రైల్వే శాఖ ఏజీఎం పి.అనంత్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు రైల్వే శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.అనంత్ పేర్కొన్నారు. శనివారం హిందూపురం రైల్వే స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న ప్రయాణికుల విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, ఫుట్ పాత్, స్టేషన్ ఆవరణలో ఉన్న వ్యాపార సముదాయాలను, స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలన చేశారు. మరుగుదొడ్ల నిర్వహణలో స్థానిక సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని స్థానిక ఏడిఎన్ ను ఆదేశించారు. రైల్వే శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలను తనిఖీ చేసి ఏజీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ, అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధిలో భాగంగా హిందూపురం రైల్వే స్టేషన్ ను రూ.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించామని, జూలై నాటికి అన్ని పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. ప్రయాణకుల సౌకర్యార్థం లిఫ్ట్ సైతం స్టేషన్ లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. యశ్వంత్ పురం నుంచి హిందూపురం వచ్చి ఆగుతున్న రైలును గుంతకల్లు వరకు నడపడానికి సౌత్



సెంట్రల్ రైల్వేశాఖకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపడం జరిగిందన్నారు. వారి నుంచి అనుమతులు వచ్చిన వెంటనే నడపడానికి చర్యలు చేపడతామన్నారు. అలా సాధ్యం కాని పక్షంలో పుట్టపర్తి వరకు యశ్వంత్ పురం రైలును పొడిగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే అనంతపురం నుంచి బెంగళూరుకు నడుపుతున్న ప్యాసింజర్ రైలులో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేవని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్థానిక అధికారులతో ఆయన వెంటనే చర్చించి పరిశీలించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత కొన్ని నెలలుగా తత్కాల్ టికెట్ లు పూర్తిస్థాయిలో రావడం లేదని విలేకరులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రైల్ వన్ యాప్ ను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ అప్లికేషన్ ఉపయోగించి రిజర్వేషన్ టికెట్ తో పాటు జనరల్ టికెట్ సైతం పొందడానికి అవకాశం ఉందన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉపయోగించే ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు డివిజన్ ఏడిఆర్ఓ పరీక్షిత్ మోహన్ కురియా, సీనియర్ డీసీఎం కృష్ణ చైతన్య, స్టేషన్ మాస్టర్ హరి, స్థానిక అధికారులు సోమప్ప, కిరణ్, ఆనంద్, తో పాటు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ ను వెంటనే తొలగించాలి

### -పేట వెంకటరమణ స్వామి దేవాలయంలో వైకాపా ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రపంచవ్యాప్తంగా అత్యంత భక్తి భావాలను విరాజుల్లుతున్న తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను మంట కలుపుతున్న తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడిని వెంటనే పదవి నుండి తొలగించాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వైకాపా అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుమల పవిత్రతను కాపాడే దిశగా, బి.ఆర్. నాయుడిని వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, టిటిడి పవిత్రతను దెబ్బతీస్తున్న బీఆర్ నాయుడికి మంచి బుద్ధి ప్రసాదించాలని. ఆయన అనైతిక కార్యకలాపాలు, వ్యవహార శైలి కారణంగా టిటిడి ప్రతిష్ట దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ నాయుడి రాసలీలలు వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ బీఆర్ నాయుడిని వెనకేసుకు వస్తున్న చంద్రబాబు. ప్రపంచవ్యాప్తంగా హిందూ భక్తులు, సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలు పట్టించుకోకుండా ఈ కూటమి ప్రభుత్వం బిఆర్ నాయుడిని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే టిటిడి చైర్మన్ పదవి నుండి బి.ఆర్. నాయుడిని తొలగించి, సంస్థ పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మండల, పట్టణ కన్వీనర్లు, మాజీ ఎంపీపిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ ర అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 7న వైకాపా జిల్లా మహిళా విభాగం విస్తృత స్థాయి సమావేశం

### -ఏర్పాట్లు పరిశీలించిన దీపికా వేణురెడ్డి

ప్రజాభూమి,
హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న వైఎస్ఆర్సీపీ జిల్లా మహిళా విభాగం విస్తృత స్థాయి సమావేశానికి సంబంధించి స్థల పరిశీలన శనివారం జరిగింది. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ టి.ఎన్. దీపికా వేణురెడ్డి సమావేశం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 7వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు హిందూపురం పట్టణంలోని సరిగమ ఫంక్షన్ హాలులో జిల్లా మహిళా విభాగం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డు, గ్రామ స్థాయి మహిళా విభాగం అధ్యక్షులు, నాయకులు, వైఎస్ఆర్సీపీ మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాల్లో మహిళల పాత్రను పెంచడం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, కార్యదర్శి హరిత, టౌన్ బీ బ్లాక్ కన్వీనర్ శ్రీరాములు, వార్డు ఇన్‌చార్జ్‌లు సహారా బాను, అయూబ్, శ్రీనాథ్, పట్టణ మున్సిపల్ విభాగం ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, నాయకులు రవీంద్రారెడ్డి, బాబా జాన్ తదితరులు పాల్గొన్నారు.



## వృత్తిలో నైపుణ్యత పెంపొందించుకోవాలి

ప్రజాభూమి,
హిందూపురం టౌన్

వృత్తిలో నైపుణ్యత, విలువలను పెంపొందించుకోవాలని స్థానిక సప్తగిరి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి సూచించారు. శనివారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమయ నిర్వహణ, వ్యాపార నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవని తెలిపారు. సరైన నైతిక విలువలను పాటిస్తూ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. కేవలం వ్యాపారానికి పరిమితం కాకుండా జీవితంలో స్థిరపడ్డ తర్వాత ప్రతి ఒక్కరూ తమ వంతుగా సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థి దశలో నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదలను జీవితంలో స్థిరపడేందుకు కూడా అలవర్చుకోవాలన్నారు. నిజాయితీతో వృత్తిలో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్లకు ఉత్తమ విద్యార్థి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, పరిపాలన అధికారి గంగిరెడ్డి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## 6వ తేదీన యాడికిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన..

**- : ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఈనెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో సీఎం పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా యాడికి మండల కేంద్రం వద్దనున్న మార్కెట్ యార్డులో, హెలిప్యాడ్ వద్ద, సీఎం జలహారతి నిర్వహించే పెండేకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద ఏర్పాట్లను ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సీఎం పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని ఆదేశించారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు సిద్ధం చేయాలని, బ్యారికేడ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే ప్రజావేదిక వద్ద డయాస్ ఏర్పాట్లు బాగా చేయించాలని, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. యాడికి మండల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద హై స్పీడ్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లు ఇబ్బంది లేకుండా చేపట్టాలని, మినిట్ టు మినిట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పెండేకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించే జలహారతి కార్యక్రమానికి జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఏపీసీఎన్ఎఫ్ - ఆర్వైఎస్ఎస్ (రైతుకు సాధికార సంస్థ) వారి పిడిఎంఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) జీరో బేస్ న్యాచురల్ ఫార్మింగ్, డ్వామా పరిధిలో ఎన్ఆర్ఈజిఎ, ఏపీఎంఐపి కింద డ్రిప్ ఇరిగేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. సీఎం పర్యటన కోసం వేగవంతంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ప్రజావేదిక, సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటన కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజావేదిక, సభాస్థలి, జల హారతి వద్ద ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓలు వసంతబాబు, ఆర్బీఎస్కె శ్రీనివాస్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ చౌదరి, ఏఆర్ ఎస్పి ఇలియాజ్ భాష, ట్రైన్ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, ఎస్డీసి రామ్మోహన్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎల్డివో విజయలక్ష్మి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ మరియు జడ్పి సిఈఓ నాగరాజు నాయుడు, చేనేత జోలి శాఖ ఏడి వరప్రసాద్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ సురేష్, సిఐలు శివగంగాధర్ రెడ్డి, రామసుబ్బయ్య, శ్రీనివాస్, ఎస్డిసిఐలు క్రాంతి, ధరణి, ఎన్ఐసి డిఐఓ భారతి, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాంచజన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### -అలరించిన చిన్నారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. వేడుకలను పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు అధ్యక్షులు డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఏడి నందితలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల, చిన్నారుల ఆనందోత్సాహాలు, కరతాళ ధ్వనులు మిన్నంటాయి. అనంతరం వక్తలు మాట్లాడుతూ, ఆటపాటలలోనే కాదు చదువులో కూడా ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఈ విషయం పిల్లల మార్కుల నివేదికను తెలుస్తుందన్నారు. గ్రాడ్యుయేషన్ డే విద్యార్థులు, తల్లిదండ్రులకు కూడా అద్వితీయమైన మరపురాని అనుభూతిని చిరస్థాయిగా నిలుపుతుందని చెప్పారు. నర్సరీ, ఎల్.కే.జి., యూకేజీ విద్యార్థికి ప్రారంభ దశని, . 1వ తరగతి నుండి విద్యార్థులు చురుకుగా అత్యంత విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలన్న తపన ఈ మూడు సంవత్సరాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం ద్వారా విద్యార్థులకు స్వీట్లు, ఫైళ్లు, ప్రోగ్రెస్ రిపోర్టులను వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయమూర్తికి మాతృవియోగం

### -నివాళులర్పించిన న్యాయమూర్తులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ మాతృమూర్తి సుభద్రమ్మ (87) అనారోగ్యంతో మృతి చెందారు. హెడ్ నర్స్ గా పదవీ విరమణ పొందిన ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా పుట్టపర్తి, బెంగళూరు వంటి ప్రాంతాల్లో వైద్య చికిత్సలు చేయించారు. అయితే బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున ఆమె మృతి చెందారు. మృతదేహాన్ని హిందూపురం తీసుకురాగా సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, మడకశిర జూనియర్ సివిల్ జడ్జి అశోక్ కుమార్, స్థానిక ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనికి తోడు అనంతపురం, హిందూపురం, కళ్యాణదుర్గం, మడకశిర తదితర ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు న్యాయమూర్తి తల్లి మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఇక్కడికి చేరుకొని నివాళులర్పించి న్యాయమూర్తి శైలజకు సంతాపం తెలియజేశారు. అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం పుంగనూరు తరలించారు.



## ఈనెల 6వతేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన

**- : జేఎన్టీయూలో అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ - : రాష్ట్ర గవర్నర్ వర్యటన నేవథ్యంలో నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఈనెల 6వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలో అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధత అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జేఎన్టీయూలో నిర్వహించే స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొనడానికి రానున్న నేపథ్యంలో శనివారం జేఎన్టీయూలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో గెస్ట్ హౌస్ వద్ద, ఆడిటోరియంలో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డయాస్ ఏర్పాట్లను జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. స్ట్రక్చర్స్ భద్రతను ఆర్.అండ్.బి అధికారులు తనిఖీ చేయాలన్నారు. గోల్డ్ మెడలిస్టులు, విద్యార్థులకు పాసులను మంజూరు చేయాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావు, ట్రైన్ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎస్పిలి మహబూబ్ భాషా, శ్రీనివాసరావు, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఓఎస్డి దేవన్న, పిఆర్వో ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## మట్టి నమూనా సేకరణపై అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్


హిందూపురం పట్టణ సమీపంలోని ఏపీ.ఎస్. డబ్ల్యూ.ఆర్.ఎస్. పాఠశాల విద్యార్థినిలకు పీఎం శ్రీ పథకం లో భాగంగా శనివారం మట్టి నమూనాల సేకరణపై అవగాహన నిర్వహించారు. హిందూపురం రైతు శిక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ ఎన్.రాజేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంటల సాగుకు ముందు మట్టి నమూనా సేకరణ అత్యంత ముఖ్యమని తెలిపారు. మట్టిలో ఉన్న పోషకాలు (ఎన్.పి.కె.) తెలుసుకోవడం ద్వారా పంటకు అవసరమైన సరైన ఎరువుల పరిమాణాన్ని నిర్ణయించవచ్చని వివరించారు. మట్టి నమూనా సేకరణ సరైన విధానాన్ని పాటించడం ద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గడంతో పాటు మట్టి సారం మెరుగుపడి పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ.గిరిజ, ఈ.వరలక్ష్మి, ఎం. ద్రాక్షాయిణి, బి.శశికళ, విద్యార్థినిలు, రైతులు పాల్గొన్నారు.



## మామిడి తోటకు నిప్పు -వేలాది రూపాయల నష్టం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని కగ్గల్లు సమీపంలో సుజాత అనే రైతుకు చెందిన మామిడి తోటకు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం నిప్పంటించారు. దీంతో మంటలు తోటను వ్యాపించాయి. విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హిందూపురం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన సంఘటనా చేరుకుని మంటలు వ్యాపించకుండా ఆర్పారు. కాపుకు వచ్చిన మామిడి చెట్లు కాలిపోవడంతో వేలాది రూపాయల నష్టం వాటిల్లిందని బాధితురాలు సుజాత వాపోయారు. ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# వచ్చే ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేస్తాం

## పులివెందులలో బిజెపి కార్యాలయం ప్రారంభం - కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్డు పుష్పగిరి స్కూల్ సమీపంలో బిజెపి అసెంబ్లీ కార్యాలయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటే విధంగా కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు పార్టీ కార్యాలయం ప్రారంభిం చడం జరిగింది అని తెలిపారు.



**బండి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది యువత బిజెపిలో చేరిక :** స్థానిక చిన్నన్న రూముల వీధిలో నివాసం ఉంటున్న విజయ డైరీ ఏజెన్సీ యజమాని బండి ప్రదీప్ రెడ్డి , మణిదీప్ లు నలభై మంది సహచ రులతో భారతీయ జనతా పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు మోడీ అభి వృద్ధి సంక్షేమంపట్ల ఆకర్షితులై తమ సహచరు లతో భారతీయ జనతా పార్టీల చేరటం జరిగింది ఆయన తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఇబ్బంది కలిగించే వారికి ఎవరికైనా తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపి కిసాన్ మోర్చా ప్రెసిడెంట్ వంగల శశి భూషణ్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్, కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, గజ్జల రామకృష్ణారెడ్డి, పులివెందుల అసెంబ్లీ మాజీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, శ్రీరాములు రాజశేఖర్ , విజయలక్ష్మి లక్ష్మయ్య, వాజ్పాయ్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు, గర్భిణీలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

## పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి,పులివెందుల

చిన్నారులకు, గర్భిణీలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని శాసనమండలి సభ్యులుభూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అంగన్వాడీలను హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇస్లామపురం 1,2 కేంద్రాలతో పాటు జెండామాను వీధిలోని అంగ న్వాడీ కేంద్రాలను ఆయన సందర్శించి, అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు.కేంద్రానికి వస్తున్న పిల్లల సంఖ్యకు, హాజరు పట్టికలో నమోదై న వివరాలకు పొంతన ఉందో లేదో ఎమ్మెల్సీ స్వయంగా తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై లబ్ధిదారులతో మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన కోడిగుడ్లను ఆయన పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణం కంటే కోడిగుడ్లు చాలా చిన్నవిగా ఉండటంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చిన్నారులకు, గర్భిణీలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని అధికారులను హెచ్చరించారు.కొన్ని కేంద్రాల్లో పారిశుధ్యం సరిగా లేకపోవడం, నిల్వ ఉంచిన సరుకుల నాణ్యత లోపించడంపై సిబ్బంది ని ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పేద ప్రజల పిల్లలకు ఆసరా గా ఉండాలి, కానీ ఇక్కడ జరుగుతున్న తీరు చూస్తుంటే పౌష్టికాహార పథకం పక్కదారి పడుతు న్నట్లు కనిపిస్తోందన్నారు . చిన్నపాటి కోడిగుడ్ల సరఫరాపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగూట్ల రాఘవరెడ్డి , తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరసన తెలుపుతూ సంబరాలు జరుపుకున్న చేనేత కార్మికులు

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు కూడా చెప్పనివ్వరా అంటూ మండిపాటు

ప్రజాభూమి, సిద్దవటం: కోట్ల రూపాయలు విలువచేసే మండలంలోని యస్.కె.ఆర్ నగర్ గ్రామంలో వున్న చేనేత క్లస్టర్ భవనం ఇటీవల దాదాపు 60లక్షల వ్యయంతో చేనేత కార్మికుల కు ఉపయట్నగపడేలా పలు డిజైన్లు, నూతన టెక్నాలజీ నేర్పించడానికి భవనాన్ని ఆధునీకరించి అధికారులు లీజు పేరుతో స్దానికేతరులకు అప్పజెప్పారు. ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చి దాదాపు సంవత్సరం అవుతున్నా కార్మికులకు ఒరిగిందేమి లేదని కార్మికులు పెదవి విరుస్తున్నారు. కాగా కూటమి ప్రభుత్వం నేత కార్మికులకు 200 యూనిట్లు మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రకటించడంతో స్దానిక చేనేత కార్మికులు సంతోషంతో కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్, యువ నాయకుడు ఐ.టి శాఖ మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలపడానికి, తమ ఆనందాన్ని వ్యక్తం చేయడానికి స్దానిక క్లస్టర్ దగ్గరకు చేరుకుని కేక్ కట్ చేసి మీడియా ముఖంగా ధ్యాంక్యూ సి.యం సార్ అని తెలపడానికి వెళితే లీజుకు తీసుకున్న వ్యక్తి కార్మికులను లోపలికి రానివ్వకుండా గేట్లు మూసి తాళం వేశారు. పై అధికారులు చెపితే తప్ప నేను గేట్లు తీయను అని చెప్పడంతో స్దానిక సొసైటీ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకుడు గంజి సుబ్బరాయుడు సంబంధిత చేనేత జౌళి శాఖ అధికారులకు ఫోన్ చెయగా మీ గ్రామంలో నియట్నజక వర్గ ఇంచార్జ్ తో కలసి మేమంతా సచివాలయం-2 లో కార్యక్రమం నిర్వహిస్తున్నాము మీరు కూడా ఇక్కడకు రండి అని సమాధానం ఇచ్చారు. దీంతో మండిపడిన గంజి సుబ్బరాయుడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చేనేత క్లస్టర్ భవనంలో చేయాల్సిన చేనేత కార్మికులకు సంబంధించిన కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించడం ఏమిటని





ప్రశ్నించారు. ఈ భవనం వున్నదే కార్మికుల సమావేశాలు, వారికి ఉపయట్నగపడే శిక్షణలు ఇవ్వడానికే కదా అయినా ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చింది క్లస్టర్ లో సగం వరకే కదా మిగతా స్దలంలో అయినా మేము ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం నిర్వహించుకుంటాం గేటు తాళం తీయండి అని అడిగినా స్పందించక పోవడంతో అధికారులు, లీజు యాజమాన్యంపై నిరసన తెలుపుతూ క్లస్టర్ బయటే కేక్ కట్ చేసి ధ్యాంక్యూ సి.యం సార్ అంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఒకరినొకరు కేకు తినిపించుకున్నారు. ఇప్పటికైనా క్లస్టర్ యట్నక్క ఉపయట్నగాన్ని కార్మికులకు సంబంధించిన కార్యకలాపాలు సాగేలా చూడాలని సోమవారం జిల్లా కలెక్టరు గారిని చేనేతకు సంబంధించిన మంత్రిని కలిసి కోట్ల రూపాయల విలువచేసే క్లస్టర్ కార్మికులకు ఉపయట్నగపడేలా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ టిడిపి వాణిజ్య అధికారిక ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, చేనేత విభాగం కార్యదర్శి శ్రీరాందాసు వెంకట్, సొసైటీ చైర్మన్ మునగపాటి సుబ్బరాయుడు, చేనేత కార్మికులు మాడా రామక్రిష్ణ, సామల చెంగయ్య, సాధు వెంకటేశు , శ్రీరాందాసు ధశరధ, చొప్పా శ్రీనివాసులు, అవ్వారు సుబ్బారావు, ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

## మాధవరంలో 'సంపద సృష్టించే కేంద్రం' ఏర్పాటు

ప్రజాభూమి, సిద్దవటం: చేనేత కార్మికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం రక్షణ గోడలా అండగా ఉంటుందని రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ధీమా వ్యక్తం చేశారు. శనివారం సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మికుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, చేనేత కుటుంబాల్లో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని కొనియాడారు. మాధవరంలో త్వరలోనే 'సంపద సృష్టించే కేంద్రం' ఏర్పాటు కానుందని, దీనికి తగిన స్థలాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే కలెక్టర్‌ను ఆదేశించారని వెల్లడించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు నాయకులు, కార్మికులు కలిసి పాలాభిషేకం నిర్వహించారు. కాగా, ఈ కార్యక్రమ నిర్వహణపై కొంతమంది కార్మికులు అసహనం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల కోసం కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన సొంత క్లస్టర్ భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, అక్కడ కాకుండా సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై సంబంధిత అధికారుల తీరును వారు తప్పుబట్టారు.ఈ కార్యక్రమంలో చేనేత శాఖ అధికారులు వనిత, రవిప్రకాష్ రావు, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, కూటమి నేతలు మరియు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.





# సర్వే డే సందర్భంగా సర్వేయర్ల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు..

మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- మదనపల్లె పట్టణంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో సర్వే డే సందర్భంగా జిల్లా సర్వేయర్లు సంయుక్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై పోటీలను ప్రారంభించారు.. సర్వేయర్లు అతిథులకు ఘన స్వాగతం పలికి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.అతిథులు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి సర్వేయర్లతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేయర్లు భూమి కొలతలు, ప్రభుత్వ భూ నిర్వహణ, అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు సేవలందించే సర్వేయర్ల పనితీరు అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగ ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ టోర్నమెంట్ ద్వారా జిల్లా సర్వేయర్ల మధ్య ఐక్యత, స్నేహభావం పెరుగుతుందని, యువత క్రీడలవైపు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.





# టిటిడి చేర్మెన్ బి.ఆర్.నాయుడును పదవి నుంచి తొలగించండి.... తిరుమల పవిత్రతను కాపాడండి..

## మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్..- తిరుమల పవిత్రపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం పూజలు

మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :-పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ రాసలీల బి.ఆర్. నాయుడు ఉదంతం వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోకపోవటం లక్షలాది మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమే అని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీ.ఆర్.నాయిడు అపవిత్రుడని, టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్దానిక అవెన్యూ రోడ్డు లోని వైయస్సార్ సిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికీ బీ.ఆర్ నాయుడును వెనకేసుకు వస్తున్న సిఎం చంద్రబాబునాయుడు ప్రపంచవ్యాప్తంగా హిందూ భక్తుల విశ్వాసం నమ్మకంపై ఆటలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాసలీల సాగిస్తూ దొరికిన అతడిపై చర్యలు తీసుకోకుండా వదిలి వేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. విచారణ జరిపి అతడిని తొలగించాలని భక్తులు కోరుతున్న పట్టించుకోకుండా సమర్ధించడం సిఎం హోదాలో చంద్రబాబునాయుడుకు తగదన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంలో ఇలాంటి వ్యక్తి చైర్మన్‌గా వుండటం దురదృష్టకరం అని అన్నారు. ఇంతకంటే మంచి క్యారెక్టర్ వుండే వారు మీకు దొరకలేదా, లేక ఇలాంటి వ్యక్తి వుండాలని మీరే నిర్ణయించారా అని మీడియా ముఖంగా నిలదీశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పైన మీకు భక్తి, నమ్మకం వుంటే బీ.ఆర్.నాయుడును తొలగించి చిత్తశుద్ధి నిరుపించుకోవాలని సూచించారు.బీ.ఆర్.నాయుడును తోలగించే వరకు పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. ఖచ్చితంగా అతడిని తొలగించాలని, లేని పక్షంలో అతడిని తొలగింపు చేయాలనే డిమాండ్ ను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.





# కళంకిత ఛైర్మెన్ బి ఆర్ నాయుడు ను వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలి

**కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన వైకాపా నాయకులు**

ప్రజాభూమి,పులివెందుల



కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి నుండి వెంటనే పదవి నుండి బి ఆర్ నాయుడును తొలగించాలని వైకాపా నాయకులు పులివెందుల పట్టణంలోని కలియుగ దైవం వెంకటే శ్వర స్వామి ఆలయంలో వైకాపా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీవైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ నాయుడు కు వెంకటేశ్వర స్వామి కనువిప్పు కలిగించాలని వారు దేవుని కోరారు. అనంతరం పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో ఉన్న జయమ్మ పార్కులో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ , పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ , చంద్రమౌళి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోడి రమణ, రసూల్ , కొంగనపల్లి మురళి, కొంగనపల్లి విజయ్ కుమార్ , కొమ్మది నరసింహారెడ్డి, రిషికేశవరెడ్డి, చెన్నూరు కార్తీక్,ఆదినారాయణ రెడ్డి, రవికుమార్, కలందర్, దాసరి ఈశ్వరయ్య, రంగాపురం మధు సూదన్ రెడ్డి, శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా ఉన్న బిఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు ఆయన మాట్లాడుతున్న భాష తిరుమల పవిత్రతను రోజురోజుకు దిగజా రుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో నాయకుల అరాచకాలు ఎక్కువ అయ్యాయి అన్నారు. బి ఆర్ నాయుడు ప్రవర్తించే తీరు బాగా లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవ దం విడ్డూరంగా ఉందన్నారు. బి ఆర్ నాయుడు ను టీటీడీ చైర్మన్ పదవి నుండి వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, కోళ్ల భాస్కర్,రామకృష్ణ,సంపత్,రాయుడు, అంజనప్ప, దాసరి చంద్రమౌళి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అచ్చవెల్లి పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని గా అమరావతి చట్టభద్దత సంబరాలు

ప్రజాభూమి,పులివెందుల




ఉభయ పార్లమెంట్ సభలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని గా అమరావతి చట్టబద్ధతను పొందిన సందర్భంగా అచ్చ వెల్లి గ్రామం లోని జడ్.పి. హెచ్.ఎస్, ఎం పి పి ఎస్ పాఠశాల లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయు క్తముగా ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యముతో ఎన్. వెంకటనాయుడు,సి. రాజశే ఖర్ రెడ్డి, కె. మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో అందమైన పూలతో కూడిన రంగవల్లులు వేసి సంబరాలు జరుపుకొన్నారు. ముందుగా ప్రధానోపా ధ్యాయులు వెంకటనాయుడు మాట్లాడుతూ దేశరాజధాని వేదికగా ఆంధ్రుల చిరకాల స్వప్నం అయిన అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభలో,రాజ్యసభలో అద్భుతమైన ఘట్టం చోటుచేసుకుందని అమరావతి చట్టబద్ధత బిల్లు ను యావత్ భారతదేశం ముక్తకంఠంతో స్వాగతిం చిందని తెలియజేశారు. అలాగే రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి లు మాట్లాడుతూ అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ స్థాయిలో మౌలిక సదుపాయాలు వేలాది ఉద్యోగ అవకా శాలు, రియల్ ఎస్టేట్ రంగంలో భారీ వృద్ధి, ఆర్థికపెట్టబడులను ఆకర్షించే అవకాశం ఉందని, ఇది ఒక పరిపాలనా కేంద్రంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దుకొని రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఒక ఇంజిన్ గా పనిచేస్తుందని తెలియజేశారు. సూర్యుడు నాయక్,నాగరాజు నాయక్ మాట్లాడుతూ కృష్ణా నది ఒడ్డున పర్యావ రణహితంగా అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక రంగానికి ఊరట కలిగిస్తుందని, రాష్ట్రం నడిబొడ్డు న రాజధాని ఉ ఒడడం వల్ల పరిపాలనా పరమైన నిర్ణయాలు, ప్రజలకు సేవలు వేగంగా అందుతాయ ని తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికి స్వీట్స్ మిక్చర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నాయుడు, విజయలక్ష్మి, వళ్ళిసాహెబ్, జార్జ్, బాలయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు

**-ఈస్టర్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగ**

**-క్రైస్తవ్యం కులము కాదు మతము కాదు మోక్షానికి మార్గం**

**-దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల టౌన్



ఈస్టర్ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన ముఖ్యమై న పండుగ అని, ఇది యేసుక్రీస్తు శిలువ మరణం తర్వాత మూడవ రోజున తిరిగి సజీవుడిగా లేచిన పునరుత్థానాన్ని స్మరించుకునే రోజు అని, క్రైస్తవ సోదర, సోదరీమణు లకు, ఈస్టర్ శుభాకాంక్షలు దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఏసుప్రభును అప్పటి పాలకులు కొరడాలతో కొట్టి , ఆయన తలపై ముళ్ళ కిరీటాన్ని పెట్టి హింసించారన్నారు. ఆయనతో బలవంతంగా సిలువను లాగించడం జరిగిందన్నారు. క్రైస్తవ్యం కులం కాదు మతము కాదు మోక్షానికి మార్గమన్నా రు. యూదయ రోమన్ గవర్నర్ పొంతి పిలాతు ఆదేశాల మేరకు యేసుక్రీస్తును కల్వరి కొండపై శిలువ వేసి చంపిన తర్వాత, ఆయన సమాధి చేయబడ్డారు అన్నారు. చనిపోయిన మూడవ రోజున యేసు సజీవుడిగా లేచాడని బైబిల్ చెబుతోంది అని ఆయనతెలిపారు.పాపాలకు పరిహారంగా యేసు తనను తాను బలియాగంగా అర్పించి, మరణాన్ని జయించాడని విశ్వాసులు నమ్ముతారు అన్నారు. ఏసుప్రభు శిలువ వేసిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈస్టర్ పండగకు ముందు ఇది నిర్వహిస్తారన్నారు. గుడ్ ఫ్రైడే రోజున చర్చికి వెళ్లి ఏసుప్రభు త్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఇది చీకటిపై వెలుగు, మరణంపై జీవం విజయానికి ప్రతీక అని తెలిపారు. ఈస్టర్ ప్రజలకు నిరీక్షణను, ఆశను ఇస్తుంది అనియేసు లేవడం ద్వారా మరణం తర్వాత కూడా నిత్యజీవం ఉందనే నమ్మకం క్రైస్తవులకు కలుగుతుంది అన్నారు.40 రోజుల ఉపవాసం ఈస్టరు ముందు 40 రోజుల పాటు క్రీస్తు శ్రమలను స్మరిస్తూ క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. ఇది పాప ప్రాయశ్చిత్తానికి ప్రతీక అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చల్లా రమణమ్మ పార్థివదేహానికి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి . నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.





తిరుపతి రూరల్ గాంధీపురం పంచాయతి చల్లా శ్రీను తల్లిగారైన చల్లా రమణమ్మ గారు సర్గలోక ప్రాప్తి చెందడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . శనివారం ఆమె భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## నూతన టిడిపి మండల అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన... బిజెపి నాయకులు .

ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు.



సత్య వేడు మండల నూతన టిడిపి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పర్చూరి శివకుమార్ నాయుడునీ సత్యవేడు మండల బిజెపి నాయకులు బండారు మోహన్ బాబు నెల్లూరు వెంకటేశ్వర్లు బిజెపి సోషల్ మీడియా ప్రతినిధి డి శ్రీకాంత్ లు శివకుమార్ నాయుడు కి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. బిజెపి జనసేన నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని టిడిపి మండల అధ్యక్షుడు శివకుమార్ ని కోరారు.

## మహిళల భద్రతపై శక్తి టీం విస్తృత అవగాహన కార్యక్రమాలు

**- శక్తి యాప్, సైబర్ నేరాలు, అత్యవసర సేవలపై ప్రజలకు అవగాహన.**
**- బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో ఈరోజు శక్తి టీం పోలీస్ వారు జిల్లాలోని పలు ప్రాంతాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా కూడా శాంతి భద్రతల పోలీసు వారు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, వాణిజ్య సముదాయాలు వంటి ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతాలలో మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. శక్తి టీం సిబ్బంది మహిళలకు వినియోగంపై వివరించి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం పొందే విధానాన్ని తెలియజేశారు. అదేవిధంగా, సైబర్ క్రైమ్‌లు, మహిళలపై జరిగే నేరాలు, గృహ హింస, అనుమానాస్పద వీడియో కాల్స్, తెలియని లింకులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ గురించి జాగ్రత్తలు సూచించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం, అలాగే అత్యవసర టోల్ ఫ్రీ నంబర్లు (112 వంటి సేవలు) గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు సప్లై ఛానల్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు సప్లై ఛానల్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశం లో పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు సప్లై ఛానల్ కు సంబంధించిన పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, ఇరిగేషన్, తుడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు సప్లై ఛానల్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ తెలిపారు. రూ. 8 కోట్ల రూపాయల అంచనాలతో పనులు చేపట్టడం కోసం టెండర్ లు పిలవాలన్నారు. అవిలాల చెరువు సుందరీకరణలో భాగంగా కరకట్ట పైన పనులు. ఫుడ్ కోర్టు, వాకింగ్ ట్రాకింగ్ తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ మూర్తి ,ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా ఎస్ ఈ రవీంద్ర, తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదవు నైపుణ్యాల పెంపుపై దృష్టి -- ఎంఈఓ, ముని సుబ్రహ్మణ్యం పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాంపాలెం లొ ఉన్న ప్రాథమిక పాఠశాలను రెండవ మండల విద్యా అధికారి, ఆవల మునిసుబ్రహ్మణ్యం, సందర్శించి విద్యా కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదవు నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.



విద్యార్థులు పాఠ్యాంశాలను సరైన ఉచ్చారణతో చదవడం, అర్థం చేసుకోవడం, వాక్య నిర్మాణంలో ప్రావీణ్యం సాధించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పాఠశాలలో అమలవుతున్న బోధన విధానాలను పరిశీలించిన ఆయన, ఉపాధ్యాయులకు విద్యార్థులలో పఠన నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేయడానికి వినూత్న పద్ధతులు అవలంబించాలని సూచించారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలోనే బలమైన చదవు పునాది ఏర్పడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని, విద్యా ప్రమాణాల మెరుగుదలపై చర్చించారు.

# తిరుపతి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా సమర్థవంతంగా పనిచేసిన ఐఏఎస్ అధికారి సందీప్ రఘువాన్షి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

### తిరుపతి జిల్లాలో పనిచేయడం తన కెరీర్‌లో అత్యుత్తమ అనుభవంగా నిలిచింది: అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.






తిరుపతి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా సందీప్ రఘువాన్షి సమర్థవంతంగా పని చేశారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము లో తిరుపతి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షి వీడ్కోలు సభలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాశ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారికి ట్రైనీ కలెక్టర్‌గా, సబ్ కలెక్టర్‌గా పనిచేసే సమయంలో పొందిన అనుభవం, భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు బలమైన పునాది అవుతుందన్నారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తెలుగు భాష తెలియక ఇబ్బంది పడ్డారని, అయితే ప్రజలతో అనుసంధానం కోసం స్థానిక భాష నేర్చుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టే సమయానికి పూర్తి స్థాయిలో తెలుగు నేర్చుకోవాలసి ఉంటుందన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ గా నిబద్ధత, శ్రద్ధ, వినయంతో పనిచేశారని ప్రశంసించారు. ఈ లక్షణాలు ఒక ఐఏఎస్ అధికారికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆర్ పి హెచ్ ప్రాజెక్ట్ సహా అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. తిరుపతి జిల్లా క్లిష్టమైన జిల్లా అని ముఖ్యంగా భూ వ్యవహారాలు, రెవెన్యూ సమస్యలు, భూసేకరణ వంటి అంశాలలో విస్తృత అనుభవం పొందే అవకాశం ఇక్కడ లభిస్తుందన్నారు. ప్రజాప్రతినిధులతో మంచి సంబంధాలు కొనసాగించడం ఎంతో అవసరమని, వారి అభిప్రాయాలను వినడం ద్వారా సరైన నిర్ణయాలు తీసుకోవచ్చని సూచించారు. ప్రజలు, అధికారులతో అందరితో కలసి మెలగడం విజయానికి కీలకమని అన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ను అభినందిస్తూ తిరిగి ఈ జిల్లాలో ఏదో ఒక పదవిలో పనిచేయాలని ఆశిస్తూ, ఆనందంగా ముందుకు సాగాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్. మాట్లాడుతూ.. సందీప్ రఘువాన్షి జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి తక్కువ సమయంలోనే అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేశారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ట్రైనీ అధికారులు సాధారణంగా కొంత మొహమాటంగా ఉంటారని, అయితే సందీప్ రఘువాన్షి ఆ అవరోధాలను అధిగమించి అందరితో సమన్వయం సాధించారని ప్రశంసించారు. ఐఐటి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో చదివిన నేపథ్యం వల్ల చురుకుదనం, ఆత్మవిశ్వాసం కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. సమర్థవంతమైన జిల్లా కలెక్టర్ వద్ద శిక్షణ పొందడం ద్వారా మరింత మెరుగైన పరిపాలనా నైపుణ్యాలు అందుపుచ్చుకున్నారని తెలిపారు. ఇంకా 4 నెలల శిక్షణ మిగిలి ఉందని, పూర్తయ్యాక సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికి, వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి, వారికి సమర్థవంతంగా స్పందించడానికి తెలుగు మాట్లాడగలగడం అత్యంత అవసరమని అన్నారు. భవిష్యత్తులో సబ్‌కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, పీఓ ఐటిడిఏ వంటి ఉన్నత పదవుల్లో సేవలందిస్తూ ప్రజలకు మరింత చేరువకావాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో పనిచేయడం తన కెరీర్‌లో అత్యుత్తమ అనుభవంగా నిలిచిందని పేర్కొన్నారు. పరిపాలన విభాగంలో అనుభవం లేకపోయినా, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ప్రజలకు సేవ చేయడం, ముఖ్యంగా పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం తనకు ఎంతో నేర్పిందన్నారు. జిల్లా కలెక్టర్ తనకు వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో అండగా నిలిచారని, కుటుంబ సభ్యుడిలా ఆదరించారని తెలిపారు. ఇతర హెచ్.ఓ.డి మరియు సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని చెప్పారు. భాషా పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సిబ్బంది అందించిన సహాయం వల్ల తన పనిని సమర్థవంతంగా నిర్వహించగలిగానని తెలిపారు. అవసరమైన ఫైళ్లను సమయానికి అందించడం, సందేహాలను వెంటనే నివృత్తి చేయడం వంటి విషయాల్లో సిబ్బంది అంకితభావాన్ని చూపారని అభినందించారు. తిరుపతి జిల్లా సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మళ్లీ కలిసి పనిచేసే అవకాశం లభించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ.. గత సంవత్సరం ఏప్రిల్ 28న సందీప్ రఘువాన్షీ తిరుపతి జిల్లాకు ట్రైనీ కలెక్టర్‌గా చేరి, దాదాపు ఒక సంవత్సరం పాటు శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ కాలంలో జిల్లా కలెక్టర్ అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థంగా, నిబద్ధతతో పూర్తి చేశారని ప్రశంసించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు, వివిధ శాఖలకు సంబంధించిన అంశాల్లో సమగ్ర శిక్షణ పొందారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ (స్పందన) కార్యక్రమంలో పాల్గొని, ప్రజల సమస్యలపై మంచి అవగాహన సంపాదించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో తెలుగు ప్రజలకు, సమాజానికి సేవ చేస్తూ ప్రభావవంతమైన అధికారిగా ఎదగాలని కోరుతూ, ఆయనకు మరియు కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీ తుషార్ డూడి

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



చిత్తూరు జిల్లా ప్రజలు, పెరుగుతున్న ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ సూచించారు. ఇటీవల కాలంలో యూపీఐ డెబిట్/క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు విధానాలను దుర్వినియోగం చేస్తూ మోసగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ఫేక్ పేమెంట్ లింకులు, క్యూఆర్ కోడ్లు, ఓటిపి మోసాల ద్వారా బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులు దోచుకునే ఘటనలు అనేకం జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... "డిజిటల్ యుగంలో సౌకర్యాలు పెరిగినంతగా ప్రమాదాలు కూడా పెరిగాయి. ప్రతి వ్యక్తి జాగ్రత్తగా ఉండటం ద్వారానే ఈ రకమైన మోసాలను నివారించవచ్చు" అని అన్నారు. ప్రజలు తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని స్పష్టం చేశారు.- మోసగాళ్లు సాధారణంగా బ్యాంక్ అధికారులు లేదా కస్టమర్ కేర్ ప్రతినిధులుగా నటిస్తూ, "మీ ఖాతా బ్లాక్ అయింది", "కేవైసీ అప్‌డేట్ చేయాలి", "మీకు క్యాష్‌బ్యాక్ వస్తుంది" వంటి అబద్ధపు కారణాలతో బాధితులను మోసం చేస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో వారు పంపే లింకులను క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా బాధితుల ఖాతాల్లోని డబ్బు నిమిషాల్లోనే ఖాళీ అవుతున్నట్లు వివరించారు. ప్రజలకు సూచనలు: తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్‌ను నమ్మవద్దు. ఓటిపి పిన్ పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసేముందు పూర్తిగా ఆలోచించాలి.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు. బ్యాంక్ అధికారుల పేరుతో వచ్చే కాల్స్‌ను క్రాస్ చెక్ చేయాలి. మొబైల్‌లో ఉన్న యాప్స్‌ను అధికారిక ప్లే స్టోర్/ఆప్ స్టోర్ నుండే డౌన్‌లోడ్ చేయాలి. మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ గారు సూచించారు. తక్షణ చర్యల ద్వారా నష్టాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానం మనకు సౌలభ్యాన్ని అందిస్తుంది, కానీ అవగాహన లేకపోతే అదే ప్రమాదంగా మారుతుంది. జాగ్రత్తే రక్షణ" అని అన్నారు. జిల్లా ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండి, ఇతరులను కూడా చైతన్యపరచాలని కోరారు.

# పెంచలకోన బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం - వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి రాపూరు పెంచలకోన.





నెల్లూరు జిల్లా, వెంకటగిరి నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాపూరు మండలం నందు పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ .తెలిపారు. ఈ రోజు సదరు దేవస్థానం ప్రాంగణంలో వివిధ శాఖల ముఖ్య అధికారులతో ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ .కి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆయన ఆలయ ప్రాంగణాన్ని, ఏర్పాట్లను బ్యాటరీ వాహనంలో తిరిగి పరిశీలించారు.ఏప్రిల్ 27వ తేదీన




గోనుపల్లి నుండి స్వామివారు పెంచలకోనకు చేరుకోవడంతో ఉత్సవాలు ప్రారంభమై, మే 3వ తేదీ వరకు సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే వివరించారు.మన జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. ముఖ్యంగా సులభతరమైన దర్శనం, నాణ్యమైన భోజన సదుపాయం (అన్నదానం), తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు.గత సంవత్సరం ఉత్సవాల్లో పారిశుద్ధ్య విభాగం అద్భుతంగా పనిచేసిందని సభాముఖంగా అధికారులు ప్రశంసించారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో, మరింత మెరుగ్గా ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ఫైర్, అటవీ శాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలతో కూడిన ఒక ప్రత్యేక 'కంట్రోల్ రూమ్' ను ఏర్పాటు చేయాలని అధికారులుకు తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు, ప్రహరీ గోడల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.భక్తులతో సిబ్బంది మరియు అధికారులు అత్యంత మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, ఎవరిపైనా దురుసుగా ప్రవర్తించరాదని ఎమ్మెల్యే కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ. కోరారు. ఈ సన్నాహక సమావేశంలో ఆర్డీఓ, డీఎస్పీ, దేవస్థానం ఈఓ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల్లో భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి టీమ్స్

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు పట్టణంలోని కస్తూరిబా మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హైస్కూల్‌లో శనివారం చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శక్తి టీమ్స్ విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళ స్టేషన్ ఎస్.ఐ. శ్రీమతి కరిమునిస్సా విద్యార్థినులకు మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో, అలాగే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై విద్యార్థినులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవడం, అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించడం వలన ఎదురయ్యే ప్రమాదాలను కూడా వివరించారు.అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీసులకు ఫిర్యాదు చేసే విధానం, మరియు వెంటనే స్పందించాల్సిన పరిస్థితులపై విద్యార్థినులకు సూచనలు అందించారు.శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించి, ఆ యాప్‌ను ఉపయోగించడం ద్వారా ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరగా సహాయం పొందవచ్చో వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు స్వీయరక్షణ (సెల్ఫ్ ప్రొటెక్షన్) పద్ధతులపై కూడా ప్రాథమిక సూచనలు ఇవ్వబడినవి. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా స్పందించడం, వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలను ప్రాముఖ్యతతో వివరించారు.సమాజంలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ముఖ్యంగా విద్యార్థినులు తమ హక్కులు మరియు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థిని తన భద్రతపై అప్రమత్తంగా ఉండడం ద్వారా సమాజంలో నేరాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీమతి రమాదేవి ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పంచాయతీల అభివృద్ధితో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

గత వైసిపి పాలకుల వల్ల రాష్ట్రం ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉంది... అయినప్పటికీ మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు పరుగులు పెట్టిస్తున్నారు .పాకాల మండలం పులివర్తివారిపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాకాల మండలంలోని ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం నాయకులు, కార్యకర్తలు. నా సొంత మండలాన్ని ఎన్నడూ చూడని అభివృద్ధి చేసి చూపడమే నా చిరకాల కోరికన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం నా కుటుంబాన్ని కూడా నేను పట్టించుకోకుండా మీ బాగు కోసం శ్రమిస్తున్నానన్నారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంతో ... గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ కి కూడా అంతే గౌరవం ఇస్తా: మన పార్టీ వారితో పాటుగా కూటమిలో భాగస్వామ్యమైన బిజెపి, జనసేన పార్టీ వారితో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదాం. పాకాల మండలంలో అభివృద్ధికి అడ్డుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో కుటుంబ పాలన మాత్రమే జరిగింది... ప్రజాప్రతినిధులకు ఎక్కడ గౌరవం లభించలేదు... వారికి స్వేచ్ఛగా నిధులను ఖర్చు పెట్టుకునే అవకాశం ఇవ్వలేదు. నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ పార్టీకి చెందిన ఎంతోమంది సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు మన పార్టీలో చేరాలని వచ్చిన నేను చాలా వరకు చేర్చుకోలేదు. మీ బాధకు సాధకాలను తెలుసుకోవడానికి... మీ మనసులో మాటను స్వయంగా వినడానికి ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నను. పంచాయతీల వారిగా నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై....సమస్యలను అడిగి తెలుసుకున్నరూ. 2024 ఎన్నికల్లో నన్ను అత్యధిక మెజారిటీతో గెలుపొందడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 18 నెలల కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తుంది అని తెలిపారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిగా భూమి పూజ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ...... గత పాలకులు మూడు రాజధానులు అని ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం. అమరావతి బిల్లు మంజూరు అయ్యే రోజు స్వయంగా రాజ్యసభకు వెళ్లిన ఘనత మంత్రి నారా లోకేష్ కి దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రాకతో 5 కోట్ల తెలుగు ప్రజలలో చిరునవ్వు చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్, కో క్లస్టర్ ఇన్చార్జిలు, బూతు, యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.






# ఎన్నికల వార్డుల విభజన ప్రక్రియ అప్రమత్తంగా చేపట్టండి

## ఏప్రిల్ 10 నుండి 16 వరకు ప్రజల అభిప్రాయాలు తెలియజేయవచ్చు- కమిషనర్ మౌర్య.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తిరుపతి నగరంలో పెరగనున్న ఎన్నికల వార్డుల విభజన, పెంపు ప్రక్రియను అప్రమత్తంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో జనాభా ప్రాతిపదికన ఎన్నికల వార్డుల విభజన, పెంపుపై నగరపాలక సంస్థ రెవిన్యూ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, స్వర్ణ వార్డు కార్యదర్శులతో శనివారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్పొరేషన్ లలో జనాభాకు అనుగుణంగా ఎన్నికల వార్డుల సంఖ్య పెంచేందుకు ఏప్రిల్ 1 తారీఖున జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆ మేరకు తిరుపతి నగరపాలక సంస్థలోని 50 వార్డులను 66 వార్డులకు పెంచేలా నిర్ణయించారని తెలిపారు. ఈ వార్డుల విభజన, పెంపు ప్రక్రియ లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే నెంబర్లు, జనాభా, తదితర వాటిని ప్రామానికంగా జాగ్రత్తగా పరిశీలించి విభజన చేయాలని తెలిపారు. ఈ నెల 9వ తేదీ లోపు వార్డుల విభజన ప్రక్రియ ముసాయిదా సిద్ధం చేయాలని తెలిపారు. వార్డులను విభజించే ప్రతిపాదనను ఫారం 1 ద్వారా 10 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు నగరపాలక సంస్థ నోటీసు బోర్డు, ఇతర ప్రకటనల ద్వారా ప్రజల అభ్యంతరాల కొరకు ఉంచాలని తెలిపారు. 25 వ తేదీ లోపు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఎన్నికల వార్డుల విభజన ప్రతిపాదనలను ఖరారు చేసి, మున్సిపల్ పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. మే రెండవ తేదీ లోపు ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలను, మున్సిపల్ కార్పొరేషన్ యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, మున్సిపల్ పరిపాలన కమిషనర్ ఁ డైరెక్టర్ చేత మున్సిపల్ కార్పొరేషన్ యొక్క వార్డు విభజన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం జరుగుతుందని తెలిపారు. మే 5వ తేదీ లోపు కమిషనర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ఫారం 6 లో తుది నోటిఫికేషన్ ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిసిపీలు ఖాన్, దేవి కుమారి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసీపీలు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం -చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

చిత్తూరు పట్టణంలోని మిట్టూరు ప్రాంతంలో ఉన్న ర్యాంకర్స్ స్కూల్‌లో శనివారం పాఠశాల వార్షిక క్రీడోత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ... రహదారులపై భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని వాటిని జీవితంలో అమలు చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. - విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించడం వల్ల ప్రాణాలను రక్షించుకోవచ్చని వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, ఇటువంటి చర్యలు చట్టపరమైన శిక్షలకు దారితీస్తాయని హెచ్చరించారు.- విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణ చర్యలు, మరియు అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలమని వివరించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రహదారి భద్రతకు సహకరించాలని కోరారు.






# నూతన మండల,పంచాయతీ అధ్యక్షులకి ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి :వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం టీడీపీ సినియర్ నాయకులు పిన్నమినేని యుగంధర్ రెడ్డి కి నూతన మండల అధ్యక్ష పదవి పొందిన సందర్భంగా ఈ రోజు బత్తలవల్లం పంచాయతీ టీడీపి అధ్యక్షులు సత్యవేటి సుబ్రమణ్యం మరియు టీడీపీ నాయకులు మురుగేష్, ఉపాధ్యక్షులు నాగరాజు,జనరల్ సెక్రటరి కొమ్మల వేణు, నాగరాజు, జయంత్ బాబు,సునీల్ మరియు తడ దిలీప్ కుమార్ అయన నివాసనికి చేరుకొని మర్యాదపూర్వకముగా కలసి బాణాసంచా కలుస్తూ పూలమాల వేసి శాలువాతో సత్కారించి కేక్ కట్ చేసి యుగంధర్ రెడ్డి కి మరియు సత్యవేటి సుబ్రమణ్యం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు...అనంతరం యుగంధర్ రెడ్డి , మీడియా తో మాట్లాడుతూ:- రాజకీయ రణరంగంలో నిరంతరం శ్రామిస్తూ బత్తలవల్లం పంచాయతీలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అలుపెరగని పోరాటం చేసి సామాన్య కార్యకర్తగా పార్టీకి పంచాయతీ లో ఎనలేని సేవలంధిస్తు బత్తలవల్లం పంచాయతీలో నాలుగు గ్రామాల ప్రజలతో మమేకమై ప్రజల నాడి తెలుసుకొని ప్రజా సేవకి అంకితమై ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతు టీడీపీ పార్టీని ఇంకా బలపరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్న సత్యవేటి సుబ్రమణ్యం కి పంచాయతీ టీడీపీ అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి అన్నారు.. తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ, పేదవారికి అండగా నిలుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమలను అమలుపరుస్తూ రాష్ట్రన్ని అన్నివిధాలా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తూ పేద ప్రజల కష్టసుఖాలని తీర్చే దిసగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. సత్యవేదు నియోజకవర్గం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆశీస్సులతో మరొక్కసారి మండల అధ్యక్ష పదవి పొందడం చాలా సంతోషంగా ఉందని నాపై పెట్టిన ఈ బాధ్యతను వరదయ్యపాలెం మండలంలో టీడీపీ బలోపేతానికి మండల నాయుకులు కార్యకర్తలను కలుపులుపోతు పార్టీని ఇంకా బలపరిచేందుకు కృషిచెతనని నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి , నారా చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ కి, సత్యవేడు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు..



# తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు పిఆర్సి కోసం చేస్తున్న పోరాటం ...

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి తరపున మాజీ కౌన్సిలర్ ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్. డి ఎం సి భాస్కర్ . గంగమ్మ గుడి మాజీ చైర్మన్ భరణి యాదవ్ . మహేష్ బాలు వర్మలు బ్యాంకు ఉద్యోగులకు మద్దతు తెలియజేయడం జరిగింది. తిరుపతి కోపరేటివ్ బ్యాంక్‌ను స్థాపించడం జరిగింది ఒక లక్ష 48 లు షేర్ హోల్డర్స్ ఉన్నారు నిత్యం 55 వేల మంది లావాదేవీలు జరుపుతారు సుమారు 250 మంది ఉద్యోగులు ఉండే వారు రిటైర్ అయ్యి ఆ సంఖ్య 95 మంది మిగిలారు వీళ్లకు జీతాలు తక్కువ పని భారం ఎక్కువ ఇన్నేళ్ల చరిత్ర కలిగిన టౌన్ బ్యాంక్ ఉద్యోగులు పిఆర్సి కోసం ధర్నా చేయడం ఇదే మొదటిసారి ఇది తిరపతి ప్రతిష్టకు సంబంధించిన విషయం బ్యాంకు ఉద్యోగులు మూడు నియోజకవర్గాల్లో గెలుపోటములను తారుమారచేసే శక్తి కలిగిన వారు కాబట్టి కోపరేటివ్ బ్యాంక్ పాలకమండలి పంతాలకు పట్టింపులకు పోకుండా పెద్ద మనసుతో ఆలోచించి 2015 2022 పి ఆర్‌సిలు ఇవ్వాలని కోపరేటివ్ బ్యాంక్ పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరుకుంటున్నాము. డిఎంసి భాస్కర్ తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి.




# జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నియోజకవర్గం గోపాల వనం స్ట్రీట్ (నాయుడు బిల్డింగ్స్)కు చెందిన జనసేన కార్యకర్త బుర్ర ప్రియాంక రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ అందజేశారు. ఈ చెక్కును మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రియాంక భర్త బుర్ర చైతన్యకాంత్‌కు అందించారు. ఈ సందర్భంగా జనసేన యువ నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ మాట్లాడుతూ, జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించడం సంతోషకరమని తెలిపారు. తాళ్లూరి రామ్ మాట్లాడుతూ, ప్రతి జనసైనికుడి భద్రత కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూరదృష్టితో ఈ బీమా పథకం అమలు అవుతోందని పేర్కొన్నారు. క్రియాశీలక సభ్యత్వం కలిగిన ప్రతి జనసైనికుడికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రియాంక భర్త బుర్ర చైతన్యకాంత్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాద వివరాలు తెలుసుకుని, ఆమె మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. ఈ బీమా ప్రక్రియలో సహకరించిన పసుపులేటి నవీన్ కుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దండి నరేంద్ర జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రిలే దీక్షలు విరమణ - ప్రజా సంఘాల మద్దతు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట పూడి గిరిజనుల భూ సమస్య పరిష్కారం కోసం కేవీపీఎస్, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సాగుతున్న రిలే నిరాహార దీక్షలను ఆర్డీవో హామీతో విరమింపజేశారు. శనివారానికి నాలుగో రోజుకు చేరడంతో ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కేవీపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య బాధితులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అంతకముందు పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు పూడి గిరిజనుల పోరాటానికి మద్దతు పలికాయి. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాథ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి, కేవీపీఎస్ నాయకులు గంధం మణి, ముని రాజా పాల్గొన్నారు.






# టీడీపీ ఆదేశాలతో బి.ఎన్. కండ్రిగలో నాయకత్వ మార్పు -- చెంచు రామానాయుడు ఎంట్రీతో రాజకీయాల్లో కొత్త జోష్

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఊపిరి నింపుతూ ఎర్రపోతు చెంచు రామానాయుడు నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకానికి సంబంధించి తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షురాలు వనభాక లక్ష్మి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మండలాధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పాల్గొని కొత్త అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పార్టీ ఐక్యతను ప్రదర్శించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, చెంచు రామానాయుడు నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన మండల అధ్యక్షుడు చెంచు రామానాయుడు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్తతో కలసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీ ఇచ్చారు.





# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

తిరుపతి జిల్లాఏర్పేడు మండల పరిధిలోని 40 గ్రామ పంచాయతీల్లో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఈ నెల 8వ తేదీన (08-04-2026) సామాజిక తనిఖీ బహిరంగ సభ (ప్రజావేదిక) నిర్వహించనున్నట్లు మండల పరిషత్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సమయం, వేదిక: ఏప్రిల్ 8వ తేదీ ఉదయం 9.00 గంటలకు ఏర్పేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ సభ ప్రారంభమవుతుంది. తనిఖీ కాలం: 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను (01-04-2024 నుండి 31-03-2025 వరకు) జరిగిన పనులపై ఈ తనిఖీ నిర్వహించారు. ?ఉపాధి హామీ పనులతో పాటు పంచాయతీరాజ్, హౌసింగ్, అటవీశాఖ, ఐ.కె.పి వెలుగు, సర్వశిక్షా అభియాన్ వంటి అనుబంధ శాఖల ద్వారా జరిగిన పనులను కూడా సామాజిక తనిఖీ బృందాలు ఇప్పటికే గ్రామ స్థాయిలో (మార్చి 16 నుండి మార్చి 31 వరకు) పరిశీలించాయి. ఈ బహిరంగ సభలో తనిఖీ నివేదికలను చదివి వినిపించడం జరుగుతుంది అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, పత్రికా విలేఖరులు, ఉపాధి వేతనదారులు మరియు మండల ప్రజలందరూ హాజరు కావాలని మండల ప్రజా పరిషత్ కోరింది. ఈ మేరకు సమాచారాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి, జిల్లా కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులకు సమాచారం పంపినట్లు ఏపీఓ సుజాత వెల్లడించారు .

# కాపులురు హైస్కూల్ లెవెలింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి: నాయుడుపేట

నాయుడుపేట మండలంలోని కాపులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ లెవలింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి వినతి పత్రం అందజేశారు. శనివారం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత కాపులూరు చక్రపాణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాపులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు ఆయన వివరించారు. పాఠశాల ఆవరణ లోతుగా ఉన్నందువల్ల వర్షాకాలంలో నీటితో నిండిపోయి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరగా పాఠశాల ఆవరణ లెవలింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



# తిరుమల పవిత్రతను కాపాడాలని, మండల పరిషత్ అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి: సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేటలో శనివారం రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సూళ్లూరుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమల పవిత్రతను కాపాడాలని, బిఆర్ నాయుడు టిటిడి బోర్డ్ చైర్మన్‌గా కొనసాగే అర్హత తనకు లేదని, వెంటనే తొలగించాలని సూళ్లూరుపేట పార్క్ స్ట్రీట్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూజా కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకున్నారు. తిరుమల ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా బిఆర్ నాయుడు వ్యవహార శైలి ఉందని, అటువంటి వ్యక్తిని వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించి తిరుమల పవిత్రతను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
ఆదివారం 05 ఏప్రిల్ 2026

## తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్ . వెంకటేశ్వర్ (ఐ.ఏ.ఎస్) వివిధ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్. ఈ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మెరైన్ పోలీస్ శాఖ, మత్స్యశాఖ, రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొనడం జరిగినది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తమిళనాడు బోట్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సముద్ర జలాల్లోకి అక్రమ చొరబాటు విషయమై చర్చించి శాఖ అధికారులకి తగు చర్యల నిమిత్తం ఈ క్రింది ఆదేశాలు జారీ చేయడం జరిగినది.



తమిళనాడు, పాండిచ్చేరి కడలూరు బోట్లు ఆంధ్ర ప్రదేశ్ సముద్ర జలాల లోకి అక్రమ చొరబాటు జరగకుండా పెట్రోలింగ్ బోట్ ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. పెట్రోలింగ్ విధులు నిర్వహించుటకు సంబంధిత శాఖ అధికారుల నుండి సిబ్బందిని కేటాయింపు చేసి అక్రమ బోట్లలను చొరబరకుండా అరికట్టవలసినదిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి మత్స్యశాఖ వారు డిడి ఫిషరీస్, తిరుపతి వారు పెట్రోలింగ్ బోట్ ని బోట్ నెం. ఐ ఎన్ డి -ఎ పి ఎన్ యం-ఎం ఎం-793 కృష్ణపట్నం పోర్ట్, ముత్తుకూరు వద్ద సిద్ధం చేయుట జరిగినది. ఈ పై తెలిపిన పెట్రోలింగ్ బోటు ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు పెట్రోలింగ్ సిబ్బంది అయిన మత్స్యశాఖ విలేజ్ అసిస్టెంట్; మెరైన్ పోలీస్ ఎస్సై శ్రీహరికోట మరియు ఇద్దరు కానిస్టేబుల్స్ ఈ బోట్ నందు పెట్రోలింగ్ డ్యూటీ కి కృష్ణపట్నం పోర్ట్ నుండి బయలుదేరి వైటికుప్పం, వాకాడు మండలం వరకు సముద్రం లో బోట్ పెట్రోలింగ్ డ్యూటీ చేయడమైనది.

## ప్రజా సాధికారిక ట్రస్ట్ ఆధ్వర్యంలో, అమాక్స్ వారి సహకారంతో శ్రీకాళహస్తి మండలం , వేడం పంచాయతీ ,ఎస్సీ కాలనీలో "భూమి హిత"



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి రూరల్

పర్యావరణపరిరక్షణ కార్యక్రమంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భూమిహితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ అవసరం, చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై వారికి వివరంగా అవగాహన కల్పించబడింది. ఈకార్యక్రమంలో ప్రజా సాధికారిక ట్రస్ట్ అధ్యక్షులు బాలాజీ నాయక్, కోఆర్డినేటర్ వెంకమ్మ, ఆర్గనైజర్ కళ్యాణి పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో పర్యావరణాన్ని సంరక్షించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికైన ఉమా మహేష్ ని సన్మానించిన సీనియర్ లక్ష్మీపతి రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విడుదల చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన తన శిష్యుడు జూనియర్ న్యాయవాది తిరుకాల ఉమా మహేష్ ని తన ఆఫీసులో చిరు సన్మానం చేసి తనని అభినందించారు తన సీనియర్ న్యాయవాదైన సున్నపు లక్ష్మీపతి రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుకాల ఉమా మహేష్ న్యాయవాద వృత్తిని చేపట్టి ఎంతో క్రమశిక్షణతో న్యాయ వ్యవస్థ పై అధ్యాయం చేసి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందుకు తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఉమా మహేష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే వారి తల్లిదండ్రులైన తిరుకాల మల్లికార్జున గౌడ్ సుమతి అన్న సోహిత్ పడిన కష్టానికి ఉమామహేష్ సాధించిన విజయంతో మంచి ఫలితం లభించింది అన్నారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బషీర్ అహ్మద్, మోహన్ బాబు పాల్గొన్నారు

## పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి )

జీవకోనలోని సత్యనారాయణ పురం జెడ్ పి హైస్కూల్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. స్కూల్ లో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు, ఎంత మంది హాజరవుతున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. స్కూల్‌కు గ్రాండ్ కావాలని ఎమ్మెల్యేను విద్యార్థులు కోరారు. అలాగే ల్యాబ్ లో సరైన పరికరాలు లేవని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ల్యాబ్ కు అవసరమైన పరికరాలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా మధ్యాహ్నభోజనంకు వినియోగించే నిత్యావసరాలు ను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భోజనం చేసారు. భోజనం పట్ల విద్యార్థులతో పాటు ఆయన సంతృప్తివ్యక్తం చేశారు. శనివారం కావడంతో బెల్లం పొంగల్ వడ్డించగా చాలా బాగుందని విద్యార్థాలు చెప్పారు. బాగా చదువుకుని తల్లితండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు. ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా విద్యార్దులు ఉండి చదువుపై ఫోకస్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఎన్.వి. కుమార్, ఎంఈఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# వందేళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన భోదామృతగిరి దేవస్థానం
# భక్తి, ప్రకృతి, సంప్రదాయాల నిలయం

ప్రజా భూమి ప్రతినిధి పులిచెర్ల.



పులిచెర్ల మండలం కె.కొత్తపేట గ్రామ పరిసర ప్రాంతంలో వెలసిన భోదామృతగిరి దేవస్థానం (బోడిగుట్ట) వందేళ్లకు పైబడిన చరిత్రను సొంతం చేసుకున్న ఆధ్యాత్మిక క్షేత్రంగా భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తరతరాలుగా స్థానిక ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ క్షేత్రం, కేవలం ఒక ఆలయంగా కాకుండా భక్తి, సంప్రదాయం, ప్రకృతి సౌందర్యం సమ్మిళితమైన పవిత్ర స్థలంగా ప్రసిద్ధి చెందుతోంది. ఈ గుట్టపై వెలసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి స్థానిక ప్రజలకు కోరిన కోర్కెలను నెరవేర్చే దైవంగా ఆరాధింపబడుతున్నారు. ముఖ్యంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ కుటుంబ సంక్షేమం, పంటలాభం, ఆరోగ్యం, సంతాన సాఫల్యం వంటి కోరికలతో ఇక్కడికి వచ్చి మొక్కులు పెట్టడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

**ప్రత్యేక ఆకర్షణగా నేత్రాలతో శివలింగం**



ఈ క్షేత్రంలోని అత్యంత విశిష్టత శివలింగంపై చెక్కబడి ఉన్న నేత్రాలు. సాధారణంగా శివలింగ రూపాల్లో కనిపించని ఈ ప్రత్యేకత భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. పరమేశ్వరుడు స్వయంగా ఇక్కడికి విచ్చేసే భక్తులను దర్శిస్తాడనే నమ్మకం ప్రజల్లో బలంగా నెలకొని ఉంది. ఈ విశ్వాసం కారణంగా భక్తులు ఈ క్షేత్రాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తున్నారు. "స్వామి మనలను ప్రత్యక్షంగా చూస్తున్నాడు" అనే భక్తి భావం ఇక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత గాఢతరం చేస్తోంది.

**ఒకే క్షేత్రంలో అనేక దైవాల సన్నిధి**

ఈ గుట్టపై కేవలం శివాలయం మాత్రమే కాకుండా గణాధిపతి శ్రీ గణేశుడు, అలాగే వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కూడా వెలసి ఉండటం ఈ క్షేత్రానికి మరో విశిష్టత. స్థానిక పెద్దల ఆలోచనతో దాదాపు యాభై సంవత్సరాల క్రితం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం, నవగ్రహాలను ప్రతిష్టించారు. మొదటగా శివలింగాన్ని ప్రతిష్టించిన ఈ క్షేత్రం, కాలక్రమేణా మరిన్ని దేవతా విగ్రహాలతో ఆధ్యాత్మిక క్షేత్రంగా విస్తరించుకుంది. నవగ్రహాల సమీపంలో ఈశాన్య దిశగా ఉన్న చిన్న కొలను కూడా ఈ ఆలయానికి ప్రత్యేక శోభను తీసుకొస్తోంది.

**ఆడికృత్తిక -- కావిళ్ల పండుగకు ఆధ్యాత్మిక కేంద్రం**

ఈ క్షేత్రంలో ప్రతి సంవత్సరం ఆడికృత్తిక (కావిళ్ల పండుగ) ఎంతో వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ తమ కావిళ్లను మొక్కులుగా తీసుకుని గుట్టపైకి వచ్చి సమర్పిస్తారు. ఈ ఉత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, గ్రామీణ సాంప్రదాయ భక్తి సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. భక్తులు దేవుని కరుణాకటాక్షాలను పొందేందుకు కుటుంబ సమేతంగా పాల్గొనడం ప్రత్యేకంగా కనిపిస్తుంది.

**శివరాత్రి ఉత్సవాల వైభవం**

భోదామృతగిరి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. ఈ సందర్భంగా లింగోద్భవ పూజలు, ప్రత్యేక అభిషేకాలు, జాగరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. శివరాత్రి మరుసటి రోజు జరిగే సిద్ధ పూజ కార్యక్రమం ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపును తెచ్చిపెడుతోంది. అనేక గ్రామాల నుంచి భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందుతారు.

**పెళ్లి కోరికలు నెరవేర్చే క్షేత్రంగా భక్తుల విశ్వాసం**

ఈ దేవస్థానానికి మరో విశిష్టమైన ఆధ్యాత్మిక విశ్వాసం కూడా ఉంది. పెళ్లి కాని యువతీ యువకులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుని, త్వరగా వివాహం జరగాలని మొక్కుకుంటే వారి కోరిక నెరవేరుతుందని స్థానికులు బలంగా నమ్ముతున్నారు.

**ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మిక క్షేత్రం**

ఈ క్షేత్రానికి సుమారు 92 ఎకరాల విస్తీర్ణంలో గుట్ట ప్రాంతం ఉండటం విశేషం. ఆలయం చుట్టూ విశాలమైన ప్రదేశం, సహజసిద్ధంగా ఏర్పడిన కోనేరు, ఆహ్లాదకరమైన వాతావరణం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తున్నాయి. ప్రకృతి అందాలు, కొండపై ప్రశాంత వాతావరణం, పచ్చని పరిసరాలు కలిసి ఈ క్షేత్రాన్ని భక్తులకు మాత్రమే కాకుండా ప్రకృతి ప్రేమికులకు కూడా ఆకర్షణీయంగా మారుస్తున్నాయి.

**సర్పం కావలా -- స్థానికుల విశ్వాసం**

ఈ గుట్టపై నిత్యం ఒక నాగుపాము దేవుళ్లకు కాపలాగా ఉంటుందని స్థానిక భక్తులు విశ్వసిస్తున్నారు. పలువురు భక్తులు గుట్ట పరిసరాల్లో సర్పాన్ని చూసినట్లు చెబుతున్నారు. ఈ విశ్వాసం కారణంగా ఈ క్షేత్రం మరింత ఆధ్యాత్మిక మర్మాన్ని సంతరించుకుంది.



**స్థానిక స్థాయి నుంచి ప్రాంతీయ గుర్తింపువైపు**

ఇన్ని చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతలు కలిగిన ఈ దేవస్థానం చాలా కాలం పాటు స్థానికులకు మాత్రమే పరిమితమై ఉండటం గమనార్హం. సరైన గుర్తింపు, పూజా కార్యక్రమాల విస్తరణ లేకపోవడం వల్ల విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందలేదు. అయితే ప్రస్తుతం పులిచెర్ల మండలంలోని దాదాపు 30 గ్రామాల ప్రజలు కలిసి ఆలయానికి రహదారి ఏర్పాటు చేసి అభివృద్ధి పనుల్లో పాలుపంచుకోవడం ఈ క్షేత్ర భవిష్యత్తుకు శుభసూచకం. ఇది స్థానిక భక్తి భావం, సామూహిక చైతన్యం, గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తోంది. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కె.కొత్తపేట గ్రామ శివారులో ఉన్న భోదామృతగిరి దేవస్థానం భక్తి, చరిత్ర, ప్రకృతి, సంప్రదాయాల సమ్మేళనంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక ఆలయం మాత్రమే కాదు --- తరతరాల విశ్వాసం, గ్రామీణ ఆధ్యాత్మికత, సామూహిక సంస్కృతికి ప్రతీక. ఈ క్షేత్రానికి మరింత ప్రచారం, అభివృద్ధి కలిగితే భవిష్యత్తులో ప్రాంతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఎదిగే అవకాశం ఎంతో ఉంది.

**సేకరణ గుండ్లూరి వేణు.**

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి - సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- అధికారులు ప్రోటోకాల్ పాటించాలి
- రైతులకు పరిహారం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- జెడ్పీ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే పట్టు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారులను కోరారు. శనివారం చిత్తూరులో జరిగిన జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోరుతూ వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను పాటించడంలో కొందరు అధికారులు అలసత్వం వహిస్తున్నారని జెడ్పీ సీఈఓ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులు సాగేలా చూడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే, పూర్తయిన పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్ పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని పీఆర్ ఎస్ఈకి ఎమ్మెల్యే సూచించారు. కేవీబీ పురం మండలంలో రాయల చెరువు తెగిపోవడంతో నష్టపోయిన రైతులకు



పరిహారం అందించే విషయంలో ఆలస్యం జరుగుతోందని జాయింట్ డైరెక్టర్ (అగ్రికల్చర్) కు ఎమ్మెల్యే వివరించారు. ఈ అంశంపై అసెంబ్లీలో కూడా చర్చించామని, బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరిగేషన్ పనుల కేటాయింపులో పారదర్శకత ఉండాలని, టెండర్ల ప్రక్రియ ద్వారానే పనులు చేపట్టాలని ఎస్ఈ, ఈఈలకు ఆదిమూలం సూచించారు. నాగలాపురం మండలంలోని 9 గ్రామాలకు పైపులైన్ పనులు పూర్తయినందున, తక్షణమే తాగునీటి సరఫరా పనులను ప్రారంభించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో పూర్తయిన సబ్‌స్టేషన్లను ప్రారంభించి, తగినంత మంది షిఫ్ట్ ఆపరేటర్లను నియమించాలని ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించారు. నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని డీఈఓను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే ఆదిమూలం అభిప్రాయపడ్డారు.

## గుడి చైర్మన్,తండ్లం సీతారామయ్య ఆదేశాలమేరకుఘనంగా శ్రీరామనవమి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి భజన మందిరంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, సందర్భంగా తొమ్మిది రోజులపాటు, అభిషే కాలు నిర్వహిస్తూ, భక్తులకుతీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తూ, శ్రీరామనవమి వేడుకలు, ఘనంగా నిర్వహించారు. శనివారం తొమ్మిదవ రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టణ పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో గుడికమిటీ సభ్యులు ఎన్ ఏ పాండియన్, ఎన్ శశి కుమార్, ఆర్ నారాయణ, రాజేందర్, జయపెరుమాళ్, పురుషోత్తం,వెంకటేష్, నెల్లూరు సుబ్రహ్మణ్యం, నేమి చంధ్,గెలట్, ముని రాజా, మల్లి, బాబు, బి లక్ష్మి, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దళిత మహిళ పై జనసేన దాడి దుర్మార్గం -: ఎన్ శాంతయ్య



ప్రజా భూమి ప్రతినిధి :రైల్వే కోడూరు

నియోజక వర్గ కేంద్రలోని టోల్గేటు గాంధీ విగ్రహం వద్ద హర్ష వీణ అనే దళిత మహిళ ఉద్యోగి పైన జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర అతని అను చరులు పోలీసుల చూస్తుండగా దాడి చేయడం, కుల దూషణకు దిగడం దుర్మార్గపు చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ కన్వీనర్ నల్ల కదిరి గాళ్ళ శాంతయ్య అన్నారు. మహిళా అని చూడకుండా నడిరో డ్డులో పట్టపగలు దాడి చేయడం కుల దురాహంకార మేనన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే మహిళల పై ఎవరైనా దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని చెప్పిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఏం చేస్తున్నారని ప్రశ్నించా రు.కూ టమి ప్రభుత్వం లో మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైల్వేకోడూరు కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, పలువురు వామపక్ష నాయకులు, పుల్లంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిగమా ల రమేష్, రైల్వే కోడూరు నియో జవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సహాయకుల ఉద్యోగాల నియమకాలు-2026- ప్రకటన.. సిడిపిఓ బి.శాంతిదుర్గ



ప్రజాభూమి ప్రతినిధి :తొట్టంబేడు

శ్రీకాళహస్తి మరియు తొట్టంబేడు మండలం నందు వివిధ అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న సహాయక ఉద్యోగాల నియామకాలపై శ్రీకాళహస్తి సిడిపిఓ బి.శాంతిదుర్గ తెలియజేస్తూ శ్రీకాళహస్తి, మరియుతొట్టంబేడు మండలాలలోఖాళీగా ఉన్న 36అంగన్వాడీ కేంద్రాలనందు అంగన్వాడి సహాయకుల ఉద్యోగాల నియామకలను ప్రభుత్వం ఉత్తర్వులు విడుదలచేసింది, ఈనెల6తేదీ సోమవారం నుంచి15 రోజులలోగా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు సంబంధిత ఐసిడిఎస్ కార్యాలయం నందు స్వీకరించబడుతున్నాయని, ఆయా స్థానికంగా ఉండే మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని,దరఖాస్తుదారులు 01.07.2026 నాటికీ అభ్యర్థుల వయస్సు 21 సం.లు నుండి 35 సం.లు లోపల వయసు ఉండాలనితెలియజేశారు, యస్.సి. మరియు యస్.టి. హాబిటేషన్స్ నందు యస్.సి. మరియు యస్.టి. అభ్యర్తులు మాత్రమే ఉద్యోగాలకి దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తులను సంబంధిత ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయం నుండి పొంది,అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కులం (యస్.సి/యస్.టి/బి.సి. అయితే),నివాసము,పుట్టిన తేది,పదవ తరగతి మార్క్స మెమో, ఆధార్, వికలాంగత్వముకు సంబందించిన ధృవీకరణ పత్రాలను జతపరిచి సంబందిత ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాల్సిందిగాతెలియజేశారు,జి.ఓ. ఏం.ఎస్.నెం.13ఔజణడూజ (ప్రోగ్స్ ) తేది: 26.06.2019 ప్రకారం అంగన్వాడీ కార్యకర్త గౌరవ వేతనం: రూ.11500/-నెలకు, మరియు అంగన్వాడీ హెల్పెర్ గౌరవ వేతనం: రూ.7000/- నెలకు చెల్లించబడతాయని అభ్యర్థులు వీటిని గమనించాలన్నారు, మరిన్ని వివరాల కోసం ఐసిడిఎస్ కార్యాలయానికి సంప్రదిస్తే అభ్యర్థులకు కావాల్సిన వివరాలను తెలియజేస్తామన్నారు అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు

## పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అనుమానాస్పద మృతి....పాకాల సీఐ టీ.చిన్న గోవిందు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: (పాకాల)



పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో పులివర్తి వారి పల్లి గ్రామంలో మామిడి తోటలో ఒక వ్యక్తి మృతి చెందినట్లుసీఐ టి.చిన్న గోవిందు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ చంద్రగిరి మండలం,తొండవాడ గ్రామానికి చెందిన చలమచర్ల ప్రవీణ్ కుమార్(46)అతను మార్చి 28వ తేదీ నాడు తన కుటుంబ సభ్యులకు తెలియజేసి,పాకాల మండలం, పులివర్తివారిపల్లి గ్రామంలో ఉన్న తమ మామిడి తోటకు వెళ్లినట్లు తెలిసింది. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో ఏప్రిల్ రెండవ తేదీ వరకు ఫోన్ ద్వారా సంప్రదింపులో ఉన్నారు. అయితే ఏప్రిల్ మూడవ తేదీ నుండి ఆయన ఫోన్‌కు స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది, శనివారం నాడు పొలం లీజుదారు ద్వారా పరిశీలించగా,మామిడి తోటలోని ఒక షెడ్ సమీపంలో అరుగు పై ఆయన మృతి చెందిన స్థితిలో ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని పరిశీలించగా,మృతదేహం ఉబ్బిపోయిన స్థితిలో ఉండడం,దుస్తులు సరిగా లేకపోవడం మరియు అనుమానాస్పద పరిస్థితులు కనిపించడం గమనించారు. స్థానికుల సమాచారం మేరకు, 2026 మార్చి 30వ తేదీ మృతుడు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి అదే తోటలో మద్యం సేవిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా పాకాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మృతికి గల కారణాలను నిర్ధారించబడుతుంది. ఈ ఘటనపై అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టి,సంబంధిత వ్యక్తులను గుర్తించి,అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# సైబర్ మాయగాళ్ల 'ఉచిత' వలకు చిక్కకండి!

## 'ఫ్రీ వై-ఫై' ప్రమాదాలపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరిక.

మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి : ఆధునిక కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఉచితంగా లభించే వై-ఫై నెట్‌వర్క్‌ల ద్వారా కొత్త రకమైన మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, వీటి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**ఉచిత వై-ఫైతో డేటా చోరీ!**

కాఫీ షాపులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో లభించే ఉచిత వై-ఫై నెట్‌వర్క్‌ల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. "ఫ్రీ వై-ఫై" పేరుతో జరుగుతున్న ఈ కొత్త రకమైన ఫిషింగ్ దాడుల ద్వారా మోసగాళ్లు మీ వ్యక్తిగత సమాచారాన్ని, మాల్వేర్ ద్వారా డేటాను తస్కరించే అవకాశం ఉందని హెచ్చరించారు. పబ్లిక్ వై-ఫై వాడుతున్నప్పుడు బ్యాంకింగ్ లావాదేవీలు, ఆన్‌లైన్ షాపింగ్ చేయవద్దు. అపరిచిత వై-ఫై హాట్‌స్పాట్‌లకు ఫోన్లను కనెక్ట్ చేయకపోవడమే శ్రేయస్కరం. ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లతో పాటు 'టూ స్టెప్ వెరిఫికేషన్' తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.

**లింకులు క్లిక్ చేస్తే.. నిధులు మాయం!**

ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే అపరిచిత లింకులను నమ్మి క్లిక్ చేయవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. పథకాల దరఖాస్తు కోసం అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలని, ఎవరికీ బ్యాంక్ వివరాలు, ఓటీపీ లేదా పిన్ నంబర్లు పంచుకోవద్దని కోరారు. ఒకవేళ ఎవరైనా ఆర్థికంగా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం



చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని ఫిర్యాదు చేయాలని సూచించారు.

**సోషల్ మీడియా లో.. జాగ్రత్త!**

సోషల్ మీడియాలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు. వాట్సాప్, ఫేస్‌బుక్ ఇతర సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రతి వార్తను నిజమని నమ్మి ఇతరులకు షేర్ చేయవద్దు. అది సమాజ శాంతికి భంగం కలిగించేలా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం.

**అపరిచితులతో స్నేహం వద్దు:**

ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా వచ్చే రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దు. ఆకర్షణీయమైన మాటలకు లోబడి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంపించి ఇబ్బందుల్లో పడవద్దు.

**చట్టపరమైన చర్యలు:**

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల రహిత అన్నమయ్య జిల్లాగా తీర్చిదిద్దడంలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కోరారు.

# తెలుగుజాతి గర్వించే ఉద్విగ్న క్షణాలు

### చారిత్రాత్మక అమరావతి బిల్లుకు చట్ట సభల్లో ఆమోదముద్ర
### జయహో అమరావతి అంటూ ఆనందం వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
### దీపం వెలిగించి సంబరాల్లో మునిగి తేలిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు

తెలుగుజాతి గర్వించే ఉద్విగ్న క్షణాలు..., చారిత్రాత్మక అమరావతి బిల్లుకు చట్ట సభల్లో ఆమోదముద్ర...జయహో అమరావతి అంటూ టూ హర్షం వ్యక్తం చేసారు చిత్తూరు పార్లమెంటు దగ్గుమళ్ళ ప్రసాదరావు. దీపం వెలిగించి సంబరాల్లో మునిగి తేలారు. అమరావతి బిల్లుకు చట్ట సభల్లో ఆమోదముద్ర పొందే సమయంలో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. అయిదుకోట్ల ప్రజల కోసం అమరావతి రైతులు చేసిన త్యాగం ఫలించిందన్నారు... జయహో అమరావతి అంటూ 1631రోజులపాటు వారు చేసిన చారిత్రాత్మక ఉద్యమం విజయబావుటా ఎగురవేసిందని ఆయన తెలిపారు.ఎన్డీఏ సర్కార్ సహకారంతో..., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కార్యదీక్ష.. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షల రాష్ట్ర రాజధాని అమరావతికి చట్ట సభలు ఆమోద ముద్ర వేయడం.. యావత్ తెలుగుజాతి గర్వించే ఉద్విగ్న క్షణాలను 5కోట్ల ఆంధ్రులు ఆనందంతో ఆస్వాదించారని తెలియజేశారు. తల్లి ఆశీర్వాదం ఉంటే ప్రకృతి కూడా తోడవుతుందనీ,. ధర్మం వైపు పోరాటం ఉంటే.. దేశమే కదిలివస్తుందనీ...,. నేడు భారత లోక్‌సభ, రాజ్యసభల సాక్షిగా అదే



జరిగిందన్నారాయన. కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ మద్దతు ఇచ్చాయి. ప్రస్తుత 18వ లోక్‌సభ 41 రాజకీయ పక్షాలు.. ఎన్నో భిన్నాభిప్రాయాల వేదిక, అయితే ఆంధ్రుల ఆత్మాభిమానం 'అమరావతి' బిల్లు ముందుకు రాగానే, ఆ 41 పార్టీలు తమ జెండాలను పక్కనపెట్టాయి. ఒకే ఒక్క 'ఎజెండా'తో ముందుకు వచ్చాయి.. అదే అయిదుకోట్ల ఆంధ్రుల గుండెగొంతుక చట్టబద్ధత కల్పించేందుకు దోహద పడిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని నిలబెట్టిందన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. అలాగే జిల్లా కేంద్రమైన చిత్తూరులోని చిత్తూరు ఎంపీ కార్యాలయం పరిసర ప్రాంతాలలో జయహో అమరావతి.., జై కూటమి ప్రభుత్వం అని తెలియజేస్తూ తీర్చిదిద్దిన రంగవల్లులు పలువురిని ఆకర్షించాయి..

## ప్రజాసేవకు అంకితమై వరదయ్యపాలెం సర్పంచిగా పంచాయతీలో ఎన్నో అబివృద్ధి సేవలు అందించిన తమ క్లాస్ మేట్ జ్యోతిని సత్కరించిన సహచర క్లాస్ మేట్ పూర్వ విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి: వరదయ్యపాలెం

తమకు పాఠాలు చెప్పిన గురువులు బందిల కువమార్, రవీంద్ర రెడ్డిలతో ఆత్మీయ సమావేశంలో 2005-06 బ్యాచ్ విద్యార్థులు తమతో కలిసి చదువుకుని ప్రజాప్రతినిధిగా ఉన్నతపదవి పొంది వరదయ్యపాలెం సర్పంచ్ గా అయిదేళ్ల పాటు ప్రజాసేవలో ఎన్నో అబివృద్ధి సేవలు అందించీ పదవి విరమణ పొందిన సర్పంచ్ జ్యోతి మరిన్ని ఉన్నత స్థాయిలో ప్రజల సేవలో అంకితం కావాలని సహచర క్లాస్ మేట్ పూర్వ విద్యార్థులు జ్యోతి ని అభినందించారు. 2005-06 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మునిరాజా,షేక్ అబ్దుల్, నరేష్,మురళీకృష్ణ,హేమ భూషణ్,సయ్యద్ శరవణ,మునిరత్నం, యువరాజ్, సూరి,కాజా, వీరయ్య, తమ చిన్ననాటి క్లాస్ మేట్ జ్యోతి మేజర్ పంచాయతీ వరదయ్యపాలెం సర్పంచ్ గా అయిదేళ్ల పాటు ప్రజాసేవలో ఉంటూ పదవి విరమణ సందర్భంగా అభినందనలతో హర్షం తెలుపుతూ ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.. తాము చదువుకున్న వరదయ్యపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం తమకు పాఠాలు చెప్పిన గురువులు బందిల కుమార్, రవీంద్రరెడ్డిలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి గురువులను సన్మానించి వారి దీవెనలు అందుకున్నారు రెండు దశాబ్దాల క్రితం బాల్యంలో తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చిన తన తోటి విద్యార్థులు ( క్లాస్ మేట్స్ ) తనకు అభినందనలు తెలుపుతూ సత్కరించడంపై జ్యోతి వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## యోగాభ్యాసం నిత్యకృత్యంగా మారాలి

### -యోగాచార్యులు మార్కండేయులు



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

అనునిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్న మానవ సమాజానికి సాంత్వన చేకూర్చి, మెరుగైన ఆరోగ్యాన్ని అందించే యోగాభ్యాసం మనిషి జీవితంలో నిత్యకృత్యం కావాలని యోగాచార్యులు మార్కండేయులు పిలుపునిచ్చారు. స్వర్గీయ శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానంద చేతుల మీదుగా స్థాపించబడిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవం సందర్భంగా యోగ శిక్షణ శిబిరంలో పరిచయ శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి విద్యా వికాస పరిషత్ వారు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యోగాచార్యులు మార్కండేయులు మాట్లాడుతూ మానవ సమాజాన్ని ఆధ్యాత్మికంగా ముందుకు తీసుకెళ్ళడానికి యోగాభ్యాసం అనేది దివ్య సాధనంగా ఉపయోగపడుతుందని,శారీరక భంగిమలు (ఆసనాలు),శ్వాస పద్ధతులు (ప్రాణాయామం) మరియు ధ్యానాన్ని మిళితం చేసే ఒక ప్రాచీన భారతీయ మనో-శారీరక అభ్యాసమే యోగాభ్యాసం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు భాస్కర్ నాయుడు,రాజేశ్వరరావు, యోగాభ్యాసకులు నివేదిత, రేణుశ్రీసరస్వతీ,మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

## పెత్తనం మీదా.. కష్టం మాదా?: కూటమి సర్కార్ తీరుపై బీజేపీ నేత 'బైరప్ప' ఘాటు హెచ్చరిక!

**మీ గెలుపులో మా కష్టం లేదా? అంటున్న బిజెపి నాయకులు**

**వాకాడు వేదికగా గలమెత్తిన బిజెపి నేతలు బైరప్ప, శరత్ చంద్రారెడ్డి, కృష్ణయ్య**



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

గూడూరు నియోజకవర్గంలో కూటమి రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. 2024 ఎన్నికల్లో అఖండ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన తమకు, అధికారంలోకి వచ్చాక దక్కుతున్న గుర్తింపు ఏపాటిదని బీజేపీ శ్రేణులు నిలదీస్తున్నాయి. వాకాడు వేదికగా జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా నేతలు బైరప్ప, శరత్ చంద్ర రెడ్డి, కృష్ణయ్య తదితరులు కూటమి ప్రభుత్వంపై తమ అసహనాన్ని బాహాటంగానే వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తమ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్న తీరుపై వారు ఘాటుగా స్పందిస్తూ, ఇది కేవలం అసంతృప్తి మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో తీసుకోబోయే తీవ్ర నిర్ణయాలకు సంకేతమని హెచ్చరించారు. ఆంధ్రుల ఆత్మగౌరవమైన అమరావతికి రాజ్యసభలో చట్టభద్రత కల్పించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంపై తనకున్న ప్రత్యేక ప్రేమను చాటుకున్నారని నేతలు ఈ సందర్భంగా కొనియాడారు. రాజధాని కోసం ప్రధాని తెచ్చిన మట్టిని గతంలో హేళన చేసిన వారికి, నేడు అది కేవలం మట్టి కాదు ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అని నిరూపితమైందని గుర్తు చేశారు. అయితే కేంద్రం ఇంతటి సహకారం అందిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం మోదీ పథకాల అమలులో స్థానిక బీజేపీ నాయకులకు ఎటువంటి సమాచారం ఉండటం లేదని, కేవలం ఇతర పార్టీల నాయకులే పెత్తనం చెలాయించడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి విజయం కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సమాధానం చెప్పుకోలేని స్థితిలో నేడు తాము ఉన్నామని వారు వాపోయారు.?ముఖ్యంగా నామినేటెడ్ పదవుల పంపిణీలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, మండల మరియు గ్రామ స్థాయిలో కమలదళాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని నేతలు ఆరోపించారు. రాష్ట్ర స్థాయిలో గౌరవం దక్కుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల్లో జరిగే నామినేటెడ్ పనులను కేవలం తెలుగుదేశం పార్టీ నేతలే దక్కించుకుంటున్నారని, అధికారులపై ఒత్తిడి తెచ్చి బీజేపీ, జనసేన నాయకులకు వాటా లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ధర్మాన్ని విస్మరించి ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదని, గెలుపులో తమ కష్టాన్ని కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఉన్న బీజేపీని తక్కువ అంచనా వేయవద్దని, ఎన్డీఏ విజయంలో తమ పాత్ర కీలకమని అందరికీ తెలుసని వారు స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలం ఏంటో చూపిస్తామని, ఇప్పటికైనా తమను కలుపుకుని పోకపోతే "మా దారి మేము చూసుకుంటాం" అంటూ కూటమి ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. గౌరవప్రదమైన నామినేటెడ్ పదవులు ఇవ్వకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాప రెడ్డి పురుషోత్తం రెడ్డి, సీనియర్ నేతలు గూడూరు గాలి ప్రకాష్ నాయుడు, తుపిలి చంద్రారెడ్డి, కళావల్లి ప్రసాద్, సంపత్ కుమార్, గురవమ్మ తదితర ముఖ్య నేతలు పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించారు.

## రన్ ఫర్ జీసస్ పవిత్ర ఈస్టర్ సందర్భంగా ర్యాలీ

### వాకాడు కోట చిట్టమూరు మండలాల పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ చైర్మన్ వేముల బాబు ఆధ్వర్యంలో

ప్రజా భూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు,కోట చిట్టమూరు మండలాల క్రైస్తవుల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం నాడు జరిగింది ఈ కార్యక్రమం వాకాడు సెంట్ జేమ్స్ లూథరన్ చర్చ్ నుండి వాకాడు అశోక పిల్లర్ వద్ద టిడిపి నాయకుడు నన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి కార్యక్రమంలో క్రీస్తుని గురించి తెలియపరచి కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమం వెంకన్నపాలెం మీదుగా కోట క్రాస్ రోడ్ వరకు నిర్వహించారు కోట నందు టిడిపి నాయకుడు జలీల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



వందలాది మంది క్రైస్తవులు కాలినడకన ద్విచక్ర వాహనాలు వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాలందు క్రైస్తవులు ర్యాలీగా తరలి క్రీస్తు శాంతి సందేశాన్ని సందేశాన్ని ఏసుక్రీస్తు సిలువ లో పడ్డ క్షమయ్యగాన్ని లోకానికి తెలిసేలా క్రైస్తవ గీతాలతో ప్రత్యేక ప్రార్థనలతో ప్రపంచ శాంతి కొరకు యుద్ధ విరమణ కొరకు ప్రత్యేక ప్రార్థనలు అన్ని సంఘాల కాపరులు విశ్వాసులు నిర్వహించారు కార్యక్రమం ప్రతి సంవత్సరం కె వి సి ప్రెసిడెంట్ వేము దినకర్ బాబు ఆధ్వర్యంలో ఇండ్లూరి దినేష్ కుమార్ క్రైస్తవ గీతాలతో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఒక ప్రత్యేకమైన సువార్తిక మరియు క్రైస్తవ ర్యాలీ అయిన రన్ ఫర్ జీసస్ యొక్క ఆలోచన మరియు భావనను 2011 సంవత్సరంలో ఆరాధన టీవీ బృందం రూపొందించి ప్రవేశపెట్టింది ఇది 30 పైగా ప్రదేశాల్లో ఈ ర్యాలీ ఈ ర్యాలీ చేపట్టారు ప్రస్తుతం రన్ ఫర్ జీసస్ ఏపీ తెలంగాణ లతోపాటు విదేశాలలో కొన్ని ప్రదేశాలలో ఒక ప్రధాన వార్షిక క్రైస్తవ ర్యాలీగా మారింది

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వా లక్ష్యం : మార్కెట్ యార్డ్ వైఎస్ చైర్మన్ రవీంద్రారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల : కాసినాయన మండలం గంగనపల్లి గ్రామంలో శనివారం పట్టా దార్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పాల్గొని రెవెన్యూ అధికారులతో కలిసి 99 మంది లబ్ధిదారులకు రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాసుపుస్తకాలపై ఉన్న రాజకీయ నాయకుల చిత్రాలు తొలగించి ప్రస్తుతం అధికారిక రాజముద్ర కలిగిన పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, లక్కిరెడ్డి రామ లక్ష్మమ్మ, అల్ల ప్రకాష్, పిరావాలి, వెంకటరామిరెడ్డి, జయమ్మ, పెద్ద కొండారెడ్డి, పోలిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండరామాలయంలో వైభవంగా చక్రస్నాన ఘట్టం

### ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లాలోని చారిత్రాత్మక ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అత్యంత వేడుకగా ముగింపు దశకు చేరుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు కన్నులపండువగా సాగిన ఈ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆలయ ప్రాంగణంలో చక్రస్నానం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10:30 గంటల నుండి 11:15 గంటల మధ్య మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత కోదండరామస్వామి వారితో పాటు సుదర్శన చక్రత్తాళ్వార్‌కు పవిత్ర జలాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ సాగిన ఈ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. చక్రస్నానం అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించారు. రాత్రి 7 గంటలకు ఆలయంలో ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభంలో ఆహ్వానించిన దేవతలను తిరిగి సాగనంపే ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని చేపడతారు. దీనితో వార్షిక బ్రహ్మోత్సవాలు అధికారికంగా ముగియనున్నాయి. మార్చి 26న అంకురార్పణతో మొదలైన ఈ ఉత్సవాల్లో సీతారాముల కల్యాణం, గరుడ సేవ, రథోత్సవం వంటివి ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటి రోజు, అంటే ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం నిర్వహించనున్నారు. ఉత్సవాల సమయంలో తెలిసీ తెలియక జరిగే లోపాలను నివారించేందుకు ఈ విశేష పూజను నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు.

## చేనేతలకు 200, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్

### కొండమాచుపల్లెలో అవగాహన సదస్సు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు ఒంటిమిట్ట మండలం కొండమాచుపల్లెలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన చేనేత కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ఉచిత విద్యుత్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కార్మికులపై విద్యుత్ భారము తగ్గి, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం పట్ల స్థానిక చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాలను గుర్తించి ఉచిత విద్యుత్ ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి ముద్దు క్రిష్ణా రెడ్డి, మామిళ్ళ శ్రీహరి, ఆలూరు వెంకటసుబ్బయ్య, సాధు శ్రీను, సామా శ్రీనివాసులు, బొడిచెర్ల శ్రీనివాసులు, చేనేత నాయకులు, కార్మికులు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణిగుంట కే,ఎల్,ఎం సర్కిల్ వద్ద తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఒకదానికొకటి ఢీకొన్న ఐదు వాహనాలు. అతివేగంతో దూసుకొచ్చి అమరావతి బస్సును ఢీకొట్టిన జగత్ జనని ట్రావెల్స్. ప్రమాద ధాటికి రెండు బస్సులు, రెండు కార్లు, ఒక టెంపో ధ్వంసం. కేఎల్ఎం సర్కిల్ వద్ద సుమారు 2 కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్రేన్ల సహాయంతో వాహనాల తొలగింపు.






డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల ప్రాథమిక నిర్ధారణ.. ఈ సంఘటనపై పూర్తిగా పరిశీలిస్తామని తెలియజేశారు

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, ఏప్రిల్ 05, 2026

12

# మచిలీపట్నం ప్రజలకు పోలీస్ హెచ్చరిక

**వేసవిలో తస్మాత్ జాగ్రత్త**

**దొంగతనాల నివారణకు ఆర్.పేట సి.ఐ. ఏసుబాబు కీలక సూచనలు..**

**పార్థీ గ్యాంగ్ పట్ల అప్రమత్తత అవసరం**




మచిలీపట్నం (ప్రజాభూమి క్రైమ్)

వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో మచిలీపట్నం నగర ప్రజలు దొంగతనాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని ఆర్.పేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సి.ఐ.) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సెలవులు, విహారయాత్రల పేరుతో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయాన్ని దొంగలు ఆసరాగా చేసుకునే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.దొంగతనాలు జరిగే ప్రధాన కారణాలుసెలవుల దృష్ట్యా ఇళ్లకు తాళాలు వేసి దూరప్రాంతాలకు వెళ్లడం.వేసవి తాపానికి తలుపులు పూర్తిగా వేయకుండా నిద్రించడం లేదా ఆరుబయట పడుకోవడం.ప్రయాణాల గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం.

పోలీసుల కీలక సూచనలు .. ఇవి తప్పక పాటించండి:పోలీసులకు సమా చారం మీరు ఊరు వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందిం చండి.బంగారు, నగదు భద్రత: ఇంట్లో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు ఉంచవద్దు. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి.రక్షణ ఏర్పాటు ఇంటికి సరైన భద్రత లేదా కాపలా మనిషిని ఏర్పాటు చేసుకోకుండా ఎక్కడికీ వెళ్లవద్దు.సీసీ కెమెరాలు వీలైనంత వరకు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరం.పార్థీ గ్యాంగ్ పట్ల నిఘాప్రస్తుతం పార్థీ గ్యాంగ్ సంచరిస్తున్నట్లు సమాచారం ఉన్నందున, రాత్రి సమయాల్లో ఎవరైనా తలుపు తడితే వెంటనే తీయవద్దు. మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.మీ భద్రతే మా బాధ్యత – పోలీసులకు సహకరించండి, దొంగతనాల నుండి రక్షణ పొందండి.— సి.ఐ., ఆర్.పేట పోలీస్ స్టేషన్.

# కృష్ణజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాలనా ప్రస్థానానికి రెండేళ్లు

కలెక్టరేట్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది




మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)

కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి కలెక్టరేట్ ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఘనంగా అభినందనలు తెలియజేశారు. శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఉద్యోగులు కేక్ కట్ చేసి, కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు.అంకితభావానికి నిదర్శనం: ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా జిల్లా పరిపాలనలో కలెక్టర్ గారు తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ముఖ్యంగాప్రజా సమస్యల పరిష్కారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాను అన్ని రంగాల్లో



అభివృద్ధి పథంలో న డిపించ డ ంలో ఆయన చూపుతున్న అంకితభావం ఆదర్శ ప్రాయ మ ని పేర్కొన్నారు. మ రిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు అందిం చాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణజిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖరరావు, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, బందరు ఆర్డీవో కె. సాంబశివరావు, కలెక్టరేట్ ఏవో రాధిక, వివిధ విభాగాల సిబ్బంది మరియు కలెక్టరేట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైకిల్ పై కలెక్టరేట్ లో విధులకు హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

శబ్ద కాలుష్యం,వాయు కాలుష్యం నివారణలో భాగంగా ప్రతి శనివారం ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కార్యాలయానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విధులకు సైకిల్ పై హాజరయ్యారు. సాధారణ వ్యక్తిగా సైకిల్ పై విధులకు హాజరవటం విశేషం.

# నూతన తహశీల్దార్‌గా పి. మోహన్ కృష్ణ బాధ్యతలు స్వీకారం

– రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె మండల నూతన తహశీల్దార్‌గా పి. మోహన్ కృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నందలూరులో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన ఆయనకు పదోన్నతి లభించడంతో తహశీల్దార్ గా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ హరినాద్ రెడ్డి రాజుపాలెం మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోహన్ కృష్ణ మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. భూముల వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ, రికార్డుల సవరణ వంటి అంశాలను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయవచ్చని, వాటిని సమయానికి పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# లాభదాయక పంటల ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**ఘంటసాల కేవీకే సందర్శించిన ఐసీఏఆర్ అటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా**

అవనిగడ్డ / ఘంటసాల ప్రజా భూమి ప్రతినిధి

లాభదాయక పంటల ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఐసీఏఆర్ అటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకేలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నూతన లాభసాటి సాగు విధానాలు చేరువ చేయాలని సూచించారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు ఉత్తమ సేవలు అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సమన్వయముతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఘంటసాల కేవీకేను మోడల్ కేవీకేగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ఐసీఏఆర్ అటారీ డైరెక్టర్ డాక్టర్






షేక్ ఎన్.మీరాను కోరారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ఐసీఏఆర్ అటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా ప్రసంగిస్తూ వరిని లాభసాటిగా మార్చే నైపుణ్యం రైతులకు అందించాలని, అదే సమయంలో ఇతర పంటల సాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. మార్కెట్ అవసరాన్ని గమనించి పంటలు సాగు చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరానికి ఇటీవల కొత్తిమీర రాజస్థాన్ నుంచి వచ్చిందన్నారు. ఆ పరిస్థితి విజయవాడ, అమరావతి, గుంటూరులకు రాకుండా కూరగాయల సాగు ప్రణాళికతో తగిన స్థాయిలో ఉత్పత్తి పెంచాలని సూచించారు. ఘంటసాల కేవీకేకు ఏఐ, మార్కెటింగ్ నిపుణులను నియమించి ఈ ప్రాంత రైతులకు ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. ఘంటసాల కేవీకే మోడల్ కేవీకేగా ఎదిగే ఆస్కారం ఉందన్నారు. ప్రపంచంలో ఏ నూతన టెక్నాలజీ వచ్చినా రైతులకు చేరవేయటం కేవీకేల బాధ్యత అన్నారు.ముందుగా కేవీకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన పరిశీలించారు. భూమి సుపోషణ అభియాన్ కార్యక్రమం ద్వారా మట్టి పరీక్షలు పరిశీలించారు. నూతనంగా నిర్మించిన విత్తన గిడ్డంగి ప్రారంభించారు. వాటర్ క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ తదితర నూతన ల్యాబ్స్, నూతన త్రాగునీటి సౌకర్యం ప్రారంభించారు. నూతన పుస్తకాలు ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ విస్తరణ డైరెక్టర్ డాక్టర్ జీ.శివన్నారాయణ, సహ పరిశోధన డైరెక్టర్ డాక్టర్ ఎన్.వీ.వీ.ఎస్ దుర్గా ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్.పద్మావతి, జిల్లా మత్స్య అధికారి ఏ.నాగరాజు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్.సీ.హెచ్ నరసింహులు, కేవీకే శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.



# సంగీత స్వరాల వారధి సర్కి కాలనీ కీబోర్డ్ చంటి శిక్షణలో రాణిస్తున్న శిష్యులు

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం (కృష్ణా జిల్లా):

అతని వేళ్ల కదలికలో సంగీతం పరవళ్లు తొక్కుతుంది.. ఆయన నేర్పే విధానంలో ఒక స్పష్టత ఉంటుంది. మచిలీపట్నం సర్కి కాలనీకి చెందిన ప్రముఖ కీబోర్డ్ ప్లేయర్ చంటి ఇప్పుడు తన సంగీత ప్రతిభతో ఎంతో మంది యువతను తీర్చిదిద్దుతున్నారు. కేవలం వాయించడమే కాదు, తన వద్దకు వచ్చే విద్యార్థులకు అత్యంత సులభంగా, అర్థమయ్యే రీతిలో కీబోర్డ్ మెళకువలను నేర్పిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.చర్చి సేవలో సంగీతంనేర్చుకునే ప్రతి ఒక్కరూ కేవలం సరదా కోసం కాకుండా, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ముఖ్యంగా చర్చిలలో చక్కగా ప్లే చేసే స్థాయికి ఎదగాలన్నదే చంటి ప్రధాన లక్ష్యం. సంగీతం అనేది ఒక వరం. అది ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ఉండాలి. ముఖ్యంగా దైవ సన్నిధిలో ప్లే చేసేటప్పుడు ఆ రాగం మనసును హత్తుకోవాలి అని ఆయన చెబుతుంటారు.శిష్యుల అద్భుత ప్రదర్శనచంటి దగ్గర శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఆయన బోధనా శైలి పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. క్లిష్టమైన ట్యూన్స్‌ను కూడా చాలా సులువుగా అర్థం చేయించడంలో చంటిది ప్రత్యేక శైలి. ఆయనలోని ఈ అద్భుతమైన టాలెంట్‌ను చూసి కాలనీ వాసులు మరియు సంగీత ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనలోని జ్ఞానాన్ని దాచుకోకుండా పదిమందికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఆయన సాగిస్తున్న ఈ ప్రయాణం అభినందనీయం.మరెంతో మంది భవిష్యత్తులో ఆయన ద్వారా సంగీత ప్రపంచంలో రాణించాలని కోరుకుందాం.

# క్రికెట్ బుకీల వెనుక పెద్దల హస్తం.. చిలకలపూడి పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు

మచిలీపట్నం, ( ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):



బందరు తీరంలో క్రికెట్ బెట్టింగ్ మాఫియా మళ్ళీ పడగ విప్పింది. ఇటీవల చిలకలపూడి పోలీసులు కొందరు బుకీలను అరెస్ట్ చేసినప్పటికీ, అసలు సిసలైన మెయిన్ బుకీలను మాత్రం పక్కన పెట్టడం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంలో రాజకీ య జోక్యం మితిమీరిపోయిందని, అధికార పార్టీకి చెందిన మాజీ నేతలు తెరవెనుక చక్రం తిప్పి తమ అనుచరులను కేసుల నుండి తప్పించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.విచారణలో వెలుగుచూసిన విస్తుపోయే నిజాలుకృష్ణా జిల్లా వ్యాప్తంగా గుడివాడ, మచిలీపట్నం పరిసరాల్లో క్రికెట్ బెట్టింగ్ సాగుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. బందరు మండలం కొత్తపూడికి చెందిన కేశన వంశీకృష్ణ తేజ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, నెట్వర్క్ ఎంత లోతుగా ఉందో వెల్లడైంది. దీనికి సంబంధించిపోతేపల్లికి చెందిన వెంకటేష్ (కన్నా), మేక వారి పాలెం పవన్ కుమార్, బొల్లా పూర్ణ వెంకట సాయిరాం వంటి వారిని పోలీసులు అరెస్ట్ చేశారు.అయితే, వంశీకృష్ణ ఖాతాలతో నేరుగా లావాదేవీలు నడిపిన పామర్తి పృథ్వీరాజ్, వీరబాబు, కాగిత అవినాష్ వంటి కీలక వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

కూలీల అకౌంట్లలో లక్షల రూపాయలా?సాధారణ కూలీ పనులు చేసుకునే వ్యక్తుల బ్యాంక్ ఖాతాల్లో భారీ ఎత్తున నగదు చేరడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పృథ్వీరాజ్ తమ్ముడు వీరబాబుకు చెందిన ఒక ప్రైవేట్ బ్యాంక్ ఖాతాలో కనీసం 25 వేల రూపాయల బ్యాలెన్స్ మెయింటైన్ అవుతుందంటే, అసలు ఈ బెట్టింగ్ సామ్రాజ్యం ఎంత భారీ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.రాజకీయ రక్షా కవచంఈ కేసులో ప్రధాన నిందితులుగా భావిస్తున్న పృథ్వీరాజ్ గ్రూపును కేసు నుండి తప్పించడానికి మచిలీపట్నానికి చెందిన ఒక మాజీ తెలుగుదేశం పార్టీ యువనేత మరియు మరో నాయకుడు తీవ్రస్థాయిలో ప్రయత్నించినట్లు తెలుస్తోం ది. పోలీసులకు భారీగా ముడుపులు అందించి, ఎఫ్.ఐ.ఆర్ (FIR) లో పేర్లు లేకుండా చేశారనే విమర్శ లు వినిపిస్తున్నాయి.ప్రజల డిమాండ్:బెట్టింగ్ మహమ్మారి వల్ల మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఈ మాఫియా వెనుక ఉన్న రాజకీయ నాయకుల ముసుగులు తొలగించాలి. కృష్ణా జిల్లా ఎస్పీ నేరుగా జోక్యం చేసుకుని అసలైన దోషులను శిక్షించాలి.

# పర్యావరణ పరిరక్షణకోసం తమిళనాడు వాసి సైకిల్ యాత్ర



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన ముత్తుసెల్వన్ సైకిల్ యాత్ర సాగిస్తున్నారు. సైకిల్ యాత్రలో భాగంగా శనివారం ఆయన లక్కిరెడ్డిపల్లెకు చేరుకుని స్థానిక అధికారులతో కలిశారు. ఈ సందర్భంగా ముత్తుసెల్వన్ మాట్లాడుతూ కోటి మొక్కలు నాటించాలనే లక్ష్యంతోపాటు పర్యావరణాన్ని పరి రక్షించాలని ఉద్దేశంతో తాను ఐదేళ్ల క్రితం సైకిల్ యాత్ర ప్రారంభించానన్నారు.

ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో సైకిలాయాత్ర సాగించానని, త్వరలోనే ఇతర దేశాల్లో కూడా సైకిలాయాత్ర సాగించడానికి ప్రణాళికలు ఉన్నా యన్నారు. అనంతరం ముత్తు సెల్వన్ స్థానిక పోలీస్ అధికారులతో మర్యాదపూర్వకంగా కలిసి, తాను చేస్తున్న సైకిలాయాత్ర గురించి వివరించారు. ముత్తు సెల్వన్ను పలువురు అధికారులు, స్థానికులు ఆయనకు అభినందించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున, మనోహర్ రెడ్డి, శివయ్య, అల్తాఫ్, సహదేవ, గంగాధర్, సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తూమకుంటలో నిర్మాణంలో ఉన్న100 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ నిశాంత్ కుమార్**

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య





అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం తూమకుంట గ్రామంలో హెచ్పిసిఎల్ రెన్యు వబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో దాదాపు 500 ఎకరాల విస్తీర్ణం లో 500 మెగావాట్ సామర్థ్యంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఇంకనూ నిర్మాణ దశలో ఉన్న 100 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ప్లాంట్ స్థలాన్ని కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణ దశ, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత అధికారులను, సైట్ ఇంజినీర్లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేసి వచ్చే నాలుగు నుండి ఐదు నెలల్లో మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సైట్ ఇంజినీర్ కలెక్టర్‌కు వివరించారు. ప్లాంట్ ఏర్పాటులో కొన్నిచోట్ల భూమి సంబంధిత సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం సహకారం అందించాలని సైట్ ఇంజినీర్ కోరగా, సమస్యలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నివేదిక ఆధారంగా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సోలార్ పవర్ ప్రాజెక్టు పూర్తయిన తరువాత ప్రాంతీయ విద్యుత్ అవసరాలకు గణనీయమైన మద్దతు లభించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు సమయానికి పూర్తి కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అదేవిధంగా పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా ప్రమాణాలు పాటించాలని, భద్రతా చర్యలు ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రాజెక్టు పి.డి పురుషోత్తం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక భూమి కబ్జాపై తక్షణ చర్యలు తీసుకోవాలి

సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



ప్రజాభూమి బ్యూరోఅన్నమయ్య

లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామ పరిధిలోని రాచపల్లి స్మశాన వాటిక భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేస్తున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు, శనివారం గ్రామ ప్రజలతో కలిసి కబ్జా కు గురైన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు, అనంతరం స్థానిక లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఉప తాహాశిల్దార్ రెడ్డన్నకు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలకు, ముఖ్యంగా అంత్యక్రియల కోసం గత 200 సంవత్సరాల క్రితం నుండి సర్వేనెంబర్ 622,623, లో రాచపల్లిలో ఎవరు చనిపోయిన స్మశాన వాటికలలో పూడ్చి సమాధులు కూడా నిర్మించారు, కానీ స్థలాన్ని కబ్జా చేయడం చట్ట విరుద్ధమే కాకుండా మానవత్వానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో ప్రజలకు చివరి సంస్కారాలు నిర్వహించడానికి అవసరమైన ప్రదేశాలు కూడా లేకుండా పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇలాంటి అక్రమాలను వెంటనే గుర్తించి, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత భూములను తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.లేనిపక్షంలో స్థానిక ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉండటం సరికాదని, అధికారులు తక్షణమే స్పందించి స్మశాన వాటికలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాసులు, గంగయ్య, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ టి. నరసింహులు**

ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ టి. నరసింహులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని సీఐ. స్పష్టం చేశారు.



శనివారం స్థానిక పులివెందుల రోడ్డు నందు గల ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సీఐ.నరసింహులు తన సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు, లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వాహన పత్రాలు ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని సీఐ.నరసింహులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కిరణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## గ్రామ సమస్యల పరిష్కారంపై దృష్టి

### కార్యకర్తలకు మంత్రి పార్థసారథి పిలుపు
### కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలి



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి
ముసునూరు మండలంలో నిర్వహించిన కూటమి పార్టీలు ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం బాలికల పాలిట వరం.




ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం
దేశంలో ఫోక్సో చట్టం బాలికల పాలిట మంచి వరమని ప్రత్తిపాడు కోర్ట్ న్యాయమూర్తి లంక గోపీనాథ్ అన్నారు. స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శారద అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ముఖ్యంగా బాలికలు పోక్సో, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులకు పిల్లలకు బాల్య వివాహాలు వలన జరిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలు గురించి వివరించారు.విద్యార్థులను సాంకేతికతను భద్రతా విషయాలపై వినియోగించుకోవాలి అని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థినికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గూర్చి అవగాహన కల్పించ వలసిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు, పూర్వపు అధ్యక్షులు చిట్టం చెట్టి పుల్లయ్య, బుగతా శివన్నారాయణ, అధ్యాపకులు, విద్యార్థినిలు, సిబ్బంది ఉన్నారు.

## శబరి నదిలో గల్లంతైన శివరామకృష్ణ ఆచూకీ లభ్యం కాలేదు



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.
మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన బొర్రా శివరామకృష్ణ అను అతను శుక్రవారం శబరి నదిలో ఈతకు వెళ్లి గలంతు అయిన అతని ఆచూకీ శనివారం నాటికి ఇంకా లభ్యం కాలేదని, ఎస్ఐ సాదిక్ ఒక ప్రకటనలో తెలిపారు. శబరినదిలో గల్లంతైన శివరామ కృష్ణ యొక్క ఆచూకీ కోసం కాకినాడ నుంచి వచ్చిన ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఎస్డిఆర్ఎఫ్ బోట్ మరియు లంగారు ద్వారా గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. ఇదేవిధంగా ఆదివారం కూడా గాలింపు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## పదిమందికి సాయం చేసే వ్యక్తి చిట్టిబాబు.. డాన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–శ్రీకాళహస్తి టౌన్
శివయ్య సన్నిధిలో ఆధ్యాత్మికతో పాటు పేదలకు ఎన్నో సేవలు చేస్తూ అన్ని ఆలయాల స్థితిగతులు తిరుగుతూ జన్మదిన సందర్భంగా ముఖ్య అనుచరులు సన్నిహితులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తి సంపాదన ముఖ్యం కాదు ఆధ్యాత్మికం పుట్టుపడేలా శివయ్య సన్నిధిలో ఉంటూ పదిమందికి సహాయ సహకారాలు అందిస్తూ మంచితనం మాటల్లో ఉన్న విశ్వాసం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, డాన్స్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట నియోజకవర్గంలో
# ఘనంగా ప్రజాప్రతినిధుల అభినందన సన్మానం

- జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలకు గౌరవ వేదిక.
- జడ్పీటీసీ , ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్లకు సన్మానం
- భారీగా తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం రావులపాలెం సి.ఆర్.సి ఫంక్షన్ హాల్లో ప్రజాప్రతినిధుల అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు మురళి కృష్ణం రాజు పాల్గొన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో కొత్తపేట నియోజకవర్గం నుండి జడ్పిటిసి సభ్యులుగా, ఎంపీపీ సభ్యులుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, వార్డ్ మెంబర్లుగా, సొసైటీ అధ్యక్షులుగా వివిధ పదవుల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన ప్రజాప్రతినిధులందరికీ ఈ సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సేవే ముఖ్య లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, చిర్ల అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహనీయుల విగ్రహాల రక్షణకు చర్యలు

- గ్రామాల్లో కమిటీలు ద్వారా భద్రత మరింత కట్టుదిట్టం
- సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచనలు
- యువత బాధ్యతగా వ్యవహరించాలి.
- గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్.



ప్రజా భూమి ప్రతినిధి–కాజులూరు
కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి దేవరాజ్ పాటిల్ మనీష్ ఆదేశాలు మేరకు గొల్లపాలెం పోలీసులు కాజులూరు మండల పరిధిలో మహనీయుల విగ్రహాలకు గట్టి భద్రతా చర్యలుచేపట్టే కార్యక్రమంలో నిమగ్నమైయ్యారు.కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డి ఎస్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్, ఆయన సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు . ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను ఈసంధర్భంగా పోలీసులు సందర్శించారు. ఆయా చోట్ల విగ్రహ కమిటీ సభ్యులతో సమావేశమై, విగ్రహాల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్త లపై అధికారికంగా నోటీసుల ద్వారా పలు సూచనలు ఎస్సై మోహన్ కుమార్ చేశారు. ముఖ్యంగా విగ్రహాల వద్ద నిరంతర నిఘా ఉంచేందుకు తప్పని సరిగా సిసి కెమెరా లను ఏర్పాటు చేయాలని, అవి పని చేసే స్థితిలో ఉండేలా చూడాలని సూచించారు.రాత్రి సమయాల్లో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా విగ్రహాల పరిసరాల్లో మెరుగైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు.మహనీయుల విగ్రహాల పట్ల గౌరవాన్ని చాటుతూ, ఆ పరిసరా లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. విగ్రహాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు సంచరించ కుండా స్థానిక యువత తోపాటు కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహనీయుల విగ్రహాలకు ఎటువంటి నష్టం కలగకుండా చూడటం మనందరి బాధ్యత అని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విగ్రహాలను అగౌరవ పరిచినా లేదా ధ్వంసం చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈసందర్భంగా పోలీసులు హెచ్చరించారు.గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

### ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్
## ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిసిన సోషల్ మీడియా



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం
ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు ను నియోజకవర్గసోషల్ మీడియా అధ్యక్షులు గొంతిరెడ్డి సతీష్ మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు.ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమించిన నేపథ్యంలో ప్రత్తిపాడు ఏలేశ్వరం శంకవరం రౌతులపూడి నాలుగు మండలాల సోషల్ మీడియా అధ్యక్షులతో కలిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. సోషల్ మీడియా అధ్యక్షులుగా నియమించిన నేపథ్యంలో గిరిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగవంతంగా తీసుకెళ్లి దిశగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, రాజశేఖర్, శివ ప్రసాద్, శ్రీను, నాని తదితరులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు
## సహాయ సహకారాలు అందించిన ప్రముఖులకు ఘన సత్కారం



ప్రజా భూమి ప్రతినిధి–ఒంటిమిట్ట
స్థానిక శ్రీ కోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు తమ వంతుగా విశేష సేవలందించిన పలువురు స్థానిక నాయకులను, ప్రముఖులను శనివారం గౌరవపూర్వకంగా సత్కరించారు. ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) నరసింహ రాజు గారు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఉత్సవాల్లో తోడ్పాటు అందించిన వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ క్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణను సి.ఐ ప్రత్యేకంగా సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ.. పరమ పవిత్రమైన శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో తాను, తన మిత్ర బృందం పాల్గొని సేవ చేసుకునే భాగ్యం కలగడం పూర్వజన్మ సుకృతమని హర్షం వ్యక్తం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన సి.ఐ నరసింహ రాజు యస్.ఐ శ్రీనివాసులు గారి చేతుల మీదుగా ప్రసాదాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని, రాబోయే కాలంలో స్వామివారి ఉత్సవాలు మరింత వైభవంగా, కనులపండువగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇరుగులంలో బలవంతపు భూసేకరణ మానుకోవాలి.

### –సర్వే బృందం రాకతో పలువురు రైతులు ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి–సత్యవేడు



బలవంతపు భూసేకరణ మానుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం రైతులు పలువురు ఆందోళనకు దిగారు. శనివారం భూసేకరణకు గాను సర్వే బృందం రావడంతో రైతులు దీనిపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు విజయశంకర్ రెడ్డి,కాశీప్రతాపరెడ్డి మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియను తమ గ్రామంలో రెండు దశాబ్దాలుగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఇక్కడ విలువైన భూములను ఏపీఐఐసీకి ఇవ్వడానికి రైతులు ఎవరు సిద్ధంగా లేరన్నారు.భూసేకరణలో కనీసం రైతుల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్షంగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు.పైగా దీనిపై గ్రామసభ నిర్వహించి రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే భూ సేకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు.అయితే ఇందుకు భిన్నంగా ఏపీఐఐసీ అధికారులు సర్వే బృందాలను రైతుల భూముల్లోకి దింపడం సమంజసం కాదన్నారు.ఇది భూసేకరణ చట్టానికి విరుద్ధమన్నారు.గ్రామంలోని సన్నాచిన్నకార రైతులు ఎవరు భూములు ఇవ్వడానికి సుముఖంగా లేరని ఆయన చెప్పారు.బలవంతపు భూసేకరణ చేసి రైతుల పొట్ట కొట్టొద్దు అన్నారు.ఇప్పటికే అనేక గ్రామాల్లో సహకరించిన భూములు చాలావరకు ఖాళీగా ఉందన్నారు.ఏపీఐఐసీ సేకరించిన ఈ భూములు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చిన తర్వాతే తదుపరి రైతుల అభిప్రాయాలను సేకరించి ఏకాభిప్రాయంతోనే భూసేకరణ ప్రక్రియ చేపట్టాలి అన్నారు.ఈ నేపథ్యంలోనే రైతుల కొందరు సర్వేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రైతుల భూముల్లో సర్వే చేయడానికి వీలులేదని సర్వే బృందానికి తెగేసి చెప్పారు.బలవంతపు భూసేకరణ వ్యతిరేకిస్తూ దీనిపై రెవిన్యూ భూసేకరణ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీకి, జిల్లా కలెక్టర్కు వినతులు పంపగా ఆందోళన ముగిసిన వెంటనే రైతులు సులూరుపేట చేరుకుని ఆర్డీవో దేవేంద్ర రెడ్డిని కలిసి వినతి సమర్పించి సమస్యను వివరించారు.దీనిపై ఆర్డీవో స్పందిస్తూ త్వరలోనే గ్రామసభ ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం.ఈ కార్యక్రమంలో రైతులు సుశీల్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,బాలసుందరం రెడ్డి,రఘునాథ రెడ్డి,ధనంజయ రెడ్డి,బాలాజీ రెడ్డి,శ్రీరామచంద్రారెడ్డి,రవిరెడ్డి,చంద్రారెడ్డి,సుధీర్ రెడ్డి, సరవన,శ్యాంబాబు రెడ్డి,తిరుపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బట్టి విడత కాలనీలో తాగినీటి ఇక్కట్లు, పట్టించుకోని అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి–నాయుడుపేట
నాయుడుపేట మున్సిపాలిటీలోని ఐదవ వార్డు బట్టి విడత గిరిజన కాలనీలో గత నాలుగు రోజులుగా కాలనీవాసులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. దీనితో శనివారం గిరిజన కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.గత నాలుగు రోజులుగా తాము తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి తాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్ పగిలిపోయి తాగునీరు వృధాగా పోతుందన్నారు. పైప్ లైన్ పగిలిపోవడంతో తమ కాలనీలో తాగునీరు సరఫరా కావడం లేదని తెలిపారు.మున్సిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పైప్ లైన్ కు మరమ్మతులు చేసి తమకు తాగునీరు అందించాలని వారు కోరారు.

## టీటీడీ చైర్మన్ పదవి నుండి బిఆర్ నాయుడును తొలగించాలని వైసీపీ నాయకుల డిమాండ్

### తిరుమల పవిత్రత కాపాడలంటూ రావులపాలెంలో చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి శ్రేణులు భారీ నిరసన ర్యాలీ.




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట
తిరుమల పవిత్రతను కాపాడాలని, టీటీడీ చైర్మన్గా ఉన్న బి.ఆర్. నాయుడు ను వెంటనే పదవి నుండి తొలగించాలని వైఎస్సార్సీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తపేట నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, టీటీడీ చైర్మన్ రాజీనామా కోరుతూ శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళా నేతలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రావులపాలెంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. బాధితులైన మహిళా నేతలపైనే తప్పుడు కేసులు నమోదు చేయడం అన్యాయమని జగ్గిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.టీటీడీ చైర్మన్గా బి.ఆర్. నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తిరుమలలో అనర్థాలు, తొక్కిసలాటలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, చైర్మన్ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

## బుట్టాయగూడెం ఎస్సైగా పి. చెన్నారావు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం



బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా పి.చెన్నారావు నియామకం అయినట్లు సమా చారం. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన డి.దుర్గా మహేశ్వరరావును జిల్లా ఎస్పీ ప్రతా ప్ శివ కిషోర్ వీఆర్కు పంపించారు.. వి ఆర్ కు పంపిన దుర్గా మహేశ్వరరావు స్థానంలో నూతన ఎస్సైగా పి. చెన్నారావును నియమిస్తూ శనివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో తడికలపూడి ఎస్సైగా పనిచేసిన చెన్నారావు, అక్కడి నుండి వీఆర్కు వెళ్లారు. ప్రస్తుతం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయన బుట్టాయిగూడెం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## బీజేపీ శిక్షణ శిబిరం విజయవంతం - కార్యకర్తల్లో ఉత్సాహం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి
ఆగిరిపల్లి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్" రెండురోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల అధ్యక్షుడు సంఘ రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలపరిచే విధానాలు, గ్రామస్థాయి కార్యకలాపాలపై నేతలు కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డా నాగరాజు, ఇతర నాయకులు వివిధ అంశాలపై ప్రసంగించారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షురాలు శివరాజు వసుంధరాదేవి,, మాటూరి రవికాంత్ జి ఆర్ కె రంగారావు మాగంటి వాసు కె వి రామచంద్రరావు కొవ్వలి బాబురావు మరియు పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనిలా ఉపయోగపడుతోందని బడేటి చంటి పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది బాధితులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతోందని చెప్పారు.తమ అనారోగ్య పరిస్థితులను వివరిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వినతులు అందజేసిన వారికి త్వరితగతిన సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.శనివారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 23 మంది లబ్ధిదారులకు రూ.6,62,836 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అదనంగా రూ.8,93,305 విలువైన నాలుగు ఎల్వోసిలను కూడా అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఇప్పటివరకు ఏలూరు నియోజకవర్గంలో రూ.5,20,95,753 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కీలకంగా ఉపయోగపడుతోందని, భవిష్యత్తులో మరింత మంది అవసరార్థులకు సాయం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జీలు,డివిజన్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్‌గా పి. మోహన్ కృష్ణ బాధ్యతలు స్వీకారం

– రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాభూమి – వేంపల్లె

వేంపల్లె మండల నూతన తహశీల్దార్‌గా పి. మోహన్ కృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నందలూరులో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన ఆయనకు పదోన్నతి లభించడంతో తహశీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ హరినాద్‌రెడ్డి రాజుపాలెం మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోహన్ కృష్ణ మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. భూముల వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ, రికార్డుల సవరణ వంటి అంశాలను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయవచ్చని, వాటిని సమయానికి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# పునరుత్థాన పండుగ ఈస్టర్ విద్వేషంపై ప్రేమ సాధించిన విజయం



ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో -మచిలీపట్నం
(అనంత సురేష్)

లోక రక్షకుడు యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన పునరుత్థాన దినాన్ని క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగగా జరుపకుంటారు. మానవాళి పాప పరిహారార్థం కలువరి గిరిపై సిలువ వేయబడిన క్రీస్తు, సమాధి చేయబడిన మూడవ రోజున సజీవంగా తిరిగి లేవడమే ఈ పండుగ వెనుక ఉన్న పరమార్థం. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజాభూమి కృష్ణా జిల్లా యాజమాన్యం తరపున క్రైస్తవ సోదర సోదరీమణు

## ప్రజాభూమి పాఠకులకు ఈస్టర్ శుభాకాంక్షలు

లందరికీ హృదయపూర్వక ఈస్టర్ శుభాకాంక్షలు.

**మరణాన్ని జయించిన మహాత్ముడు**

క్రీస్తు పునరుత్థానం అనేది కేవలం ఒక మతపరమైన నమ్మకం మాత్రమే కాదు, అది నిరీక్షణకు చిహ్నం. మరణం అంతం కాదని, సత్యం మరియు ప్రేమకు ఎప్పటికీ చావు లేదని ఈస్టర్ చాటి చెబుతుంది. 40 రోజుల పాటు సాగే లెంట్ (శ్రమ దినాలు) ప్రార్థనలు, ఉపవాస దీక్షల అనంతరం వచ్చే ఈ ఆదివారం క్రైస్తవ ఇళ్లలో నూతన వెలుగులు నింపుతుంది.

**ఈస్టర్ విశిష్టత**

విజయం చీకటిపై వెలుగు, అసత్యంపై సత్యం, విద్వేషంపై ప్రేమ సాధించిన విజయానికి ఈస్టర్ నిదర్శనం. నిరీక్షణ కష్టాల్లో ఉన్న వారికి క్రీస్తు పునరుత్థానం ఒక గొప్ప ధైర్యాన్ని, ఆశను ఇస్తుంది. శాంతి సందేశం శత్రువులను సైతం క్షమించి ప్రేమించాలనే క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకం.

**జిల్లాలో ఈస్టర్ వేడుకలు**

మచిలీపట్నంలోని చారిత్రాత్మక చర్చిలతో పాటు కృష్ణాజిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రార్థనా మందిరాలు ఈస్టర్ వేడుకలకు ముస్తాబయ్యాయి. తెల్లవారుజామునే సూర్యోదయ ఆరాధనలు నిర్వహిస్తూ, క్రీస్తు పునరుత్థాన గీతాలతో భక్తులు ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకుంటారు.

**ప్రజాభూమి సందేశం:**

ప్రేమ, కరుణ, క్షమాగుణం కలిగిన సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆశిస్తూ.. ఈ ఈస్టర్ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని మనసారా కోరుకుంటున్నాము.

# వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ టి. నరసింహులు



ప్రజాభూమి ప్రతినిధి – వేంపల్లె

వాహనదారులు ప్రతిఒక్కరూ చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ టి. నరసింహులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని సీఐ. స్పష్టం చేశారు. శనివారం స్థానిక పులివెందుల రోడ్డు నందు గల ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సీఐ.నరసింహులు తన సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు, లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ధరించి వాహనం నడపాలని, వాహన పత్రాలు ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని సీఐ నరసింహులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కిరణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల ద్వారా పప్పు శనగల కొనుగోలు చేసిన ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో డబ్బులను జమ చేయండి



ప్రజాభూమి ప్రతినిధి – శింగనమల

భారతీయ జనతా పార్టీ, శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి . ప్రజాభూమి, పుట్లూరు. రాష్ట్ర ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతుల నుండి పప్పు శనగలను గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయడం సంతోషించదగ్గ విషయమని అయితే కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులను జమ చేయాలని స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రధానంగా రైతుల సమస్యపై దృష్టి పెట్టారు. గత ఒక నెలరోజులుగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో సొసైటీల ద్వారా రైతుల నుండి శనగ పంటను సేకరిస్తున్నారు. అయితే, ఈ పంట సేకరణ జరిగిన వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు అధికారులకు సూచించారు. వారి వివరణ ప్రకారం – ప్రస్తుతం సేకరించిన శనగపంట వివరాలను అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, 10 నుండి 15 రోజులలోపు రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా తగిన చొరవ తీసుకోవాలనీ ఈ మేరకు శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ నాయకులు కోరారు. రైతుల హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పటికప్పుడు గలం ఇప్పుతుందని వారు ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రామ్మోహన్, ఉత్తమ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆది రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ హరి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నూతన మండల అధ్యక్షుడికి బిజెపి నాయకుల అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు

సత్యవేడు మండల టిడిపి నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పర్చూరి శివకుమార్ నాయుడును బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు బండారు మోహన్‌బాబు, నెల్లూరు వెంకటేశ్వర్లు, బిజెపి సోషల్ మీడియా ప్రతినిధి డి.శ్రీకాంత్ శివకుమార్ నాయుడుకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శివకుమార్ నాయుడు నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సినీ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి – గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చే వారికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సినీ పరిశ్రమకు సంబంధించిన పలు కీలక అంశాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సహజసిద్ధమైన లొకేషన్లకు నిలయమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో షూటింగ్‌లు విజయవంతంగా జరుగుతున్నాయని, చిత్ర పరిశ్రమకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో విధానం ద్వారా షూటింగ్ అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. కేవలం షూటింగ్‌లకే పరిమితం కాకుండా, ఏపీలో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పన జరగాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. తిరుపతి, వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో స్టూడియోల నిర్మాణానికి ప్ర




భుత్వం సిద్ధంగా ఉందని, దీనికి అవసరమైన భూములను కేటాయించేందుకు హామీ ఇచ్చారు. రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ల నిర్మాణానికి ముందుకొచ్చే వారికి ప్రభుత్వం నుంచి పూర్తి తోడ్పాటు ఉంటుందని భరోసా ఇచ్చారు.సినీ పరిశ్రమను ఆదుకునే క్రమంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే సానుకూల నిర్ణయాలు తీసుకుందని మంత్రి గుర్తు చేశారు. భారీ బడ్జెట్ చిత్రాలకు అవసరమైన మేరకు టికెట్ రేట్లు పెంచుకునే అవకాశం కల్పిస్తూ సహకరిస్తున్నామన్నారు. చిన్న చిత్రాలకు ప్రభుత్వం తరపున ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సినీ మరియు రంగస్థల కళాకారులను గౌరవించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామని, అలాగే నంది నాటకోత్సవాల నిర్వహణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. దీనిపై ఇప్పటికే లోతైన అధ్యయనం జరుగుతోందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా కళాకారుడు కావడంతో ఈ రంగంపై వారికి ప్రత్యేక అవగాహన, శ్రద్ధ ఉన్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అద్భుతమైన లొకేషన్లు ఉన్న మన రాష్ట్రానికి సినీ పరిశ్రమ తరలివచ్చి, ఇక్కడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా సినీ ప్రముఖులకు పిలుపునిచ్చారు.

# అమరావతి పేరుతో 'అంతులేని దోపిడీ'

- ప్రజల సమస్యలు గాలికొదిలేసిన కూటమి సర్కార్
- హత్యలు, అత్యాచారాల నుంచి డైవర్షన్ కే తెరపైకి అమరావతి
- కూటమి పాలనలో నిర్వీర్యమైన ఆరోగ్యశ్రీ పథకం
- పెండింగ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు
- మొక్కజొన్నకు గిట్టుబాటు ధరా లేదు
- రైతుల వద్ద నుంచి పంట కొనే నాధుడూ లేడు
- అమరావతి రాజధానిపై పార్లమెంటులో తీర్మానం
- అదే పార్లమెంటులో ప్రత్యేక హోదాపై తీర్మానం ఏది?
- ప్రత్యేక హోదా వస్తే ఏపీకి పది అమరావతులు, ముంబైలు వస్తాయి
- అమరావతిపేరుతో భారీ దోపిడీకి స్కెచ్
- స్క్వేర్ ఫీట్ కి రూ. 14 వేల ఖర్చు వెనుక ఉన్న మతలబు ఏంటి?
- రెండేళ్లయినా పూర్తి కాని ఎమ్మెల్యే నివాసాలు
- నేటికీ పూర్తి కాన కరకట్ట రోడ్డు
- అమరావతిపై ఈ రెండేళ్లలో చేసిన ఖర్చెంత?
- విజయవాడ-గుంటూరు కలిపి బాగుపడాలన్న సూచనలో తప్పేంటి?
- అమరావతి పేరుతో జరిగే ప్రజాధనం దోపిడీని అస్సలు సహించం.
- తేల్చి చెప్పిన బొత్స సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి – విశాఖపట్నం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. శనివారం విశాఖలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేవలం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేం దుకు.. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అమరావతి చట్టం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కూటమి ప్రభుత్వం భారీ దోపిడీకి తెరలేపిందని మండిపడ్డారు. అమరావతి రాజధానికి వైయస్సార్సీపీ వ్యతిరేకం కాదని.. ఆ పేరుతో జరుగుతున్న దోపిడికే తాము వ్యతిరేకమని బొత్స మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

**ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం – శాంతిభద్రతల క్షీణత**

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయి. అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయి. చివరకి రైతులకు మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వం కూడా కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అందక విద్యార్థులు, ఉపాధి హామీ పనులు లేక గ్రామాల్లో పేదలు అల్లాడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం అమరావతి జపం చేస్తూ కాలక్షేపం చేస్తోంది. ఆరోగ్యశ్రీని అటకెక్కించి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారు. 8 వాయిదాలు బకాయిలు ఉంటే 2 వాయిదాలు ఫీజు రీయింబర్స్ మెంట్ కి బీఆర్ (బడ్జెట్ రిలీజ్ )మాత్రమే ఇచ్చారు. ఇంకా ఆ చెల్లింపులు కూడా పూర్తిగా చేయ లేదు.

**ప్రత్యేక హోదాపై మౌనమెందుకు?**

అమరావతిపై చట్టం చేశామని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు, విభజన హామీ అయిన ప్రత్యేక హోదాపై ఎందుకు తీర్మానం చేయలేదు. "ప్రత్యేక హోదా వస్తే ఇలాంటి అమరావతిలు పది వస్తాయి.. విశాఖ, ముంబై వంటి నగరాలు అభివృద్ధి చెందుతాయి". హోదా ముగిసిన అధ్యాయమని చెప్పడం బాధ్యతారాహిత్యం. ఈ నెల 15-16 తేదీల్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అమరావతితో పాటు ప్రత్యేక హోదా బిల్లును కూడా ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలి.

**నిర్మాణ వ్యయంలో అవినీతి– స్క్వేర్ ఫీట్ రూ.14వేలా?**

అమరావతి నిర్మాణాల్లో భారీ దోపిడీ జరుగుతోంది. సాధారణంగా చదరపు అడుగుకు రూ. 4-5 వేలు ఖర్చయ్యే చోట, రూ. 14 వేలు ఎందుకు ఖర్చు చేస్తున్నారు. గత ఐదేళ్లలో చంద్రబాబు కేవలం 5 శాతం పనులే చేశారు, ఇప్పుడు కూడా రెండేళ్లు పూర్తయినా ఎమ్మెల్యే క్వార్టర్లు, మంత్రులు, నివాసన సముదాయాలు, న్యాయమూర్తులు నివాసాలు, చివరకి కరకట్ట రోడ్డు కూడా పూర్తి చేయలేకపోయారు. అమరావతి ఎప్పటికి పూర్తవుతుందనే దానికి ప్రభుత్వానికి కనీసం 'టైమ్ బాండ్' కూడా లేదు.

**వైయస్.జగన్ 'మావిగన్' ప్రతిపాదన – రైతుల సంక్షేమం**

వైయస్ జగన్, వైయస్సార్సీపీ అమరావతికి వ్యతిరేకం కాదు, మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) ప్రాంతం కలిపి రాజధానిగా అభివృద్ధి చెందాలనేది ఆయన ఆకాంక్ష. మీడియా కేవలం రాజధాని అంశాన్ని మాత్రమే హైలైట్ చేస్తూ రైతుల, విద్యార్థులతో సహా ప్రజల సమస్యలను విస్మరించడం దురదృష్టకరం. గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో అమరావతి రైతులకు కౌలు డబ్బులు ఒక్క రోజు కూడా ఆపలేదు, ప్రస్తుత కూటమి



ప్రభుత్వం రైతులకు చేసిన అదనపు మేలేంటో సమాధానం చెప్పాలి.

**మండలిలో చర్చకు ఎందుకు భయం ?**

అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం చేసిన కూటమి ప్రభుత్వం, శాసనమండలిలో ఎందుకు ప్రవేశపెట్టలేదు.మండలిలో నిలదీస్తామనే భయంతోనే ప్రభుత్వం ఈ చీఫ్ ట్రిక్స్‌కు పాల్పడింది. రాజధాని పేరుతో ఎంత ఖర్చు చేశారు? కాంట్రాక్టర్లకు ఎంత అడ్వాన్స్ ఇచ్చారు? ఎంత పని జరిగింది? అన్న అంశాలపై లెక్కలపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

**అమరావతి అంశం – డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే..**

అమరావతిలో ఎల్ అండ్ టీ వైర్లు కాలిపోయిన ఘటనపై విచారణ ఎందుకు చేయలేదు? దీని వెనుక ఉన్న కుంభకోణం ఏంటి? ఎందుకు వివరాలు బహిర్గతం కావడం లేదు. మరోవైపు ఇటీవల అనకాపల్లి జిల్లా పాయకరావుపేట స్టీల్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ భూ నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ గురించి మాత్రం నోరు మెదపడం లేదు. గతంలో 2014-19 మధ్య లో కూడా చంద్రబాబు హయాంలో భోగాపురం విమానాశ్రయానికి భూసేకరణ చేయలేకపోతే, వైయస్. జగన్ వచ్చాకే పనులు వేగవంతమయ్యాయి. మరోవైపు గ్రామాల్లో ఉపాధి పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఒక వారం పనులు జరిగితే ఒక వారం నిలిచిపోతున్న పరిస్థితి. కానీ ప్రభుత్వ అనుకూల పత్రికల్లో మాత్రం ఉపాధి హామీ పనులు అద్భుతంగా జరుగుతున్నాయనే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు.

**ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే...**

రాజధానిలో నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి. అమరావతి కోసం అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి... శాసనమండలిలో ఎందుకు ప్రవేశపెట్టలేదు.

రాజధాని పేరుతో జరుగుతున్న దోపిడీమీదా, ఎప్పటిలోగా అమరావతి పనులు పూర్తిచేస్తారని ప్రశ్నిస్తామన్న భయంతోనే శాసనమండలి సమావేశం ఏర్పాటు చేయకుండా... కేవలం శాసనసభతోనే ముగించారు. ఇలాంటి చీప్ ట్రిక్స్ మానుకోవాలి. ప్రజలకు మేలు జరిగేలా పాలన ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కావాల్సింది అమరావతి రాజధాని చట్టం కాదు.. అమరావతి రాజధాని నిర్మాణం కావాలి. అప్పుడు దాని గురించి ఎవరూ మాట్లాడరు. అలా కాకుండా ఇవాళ చట్టం చేసి, కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ.. పనులు పూర్తి చేయకుండా ఉంటే ఎవరైనా ఏం చేస్తారు?

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ " అమరావతికి వ్యతిరేకం కాదు.. కానీ అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం" అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రజలకు కావాల్సింది రాజధాని చట్టం కాదు, నిర్మాణం అని.. ఇప్పటికైనా ప్రభుత్వం మాటలు కట్టిపెట్టి పనులు చేసి చూపించాలని డిమాండ్ చేశారు.

**అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు బదులిస్తూ..**

ఐదేళ్లలో కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం ద్వారా చంద్రబాబే అమరావతిని భ్రష్టు పట్టించాడు. 2014-19 తరహాలోనే అమరావతి పేరుతో గతంలో వలే ఇప్పుడు కూడా చంద్రబాబు దోపిడీకి పాల్పడుతూ ... పనులు చేయకుండా ఉంటే తప్పకుండా రాజధాని గురించి ఆలోచన చేయాల్సిన అవస రం ఉంటుంది. మేం ఏనాడూ అమరావతికి వ్యతిరేకం కాదు.. కానీ అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే మా పార్టీ వ్యతిరేకం అని చాలాసార్లు స్పష్టం చేశాం. పార్లమెంటులో మేం అమరావతికి వ్యతిరే కంగా వాకౌట్ చేయలేదు.. ఆ పేరుతో భారీ దోపిడీ చేస్తున్నారని ఆ అవినీతిని నిరసిస్తూ.. వాకౌట్ చేశాం. అమరావతి రైతుల పేరుతో ప్రభుత్వం భారీ దోపిడీకి సన్నద్ధమవుతోంది. అమరావతి రాజధాని పనులు వేగవంతం చేసి, పనులు పూర్తి చేయాలనే మేం చెబుతు న్నాం. అది చేయకుండా అమరావతి పేరుతో చట్టం చేశాం.. ఇంచు కూడా అమరావతిని మార్చలేరు అన్న కూటమి నేతల వ్యాఖ్యలు రైతులను మభ్యపెట్టడానికే తప్ప మరొకటి కాదు. పెద్దలసభలో సంస్కారం మరిచి మాట్లాడిన వారి వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆ స్థాయికి దిగజారి మాట్లాడలేమన్నారు.